SUNDAY SPECIAL

- కుక్కల పెంపకంపై పెరుగుతున్న ఆసక్తి
- గతం కంటే 15శాతం పెరుగుదల
- ఆరు జాతులకే వాతావరణం అనుకూలం
- దేశంలో శునకాలపై రూ.1000కోట్ల వ్యాపారం



భైరవుడు మనలో ఒకడు

బెజవాడ వాసులు భోజన ప్రియులే కాదు... శునక ప్రేమికులు కూడా! హోదాకు జాతి కుక్కల పెంపకం ఓ దర్పంగా భావిస్తున్నారు. ఇంటికి భద్రతదారుల్లా కాకుండా కుటుంబ సభ్యులుగా చూస్తున్నారు. రెండు, మూడేళ్లతో పోల్చి చూస్తే నగరంలో జాతి కుక్కల సంఖ్య పెరిగింది. ఇంకా పెరుగుతున్నది. విజయవాడ వాసులు జాతి కుక్కలపై పెంచుకుంటున్న మోజు ఈ వారం 'సండే స్పెషల్'...

- వివరాలు సెంటర్ స్ప్రెడ్‌లో...



ప్రాంతాలతో సంబంధం లేదు. భాష వ్యత్యాసం లేదు. అది ఏ ఇండస్ట్రీ అయినా ప్రేమిస్తా... అంటున్నారు నటి పూజా హెగ్డే. నగరంలో తొలిసారిగా అడుగుపెట్టిన ఆమె 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

20

ఆంధ్రజ్యోతి
అమరావతి విజయవాడ

ANDHRAJYOTHY | ఆదివారం 20 ఆగస్టు 2017 | 20 పేజీలు ★★★★★

హెల్మెట్ సెప్టెంబర్ ఫస్ట్





- ద్విచక్ర వాహనదారులకు తప్పనిసరి
- డ్రైవర్లు సీటు బెల్టు ధరించాల్సిందే...
- ఉల్లంఘించిన వారిపై కేసులు
- ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీ సమావేశం

8

హాట్ టాపిక్ నంద్యాల

- ఏ నోట విన్నా ఉప ఎన్నికపై చర్చ
- ఇరు పార్టీల్లో ఉత్కంఠ
- బెట్టింగులతో బిజీ
- చేతులు మారుతున్న లక్షలాది రూపాయలు



నంద్యాల.... నంద్యాల.... ఎవరి నోట విన్నా ఇదే మాట...
ఏ నలుగురు చేరినా నంద్యాల ఉప ఎన్నిక పైనే చర్చ....
నంద్యాల ఎలా ఉంది? టీడీపీ గెలుస్తుందా?
ఎంత మెజారిటీ వస్తుంది?
వైసీపీకి ఏమైనా అవకాశం ఉందా? పందెం పెట్టొచ్చా?

జిల్లా అంతటా నంద్యాల హాట్ టాపిక్ అయింది. హోటళ్లు, బార్లు, ఆర్టీసీ బస్సులు, ప్రభుత్వ కార్యాలయాలు.... ఎటు చూసినా నంద్యాల ఉప ఎన్నిక ఊసే.... ఎన్నిక జరిగే సమయం దగ్గరపడుతున్న కొద్దీ ఈ ఉప ఎన్నికపై ఉత్కంఠ పెరుగుతోంది.

- వివరాలు 9లో...

గులకరాళ్లనే కాన్వాస్‌గా చేసుకుని ఇంటిని ఆకర్షణీయంగా మలుస్తున్నారు నేటితరం ఇంటీరియర్ డిజైనర్లు. సైజుల వారీగా రాళ్లను ఎంచకుని వాటిని చూడచక్కని చెట్లు, జంతువులు, కూరగాయలు, పండ్లు, పక్షులు, మనుషుల బొమ్మలుగా మలుస్తున్నారు. వీటిని చూస్తుంటే నిజంగా రాళ్లేనా లేక బొమ్మలనే తీసుకొచ్చి ఉంచారా అనే సందేహం కలగకమానదు. ఇలా రంగులతో రకరకాల బొమ్మల ఆకారంలో మలచిన రాళ్లకు చెక్కలను చేర్చి గోడల మీద అద్భుత చిత్ర కళాఖండాలు ఆవిష్కరిస్తున్నారు. సృజన ఉండాలే కానీ కొత్తకొత్త డిజైన్లకు కొదవే లేదన్నట్లుగా సాగుతోంది గృహాలంకరణ. రాళ్లకు రంగుల అద్దకంతో సజీవశిల్పాలుగా మలుస్తున్నారు నేటి గృహాలంకరణ కళాకారులు.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్



గులకరాళ్లతోనే...

● ఇంటికి నవ నగిషీలు

● రంగుల అద్దకంతో ఆకర్షణ ద్విగుణీకృతం

● పాత ఫ్యాషన్‌నే సరికొత్తగా ఆవిష్కరిస్తున్న ఇంటీరియర్ డిజైనర్లు

గృహాలంకరణ






గులకరాళ్ల తాపడంతో గదులు వర్ణరంజితం

రాళ్లకు రంగులద్ది సరికొత్త వన్నె తేవడం ఒక ఎత్తయితే నేరుగా గులకరాళ్లనే గృహాలంకరణలో వాడటం మరో పద్ధతి. ఇంటికి ప్రత్యేకత తీసుకురావడానికి అక్కడక్కడ గోడలకు గులకరాళ్లను తాపడం చేస్తున్నారు. వంటగది, హాలు, లివింగ్‌రూమ్, డ్రాయింగ్‌రూమ్, చిల్డ్రన్స్ బెడ్‌రూమ్... ఇలా గదుల్లోని ఏదో ఒక చోట కేవలం గులకరాళ్ల అమరికతో కొత్త లుక్ మోసుకువస్తున్నారు. అన్ని రాళ్లూ ఒకే ఆకారంలో దొరకవు. సముద్రతీరాల్లో దొరికే రాళ్లు రకరకాల రంగుల్లో గుండ్రంగా నున్నగా మెరుస్తుంటాయి. అలాంటి వాటిని తెచ్చుకునే వాళ్లు కొందరైతే, సిమెంట్, కాంక్రీట్‌తో చేసిన గులకరాళ్లను అలంకరించే వాళ్లు మరికొందరు. ఇవి చూడ్డానికి సహజంగానే ఉంటున్నాయి. కొవ్వొత్తుల స్టాండ్‌లు, కుండీలలోనూ, కుండీల పక్కన, గుమ్మం ముంగిట, పెరటిలో గులకరాళ్లను అలంకరించడం ఏనాటి నుంచో మనం చూస్తూనే ఉన్నాం. డైనింగ్ టేబుల్ మ్యాట్స్ సైతం గులకరాళ్లను అతికించి చేసినవే వాడకునే వారూ ఉన్నారు. పారదర్శకంగా ఉండే గాజు సీసాలు, వేజ్‌ల్లో గులకరాళ్లను పోసి వాటిల్లో ఏదో ఒక అలంకరణ సామాగ్రి, పూల కొమ్మల్ని అమర్చుకుంటున్నారు.








● హద్దేలేని సృజన

మెరిసే రాళ్ల అందమే వేరయా..

సహజమైన గులకరాళ్ల అందాలకు తోడుగా రంగురంగుల్లో రాత్రిపూట మెరిసే గ్లోపెబ్బల్స్ వాడేవారు లేకపోలేదు. చీకటిలో మెరిసే గుణం కలిగి ఉండే ఇవి బయోల్యూమినిసెన్స్ పదార్థం, రెజిన్‌తోనూ చేసిన కృత్రిమ రాళ్లు కావడమే దీనికి కారణం. వీటిని సూర్యకాంతిలో పది నుంచి 20 నిమిషాలు ఉంచితే పదిపన్నెండు గంటల పాటు నిరంతరాయంగా వెలుగుతుంటాయి. వీటి నుంచి ఎలాంటి దుష్పరిణాలు ఎదురుకావు. పర్యావరణానికీ మంచి చేసేవే. పైగా ఇవి నీళ్లలో వేసినా మెరుస్తుంటాయి. బ్యాటరీలు, విద్యుత్‌తో పనిలేకుండా రంగురంగుల్లో మెరిసే గ్లో పెబ్బల్స్ కుండీల్లో అక్వేరియాల్లో, గాజు బౌల్స్‌లో, పెరట్లోని బాటకు ఇరువైపులా ఎక్కడైనా అమర్చుకుంటే ఆ అందం చూడ తరం కాదు. ఇలా సహజమైన గులక రాళ్లతోనూ, కృత్రిమ రాళ్లతోనూ బొమ్మలుగా మలచిన రాళ్లు, గ్లోపెబ్బల్స్‌తో ఇంటిని శోభాయమానం చేసేస్తున్నారు నేటి తరం ఇంటీరియర్ డిజైనర్లు. అతి సాధారణంగా కనిపించే గులకరాళ్లతోనూ ఇంటిని ఆకర్షణీయంగా మలచుకోవడం చూస్తే సృజనకు హద్దేముంది అనిపించట్లేదూ..!

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 23 నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : అక్టోబరు 8 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : అక్టోబర్ 19వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను ఆదివారం జారీ చేస్తారు.సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రభాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



● తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
● ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
● 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
● 6.30గం. అమ్మవారికి నివేదన
● ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
● ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
● 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
● మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
● సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
● సాయంత్రం 6- 6.30 పంచహారతులు
● రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

సైబర్ ఉచ్చులో పడొద్దు

• బ్యాంకు అధికారులమంటూ ఖాతాదారులకు ఫోన్లు • ఏటీఎం, ఓటీపీ నంబర్లు తెలుసుకొని నగదు తస్కరణ
• నేరగాళ్ల దెబ్బకు ఖాతాదారుల విలవిల • ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో మొత్తం 17 కేసుల నమోదు

'నమస్కారం సార్ నేను బ్యాంకు అధికారిని.. మీ ఏటీఎం కార్డు బ్లాక్ అయింది. దాన్ని సరిచేసేందుకు కార్డు నంబర్ చెప్పండి' అంటూ ఫోన్‌లో గుర్తు తెలియని వ్యక్తులు పూర్తి సమాచారం తెలుసుకుంటున్నారు. కొద్దిసేపటి తరువాత కొన్ని నంబర్లు వస్తాయి.. వాటిని కూడా చెప్పాలంటూ అడుగుతున్నారు. అవి చెప్పిన కొద్దిసేపటికి బ్యాంకు ఖాతాలో డబ్బులు మాయమవుతున్నాయి. ఇలాంటి సంఘటనలు నిత్యం జరుగుతుండటంతో బ్యాంకు ఖాతాదారులు విలవిల్లాడుతున్నారు.


ఎస్‌బీఐ మేనేజర్‌ను వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎస్సై కృష్ణ

ఇబ్రహీంపట్నం: సైబర్ నేరగాళ్లు ఏటీఎం కార్డు నంబర్‌తో పాటు ఓటీపీ నంబర్ కూడా ఖాతాదారుల నుంచి తెలివిగా తెలుసుకుని తేలికగా జేబులు నింపుకుంటున్నారు. ప్రధానంగా గ్రామీణులతో పాటు ఉన్నత విద్యనభ్యసించి ఇంజనీర్లుగా పనిచేస్తున్న ఖాతాదారులు సైతం ఓటీపీ నంబర్లు చెబుతుండటం పోలీసులకు సైతం విస్మయం కలిగిస్తుంది. ఇటీవల ఇబ్రహీంపట్నం స్టేషన్ పరిధిలో బ్యాంకు ఖాతాల నుంచి నగదు మాయమయినట్లు వచ్చిన ఫిర్యాదులు ప్రకారం పోలీసులు 17 కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రతి స్టేషన్‌లో పదుల సంఖ్యలో కేసులు నమోదవుతన్నట్లు సమాచారం. ఎక్కువ భాగం ఏటీఎం కార్డు నంబర్ తెలుసుకున్న వ్యక్తులు ఆన్‌లైన్‌లో పీవోఎస్ ద్వారా వస్తువులు కొనుగోలు చేస్తున్నట్లు ఫోన్‌లకు ఎస్సెమ్మెస్‌లు వస్తున్నాయి. అవి ముంబయి, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ తదితర చోట్ల దుకాణాల్లో కొనుగోలు చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెలుగు చూస్తున్నాయి.

ఎన్టీటీపీఎస్‌కు చెందిన ఇద్దరు ఇంజనీర్లు ఇటీవల తన ఖాతా నుంచి రూ.లక్ష మాయమయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకు అధికారులమని చెప్పి నంబర్ అడిగి తెలుసుకున్నారని, ఆ తరువాత ఓటీపీ నంబర్ అడగటంతో నిజమే అనుకుని నమ్మి చెప్పామని, ఆ తరువాత ఖాతా నుంచి నగదు డ్రా చేసినట్లు రావటంతో పోలీసులను ఆశ్రయించామని వాపోయారు. శుక్రవారం కొటికలపూడికి చెందిన లారీడ్రైవర్ శ్రీనివాసరావు తన కూమార్తె పెళ్లికి దాచుకున్న డబ్బులు ఏటీఎం కార్డు బ్లాక్ అయిందని, సరిచేస్తామని చెప్పి మూడు సార్లు ఓటీపీ నంబర్ అడిగి తెలుసుకుని రూ.40 వేల వస్తువులు ఆన్‌లైన్‌లో కొనుగోలు చేశారు. ముంబయిలో మూడు సార్లు వస్తువులు కొనుగోలు చేసినట్లు వచ్చింది. లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ డబ్బులు కూడబెట్టుకున్న అతని కుటుంబం ఈ సంఘటనతో ఆందోళనలో పడింది. బ్యాంకులో భద్రంగా ఉంటాయని దాచుకుంటే అక్కడ కూడా దొంగలు దోచేస్తున్నారని ఖాతాదారులు లబోదిబోమంటున్నారు.

పోలీసులకు సవాల్‌గా..

ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వారే ఇలాంటి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని పోలీసుల విచారణలో వెల్లడవుతున్నట్లు తెలుస్తోంది. వారు ఉపయోగించే ఫోన్ నంబర్లు జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్ రాష్ట్రాల వ్యక్తుల చిరునామాలు, సెల్ టవర్స్ చూపిస్తున్నట్లు తెలుస్తోంది. అపరిచిత వ్యక్తులు ఫోన్‌లు చేసినపుడు బ్యాంకు వివరాలు, ఆధార్ నంబర్లు చెప్పొద్దంటూ పోలీసులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా ప్రయోజనం కనిపించడం లేదు. దీనిపై కొంత విస్తృతమైన ప్రచారం నిర్వహించటం ఒక్కటే మార్గమని పోలీసులు భావిస్తున్నారు.

బ్యాంకు అధికారులు ఫోన్లు చేయరు
వి.శ్రీనివాసరావు, ఎస్‌బీఐ మేనేజర్



బ్యాంకుల నుంచి ఖాతాదారులకు ఫోన్లు ఎపుడు చేయరు. ఒక వేళ బ్యాంకు సంబంధించిన తేడాలు ఉంటే నేరుగా అధికారులను బ్యాంకులో కలసి పరిష్కరించుకోవచ్చు. బ్యాంకుల నుంచి ఫోన్‌లు వస్తున్నాయంటే వాటిని అసలు ఖాతాదారులు నమ్మొద్దు. ఒకసారి ఓటీపీ నంబర్ చెప్పిన తరువాత ఆ లావాదేవీలను రద్దు చేసే అధికారం బ్యాంకులకు ఉండదు. ఏటీఎం కార్డు నంబర్‌లు భద్రంగా ఉంచుకోవాలి. ఇంటర్నెట్ బ్యాంకు ఖాతాదారులు సైతం అప్రమత్తంగా ఉండాలి.

50 కిలోల గంజాయి, 3 వేల గుట్కా ప్యాకెట్లు పట్టివేత

నిందితుడి అరెస్టు

సత్యనారాయణపురం: ఆటోలో గుట్టు చప్పుడు కాకుండా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని శుక్రవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి రూ.2 లక్షల విలువైన 50 కిలోల గంజాయి, 3000 గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. బీఆర్టీఎస్ రోడ్డులో టాస్క్‌ఫోర్స్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అప్పీ ఆటోలో పైన గోనె సంచులు కింద బాక్సులో గంజాయి, గుట్కా ప్యాకెట్లు కనిపించాయి. ఆటోలో గంజాయి తరలిస్తున్న తాడేపల్లిగూడేనికి చెందిన కరిమి సాయిమల్లేశ్వరరావు (24)ను అరెస్టు చేశారు. తదుపరి విచారణకు సత్యనారాయణపురం పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేశారు. నిందితుడిపై పెనమలూరు పోలీస్ స్టేషన్‌లో గుట్కా అమ్ముతున్న కేసులు నమోదయ్యాయని సీఐ ఎం.సత్యనారాయణ తెలిపారు.

బ్యాంకు ఖాతా నుంచి రూ.40 వేలు మాయం

ఇబ్రహీంపట్నం: మాయ మాటలు చెప్పి ఏటీఎం కార్డు నంబర్ తెలుసుకుని ఖాతా నుంచి రూ.40 వేలు డ్రా చేసిన వైనం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. కొటికలపూడికి చెందిన లారీ డ్రైవర్ కె.శ్రీనివాసరావుకు శుక్రవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి బ్యాంకు నుంచి మాట్లాడుతున్నానని మీ ఏటీఎం కార్డు బ్లాక్ అయిందని చెప్పాడు. తిరిగి పనిచేయాలంటే ఆధార్, ఏటీఎం నంబర్ చెప్పాలని తెలిపాడు. దీంతో శ్రీనివాసరావు ఏటీఎం కార్డు నంబర్ చెప్పాడు. మూడు సార్లు రూ.40 వేలు పీవోఎస్ ద్వారా వస్తువులు కొనుగోలు చేసినట్లు ఎస్సెమ్మెస్‌లు వచ్చాయి. అది తెలియని లారీ డ్రైవర్ బ్యాంకుకు వెళ్లి చూసుకోగా బ్యాంకులో ఉండాల్సిన రూ.90 వేలు కాస్త రూ.50 వేలు ఉన్నట్లు చూపించింది. దీంతో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్సై కృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రూ.37 వేలు మాయమైనట్లు ఫిర్యాదు

విద్యాధరపురం: బ్యాంక్ ఖాతా నుంచి రూ.37,318లు డ్రా అయినట్లు బాధితుడు కోలా సతీష్ భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు. భవానీపురం మిల్క్ కాలనీలో నివాసం ఉంటున్న కోలా సతీష్‌కు కాంబ్వే రోడ్డులోని యాక్సెస్ బ్యాంక్‌లో ఖాతా ఉంది. సతీష్ ఖాతా నుంచి శుక్రవారం ఎనిమిది సార్లు రూ.37,318లు డ్రా అయినట్లు అతని సెల్‌ఫోన్‌కు బ్యాంకు నుంచి మెసేజ్‌లు వచ్చాయి. బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడి మృతి

గుణదల: ప్రసాదంపాడు ఎస్ఈఆర్ సెంటర్‌లో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం గ్రామంలో రోడ్డు దాటుతున్న ఎల్.బుచ్చిబాబు (34)ను కాకినాడ నుంచి కడప వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పటమట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడు గాంధీనగర్‌లోని ఓ ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తుంటాడని వివాహ వేడుక కార్డులను డెలివరీ ఇచ్చి వెళ్తుండగా ప్రమాదం జరిగిందని పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి పటమట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విహారంలో విషాదం

• యారాడ బీచ్‌లో తండ్రీకొడుకుల మృతి • మృతులు బెజవాడ వాసులు


తండ్రీకొడుకులు రాజశేఖర్‌రెడ్డి, శౌర్య (పాతచిత్రాలు)

పెదగంట్యాడ (విశాఖపట్నం): విహారంలో విషాదం చోటుచేసుకుంది. సరదాగా గడిపేందుకు శనివారం యారాడ సముద్ర తీరానికి వెళ్లిన ఒక కుటుంబంలో తండ్రీకొడుకులు మృతి చెందారు. విజయవాడకు చెందిన నల్లు రాజశేఖర్‌రెడ్డికి విశాఖ నగర పరిధిలోని కూర్మన్నపాలెం ప్రాంతానికి చెందిన ఝాన్సీ రాణికి కొన్నేళ్ల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు శౌర్య (4), హర్ష (రెండు నెలలు) ఉన్నారు. రాజశేఖర్‌రెడ్డి దుబాయ్‌లో ఉద్యోగం చేస్తున్నారు. చిన్నకొడుకు హర్ష బారసాల వుండడంతో ఈనెల 12న కూర్మన్నపాలెంలోని మామయ్య నాగేశ్వరరావు ఇంటికి వచ్చారు. త్వరలో దుబాయ్ ప్రయాణం ఉండడంతో కుటుంబ సభ్యులతో సరదాగా గడిపేందుకు శనివారం మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో కారులో యారాడ బీచ్‌కు వెళ్లారు.

కబళించిన కెరటం

రాజశేఖర్‌రెడ్డి, కొడుకు శౌర్య నీటిలో దిగారు. మిగిలిన కుటుంబ సభ్యులంతా ఒడ్డున కూర్చున్నారు. ఆ సమయంలో ఒక్కసారిగా వచ్చిన కెరటం నాలుగేళ్ల శౌర్యను నీటిలోకి లాక్కుపోయింది. పక్కనే వున్న రాజశేఖర్‌రెడ్డి కొడుకును రక్షించేందుకు లోపలకు వెళ్లాడు. తండ్రీకొడుకులిద్దరూ గల్లంతయ్యారు. కొద్దిసేపటికి రాజశేఖర్‌రెడ్డి (34) కొనఊపిరితో ఒడ్డుకు చేరారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన కారులో స్థానికంగా ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. రాజశేఖర్‌రెడ్డిని పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. మృతుడి మామయ్య నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు న్యూపోర్టు సీఐ సోమశేఖర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు.

శౌర్య మృతదేహం కోసం గాలింపు

గల్లంతైన శౌర్య కోసం సాయంత్రం ఐదు గంటల నుంచి గజ ఈతగాళ్లతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. చీకటిపడినా శౌర్య ఆచూకీ తెలియకపోవడంతో ఈతగాళ్లు వెనుతిరిగారు.

దర్శకుడు, కథానాయకులకు రిమాండ్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

వర్ధమాన నటిపై అత్యాచారయత్నం చేసిన 'అప్పుడు - ఇప్పుడు' దర్శకుడు చలపతి, కథా నాయకుడు సృజన్‌కు న్యాయస్థానం 14 రోజులపాటు రిమాండ్ విధించింది. వారిని విజయవాడ పటమట పోలీసులు అరెస్టు చేసి శనివారం నాలుగో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. నిందితులకు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఇందిరా ప్రియదర్శిని తీర్పు చెప్పారు. అనంతరం వారిని జిల్లా జైలుకు తరలించారు.

పేకాడుతున్న 16 మంది అరెస్టు

రూ.1.52 లక్షలు స్వాధీనం

గుణదల: పేకాడుతున్న 16 మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం భారతీనగర్ రోడ్ నెంబర్ 14లోని ఓ ఇంట్లో పేకాడుతున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ పి.మురళీధర్, సీఐ ఆర్.సురేష్‌రెడ్డిలు సిబ్బందితో దాడిచేసి 16 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.1.52 లక్షలు, 17 సెల్‌ఫోన్లు, ఐదు మోటారు సైకిళ్లు, ఒక కారు స్వాధీనం చేసుకున్నారు.

యువకుడిపై బ్లేడ్ బ్యాచ్ దాడి

వన్‌టౌన్: పోలీస్ కంట్రోల్ రూమ్‌కు కూతవేటు దూరంలోనే బ్లేడ్ బ్యాచ్ రెచ్చిపోయింది. ఓ యువకుడిపై దాడి చేసి డబ్బులు, సెల్‌ఫోన్ లాక్కుపోయింది. కంట్రోల్ రూమ్ వెనుక ఫైర్‌స్టేషన్ వీధిలో నుంచి ఆటోలో వెళుతున్న యువకుడిని నలుగురు బ్లేడ్ బ్యాచ్ సభ్యులు ఆపి బెదిరించి దాడి చేశారు. అతని నుంచి డబ్బులు, సెల్‌ఫోన్ లాక్కొని పరారయ్యారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు 22న

రెడ్డిగూడెం: ఎస్సీ, ఎస్టీ బీసీ, కాపు కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 22న రెడ్డిగూడెం మండలం పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామకృష్ణనాయక్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తప్పనిసరిగా ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు.

సినిమాలు

(మైలవరం)

సంఘమిత్ర: జయ జానకీ నాయక

నారాయణ : నేనే రాజు నేనే మంత్రి

డంపింగ్ యార్డుకు స్థలం కేటాయింపు

- మైలవరంలో చెత్త సమస్యకు పరిష్కారం
- ఎర్రచెరువు ఎగువన ఉన్న పూరగుట్ట ఎంపిక
- సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శివయ్య

మైలవరం: రహదారులే చెత్త డంపింగ్ యార్డుల్లా మారిపోవడంతో మైలవరం పట్టణ ప్రజలు పడుతున్న అవస్థలు ఎట్టకేలకు తీరనున్నాయి. మైలవరం డంపింగ్ యార్డుకు స్థలం కేటాయించడంతో సమస్య తీరింది. డంపింగ్‌యార్డు లేక చెత్తను బైపాస్ రోడ్డు, కొండవాగులో డంప్ చేయడంపై పత్రికల్లో వస్తోన్న వరుస కథనాలపై మంత్రి ఉమా స్పందించారు. ఈ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి స్థల సేకరణ చేయాల్సిందిగా తహసీల్దార్ కెవి శివయ్యను మంత్రి ఉమా ఆదేశించారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీపీ లక్ష్మి, సర్పంచ్ కృష్ణవేణి, జడ్పీటీసీ సభ్యుడు రాములు ఇతర ప్రజాప్రతినిధులతో శనివారం సమావేశం ఏర్పాటు చేసి స్థలం కోసం తర్జన భర్జనలు చేశారు. ఎట్టకేలకు ఎర్రచెరువు ఎగువన ఉన్న పూరగుట్ట ప్రాంతాన్ని డంపింగ్ యార్డుకు ఎంపిక చేశారు. పూరగుట్ట దాదాపు 17 ఎకరాల్లో ఆవరించి ఉండగా ప్రస్తుతం 8 ఎకరాల్లోని గ్రావెల్ తరలించారు. ఆ 8 ఎకరాల్లో 5 ఎకరాలు డంపింగ్‌యార్డుకు కేటాయిస్తున్నట్లు తహసీల్దార్ శివయ్య తెలిపారు. మైలవరం నుంచి నిత్యం ఉత్పత్తి అయ్యే ఐదారు టన్నుల చెత్తను ట్రాక్టర్లతో పూరగుట్ట ప్రాంతానికి తరలించేందుకు రహదారిని పంచాయతీ ఏర్పాటు చేయాల్సింది. దాదాపు మైలవరం నుంచి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న పూరగుట్టకు ప్రత్యేక నిధులతో చెత్తను తరలించాలి ఉంది. పట్టణంలో ఉత్పన్నమవుతున్న చెత్తా చెదారాన్ని బైపాస్ రోడ్డుకు తరస్తుండటంతో దుర్గంధం వెదజల్లి పాదచారులు గగ్గోలు పెడుతున్నారు. ఈ సమస్యకు పరిష్కారం కోరుతూ స్థానికులు కూడా మంత్రి ఉమా దృష్టికి తీసుకొచ్చారు. డంపింగ్ యార్డుకు స్థలం కేటాయించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నాణ్యమైన ఆహార పదార్థాలు విక్రయించాలి

మైలవరం: ప్రజారోగ్యం దృష్ట్యా నాణ్యమైన ఆహార పదార్థాలను వ్యాపారులు విక్రయించాలని తహసీల్దార్ కెవి శివయ్య పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన మండల సలహా సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తూకంలో మోసం ఉన్నా సహించేది లేదని స్పష్టం చేశారు. రైతుబజారులో చాలావరకు పదార్థాల్లో నాణ్యత లోపిస్తుందన్నారు. గ్యాస్ సిలిండర్లలో తక్కువ గ్యాస్ ఉండటాన్ని సభ్యులు తహసీల్దార్ దృష్టికి తెచ్చారు. ఈ నెలాఖరులోగా అన్ని హోటళ్లు, పెట్రోల్ బంక్‌లు, దుకాణాల్లో నాణ్యతపై తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆహార సలహా సంఘ సమావేశాలు ప్రతినెల మొదటి శనివారం నిర్వహిస్తామన్నారు. సమావేశంలో బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ నాయకులు రేగళ్ల రఘునాథరెడ్డి, గాళ్ల సాంబశివరావు, తాతా పోతురాజు, వెంకట్రావు, ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు రాము, డీలర్లు పాల్గొన్నారు.

వాహనాలను అప్రమత్తంగా నడపాలి: సీఐ



సీఐ రామచంద్రరావు

మైలవరం: వాహనాలను ఎల్లవేళలా అప్రమత్తతో నడపాలని సీఐ పి.రామచంద్రరావు సూచించారు. స్థానిక సీఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ నలుమూలల రోడ్ల విస్తరణ జరిగిందని, విశాలంగా ఉన్న రోడ్లపై ఇటీవల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. మానవ తప్పిదాల వల్లే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. తల్లిదండ్రులు పిల్లలను సెల్‌ఫోన్లు నుంచి వీలైనంత దూరంగా ఉంచాలని సూచించారు.

కమ్యూనిటీ హాలుకు ఎల్ఈడీ బహుకరణ



టీవీ అందజేస్తున్న సురేష్ స్నేహితులు

గొల్లపూడి: కొద్ది రోజుల క్రితం మృతి చెందిన కోట సురేష్ జయంతి సందర్భంగా అతడి స్నేహితులు కమ్యూనిటీ హాలుకు ఎల్ఈడీ టీవిని అందజేశారని మాజీ సర్పంచ్ బొమ్మసాని సుబ్బారావు తెలిపారు. దళితవాడ బొడ్డురాయి సెంటర్‌లోని దామోదర సంజీవయ్య కమ్యూనిటీ హాల్లో శనివారం సురేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మసాని మాట్లాడుతూ చనిపోయిన సురేష్‌ను గుర్తు చేసుకుంటూ అతని స్నేహితులు టీవీని బహుకరించడం హర్షణీయమన్నారు. చనిపోయిన స్నేహితుడిని గుర్తు చేసుకుంటూ కార్యక్రమాలు చేస్తున్న వారే నిజమైన స్నేహితులని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు నూతులపాటి వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



జి.కొండూరు మండలంలోని వెలగలేరు శాశ్వత వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు నిర్మాణం నిమిత్తం అధికారులు గ్రావెల్ పోశారు. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షానికి రోడ్డు కాస్త బురదకయ్యగా మారిపోయింది. దీంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే రోడ్డు వేయాలని పలువురు కోరుతున్నారు. - జి.కొండూరు

ఆశాజనకంగా వరి

రెడ్డిగూడెం: మండల పరిధిలోని మద్దులపర్వ, రెడ్డిగూడెం, కొత్తరెడ్డిగూడెం, కూనపరాజుపర్వ, నాగులూరు గ్రామాల్లో ఈ ఏడాది వాతావరణం అనుకూలించి సకాలంలో వర్షాలు కురవడంతో రైతులు ముందస్తుగా వరినాట్లు వేశారు. దీంతో ఈ ప్రాంతాల్లో వరి నాట్లు ఏపుగా పెరిగి కళకళలాడుతున్నాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని రుద్రవరం, కుదప, ముచ్చనపల్లి గ్రామాల్లో వరినాట్లు వేస్తున్నారు. ఇప్పటికే సుమారు మండలంలో 8 వేల ఎకరాల్లో వరినాట్లు పూర్తిచేశారు. మరో రెండు రోజులు వర్షం పడితే మండలంలో పూర్తిస్థాయిలో వరినాట్లు పడే అవకాశం ఉంది.



మద్దులపర్వలో ఏపుగా పెరిగిన వరి

లారీ బోల్తా...



జి.కొండూరు-చెవుటూరు బైపాస్ రోడ్డులో టైల్స్ లోడుతో వెళుతున్న లారీ శనివారం పల్టీ కొట్టింది. పొట్టిశ్రీరాములు జిల్లా నాయుడుపేట నుంచి భద్రాచలంకు టైల్స్ లోడుతో వెళుతున్న ఈ వాహనంలోని డ్రైవర్ నిద్ర మత్తులో ఉండటం వల్ల ప్రమాదం జరిగిందని, డ్రైవర్, క్లీనర్ సురక్షితంగా ఉన్నట్లు ఎస్సై డి.రాజేష్ తెలిపారు. - జి.కొండూరు

'మీ ఇంటికి-మీ భూమి'కి 126 దరఖాస్తులు



చంద్రగూడెంలో పాస్‌పుస్తకాలు అందజేస్తున్న నాయకులు, అధికారులు



ఆత్కూరులో పాస్ పుస్తకాలు అందిస్తున్న తహసీల్దార్ సుధారాణి

మైలవరం: మండలంలోని చంద్రగూడెంలో శనివారం నిర్వహించిన మీ ఇంటికి-మీ భూమి రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి 56 అర్జీలు స్వీకరించినట్లు తహసీల్దార్ కెవి శివయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ భూ సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేకంగా రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం ప్రవేశపెట్టిందన్నారు. అడంగల్‌లో సవరణలకు 10 అర్జీలు, ఆధార్ నమోదు కోసం 15, 1బిలో భూమి నమోదుకు 4, కొత్త పాస్ పుస్తకాల కోసం 12, ఎల్ఈసీ కోసం 15 దరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు తాతా పోతురాజు, ఎంపీపీ లక్ష్మి, సర్పంచ్ ఉయ్యాల పద్మ, ఉప సర్పంచ్ సదాల భాస్కరరావు పాల్గొన్నారు.

జి.కొండూరు మండలంలోని ఆత్కూరు గ్రామంలో శనివారం మీ ఇంటికి-మీ భూమి గ్రామ సభను రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 70 మంది రైతులు పలు భూ సమస్యలపై అర్జీలు సమర్పించారు. అనంతరం పలువురు రైతులకు రెవెన్యూ అధికారులు పట్టాదారు పాస్ పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.సుధారాణి, సర్పంచ్ బద్దిర వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ గొల్లపూడి రాము, వీఆర్వో శివాజీ పాల్గొన్నారు.

బోరు బావులకు మూతలు



వెల్లటూరులో బోరు బావులకు మూతలు వేయిస్తున్న కార్యదర్శి బసవలింగేశ్వరరావు

జి.కొండూరు: మండలంలోని వెల్లటూరు గ్రామంలో పంచాయతీ ఆధ్వర్యంలో వేయించిన రెండు బోరుల్లో నీళ్లు పడలేదు. నిరుపయోగంగా ఉండే వాటి వల్ల ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు వాటిపై శనివారం పంచాయతీ కార్యదర్శి వై.బసవలింగేశ్వరరావు మూతలు పెట్టించారు. బోరు బావులపై మూతలు లేకపోవడంతో వాటిల్లో చిన్నారులు పడిపోతున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా మూతలు పెట్టించినట్లు పేర్కొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

గొల్లపూడి: రోటరీక్లబ్ ఆధ్వర్యంలో తమ వంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రోటరీ క్లబ్ ఆఫ్ గొల్లపూడి అధ్యక్షుడు ధనేకుల చౌదరి తెలిపారు. స్థానిక పోసాని నరసింహారావు చౌదరి ఉన్నత పాఠశాలలో శని వారం ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 130 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. డాక్టర్ అజయ్ పళ్లను ఏ విధంగా శుభ్రం చేసుకోవాలో వివరించారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ సెక్ర టరీ వేమూరి సుధీర్, సభ్యులు పి.సతీష్, సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు.. ఫలహారం

- మేతగా మారుతున్న 'వనం-మనం' మొక్కలు
- మొక్కలు నాటి చేతులు దులుపుకుంటున్న వైనం
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం


పినపాక-విద్యానగరం రోడ్డులో మామిడి మొక్కను తింటున్న గేదె

జి.కొండూరు: వృక్షో రక్షిత రక్షతః. చెట్లను మనం కాపాడితే అవి మనల్ని కాపాడుతాయి. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాదు వాటిని పరిరక్షించాలి. చెట్లు ప్రగతికి మెట్లు. అవి మనం నిత్యం వింటున్న మాటలే. కానీ ఆచరణలో మాత్రం అందుకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్నారు అధికారులు. ఏదో నాటాలి కాబట్టి మొక్కలు మొక్కుబడిగా నాటుతున్నారే తప్ప వాటిని సంరక్షించడంలో అధికారులు, పాలకులు పూర్తిగా విఫలమవు తున్నారు. ఇటీవలే వనం-మనంలో భాగంగా ప్రభుత్వం నుంచి మండలా నికి సుమారు 8 వేల మొక్కలు వచ్చాయి. వాటిలో విలువైన మామిడి, కొబ్బరి మొక్కలు ఉన్నాయి. మండలంలోని పంచాయతీలకు వెలుగు ద్వారా మొక్కల్ని పంపారు. దీంతో పంచాయతీ వారితో కలిసి వెలుగు సిబ్బంది వాటిని రహదారుల వెంట హడావిడిగా నాటించారు. మొక్కలు నాటే ముందు వాటికి నీళ్లు పోసి సంరక్షించేదుకు ప్రతి పంచాయతీ పరిధిలో ఇద్దరు కేర్ టేకర్స్‌ను నియమించాల్సి ఉంది. సర్పంచ్, కార్యదర్శి, వెలుగు పరి ధిలోని నడిచే గ్రామైక సంఘం సభ్యులు కలిసి గ్రామానికి ఇద్దరు చొప్పున ఎంపిక చేయాలి. అలా ఎంపికైన వారికి ఒక్కొక్కరికీ 200 మొక్కల చొప్పున మొక్కల రక్షణ బాధ్యత అప్పగించి వారికి నెలకు రూ.2 వేల నుంచి 2,600 వరకు ఆదాయం వచ్చేలా చేయాలనే నిబంధన ఉంది. అయితే అలా జర గడం లేదు. ముందుగా మొక్కలను నాటించేశారు. అలా నాటిన మొక్కల కు రక్షణగా ఎలాంటి ట్రీ గార్డులు ఏర్పాటు చేయలేదు. దీంతో పినపాక-విద్యానగరం, ఆత్కూరు-చెవుటూరు రోడ్ల వెంట నాటిన చాలా మామిడి మొక్కలు పశువులకు ఫలహారంగా మారిపోయాయి. రోడ్డు వెంట నాటిన ఒక్కొక్క మామిడి మొక్క బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేయాలంటే సు మారు రూ.300 ఉంటుంది. ఇంత విలువైన మొక్కలు పశువులకు మేతగా మారిపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు మిగిలిన మొక్కలకైనా రక్షణ ఏర్పాటు చేసి వాటిని రక్షించాలని ప్రజలు కోరుతున్నారు. అప్పుడే మొక్కలు నాటిన ఫలితం మనకు దక్కుతుంది.


ఇంటికి రెండు మొక్కలు ఇస్తే మేలు



ఫలసాయం ఇచ్చే మామిడి, కొబ్బరి మొక్కలను ఇంటికి రెండు చొప్పున ఇస్తే మంచిది. అలా చేస్తే మొక్కల బాధ్యత పెంచే వారిపై ఉంటుంది. మొక్కల ద్వారా ఫలసాయం పొందుతారు. ఖాళీ స్థలం ఉండి మొక్కలపై ప్రేమ ఉండే వ్యక్తుల్ని గ్రామైక సంఘాల ద్వారా గుర్తించి, వారు ఇళ్లలో పెంచుకునే విధంగా మొక్కలు అందించాలి.

- పటాపంచల నరసింహారావు, జి.కొండూరు

దాతల సాయం కోరుతున్నాం



రోడ్ల వెంట నాటించే మొక్కలకు రక్షణగా ట్రీ గా ర్డులు ఏర్పాటు చేయాలని దాతలను కోరుతున్నాం. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ట్రీ గార్డులు ఇస్తే వారి పేర్లు వాటి మీద వేసుకోవచ్చని చెబుతున్నాం. మండలంలో ఉన్న చమురు సంస్థలను ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని కోరాం. సాధ్యమైనంత వరకు మొక్కలను బతికించేం దుకు కృషి చేస్తున్నాం.

- టి.శేఖర్, వెలుగు ఏపీఎం

'తారకరామా'లో తూటికాడ తొలగింపు


పనులను పరిశీలిస్తున్న టీడీపీ నేతలు

జి.కొండూరు: పినపాక పరిధిలోని తారకరామా కుడికాలువలో తూటి కాడ తొలగింపు పనులను టీడీపీ నేతలు శనివారం ప్రారంభించారు. రెండో పంప్ హౌస్ నుంచి మూడో పంప్ హౌస్ వరకు కాలువలో తూటి కాడ అధికంగా ఉండి, ఎగువకు కాలువ నీరు సవ్యంగా అందకపోవడంతో కాడ తొలగింపు పనులు ప్రారంభించారు. మొదటి పంప్ హౌస్ నుంచి నాలుగో పంప్‌హౌస్ వరకు కాలువలో పెరిగిన తూటికాడను, కట్టపై ఉన్న ముళ్ల పొదలను తొలగిస్తున్నట్లు ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గరికపాటి స్వామిదాసు, టీడీపీ నేత వేములకొండ వెంకటేశ్వర రావు, నీటి సంఘం అధ్యక్షుడు నక్కనబోయిన నాగేశ్వరరావు, సుబ్బారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

జి.కొండూరు: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు శనివారం మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం గడ్డమణుగు గ్రామానికి చెందిన సరేపల్లి రాజు, సరేపల్లి రవి, కాటూరి గోపిలు ఈ నెల 16న రాడ్ బెండింగ్ పని ముగించుకొని ఇంటికి వస్తున్నారు. గడ్డమణుగు రోడ్డులోని రైస్‌మిల్ పక్కన రోడ్డుపై కృష్ణా జలాల మరమ్మతుల కోసం తీసిన గొయ్యి పక్కన ఉన్న మట్టి కుప్పపైకి బైక్‌ను ఎక్కించారు. దీంతో బైక్ అదుపు తప్పి కిందపడటంతో కాటూరి గోపి, వెనుక కూర్చున సరేపల్లి రవికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయప డిన రవి (30) విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శనివా రం మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అమిత్‌షా పర్యటన 28 నుంచి

మైలవరం: బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ఈ నెల 28, 29, 30 తేదీల్లో రాష్ట్ర పర్యటనలో భాగంగా విజయవాడ రానున్నారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రేగళ్ల రఘునాథరెడ్డి తెలిపారు. పార్టీ స్థానిక కార్యాలయంలో శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడలో బూత్‌స్థాయి కమిటీ, ముఖ్య కార్యకర్తల సమావేశంలో అమిత్‌షా పాల్గొంటారన్నారు. ఈ నెల 28న గన్నవరం విమానాశ్రయం నుంచి మూడు వేల మంది పార్టీ నాయకులు, కార్యకర్తలతో మోటారు సైకిళ్ల ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గం నుంచి భారీగా నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రధాని ప్రవేశపెట్టిన 106 సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందిగా కార్యనిర్దేశం చేశారు. సమావేశంలో నాయకులు పి.వెంకటేశ్వరరావు, వజ్రాల వెంకటకృష్ణారెడ్డి, శివారెడ్డి, శేఖర్, నాగేంద్ర, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లే.. డ్రెయిన్లు

- కొత్తరెడ్డిగూడెం, రాఘవాపురం గ్రామాల్లో రహదారులపైనే మురుగు


కొత్తరెడ్డిగూడెం రహదారిపై నీరు


రాఘవాపురంలో రహదారి దుస్థితి

రెడ్డిగూడెం: ప్రభుత్వం కోట్లాది రూపాయలతో గ్రామాల్లో నిర్మిస్తున్న రహదారులకు ఇరువై పులా డ్రెయినేజీ సౌకర్యం లేకపోవడంతో రహదారులు త్వరితగతిన మరమ్మతులకు గుర వుతు న్నాయి. మండలంలోని కొత్తరెడ్డిగూడెం, రాఘవాపురం గ్రామాల్లో విజయవాడ, విస్సన్నపేట ఆర్అండ్‌బీ రహదారిపై ఇరువైపులా డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో వర్షపునీరు, వాడుకనీరు రహదారిపై ప్రవహిస్తూ రోజుల తరబడి నిల్వ ఉంటోంది. దీంతో రాకపోకలు కొనసాగించే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రాఘవాపురం పాలకేంద్రం సమీపంలో ఆర్అండ్‌బీ రహదారిపై మురుగునీరు రోజుల తరబడి నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆర్అండ్‌బీ రహదారికి ఇరువైపులా డ్రెయినేజీ సౌకర్యం ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఆంజనేయుడికి పూజలు

జి.కొండూరు: మండల కేంద్రమైన జి.కొండూరులో లక్ష్మీనృసింహాస్వామి గుట్టపై వేంచేసియున్న అభయాంజ నేయస్వామి ఆలయంలో శనివారం శని త్రయోదశి సంద ర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల ఆలయంలో ప్రతిష్ఠించిన వాయు శివలింగం, నవగ్రహాలకు భక్తులు పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లంకోతు శ్రీనివాసరావు, అర్చకులు ఆదినారా యణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

త్రుటిలో తప్పిన ప్రమాదం


రోడ్డు అధ్వానంగా ఉండటంతో పక్కకు వెళ్లి ఆగిన బస్సు

రెడ్డిగూడెం: మండలంలోని మద్దులపర్వ శివారు అడవికొత్తూరు సమీపంలో ఉన్న ఆదర్శ పాఠశాలకు విద్యార్థుల కు తీసుకెళ్లే ఆర్టీసీ బస్సు శనివారం ఉదయం ర హదారి అధ్వానంగా ఉండటంతో అదుపుత ప్పి ప్రక్కకు ఒరిగింది. దీంతో విద్యార్థులు ఒక్కసారిగా తీవ్ర భయాందోళనకు గురయ్యారు. డ్రైవర్ బస్సును నిలిపివేసి విద్యార్థులను క్షేమంగా కిందకు దింపారు. దీంతో త్రుటిలో ప్రమాదం తప్పింది. బస్సులో 120 మంది విద్యార్థులు ఉన్నారు. రహదారిని అభివృద్ధిని చేయాలని పలుమార్లు అధికారులకు, పాలకులకు విన్నవిం చుకున్నా పట్టించుకోకపోవడంతో ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి రహదారిని అభివృద్ధి చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి


విద్యార్థుల భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో రఘురామ్

రెడ్డిగూడెం: విద్యార్థులకు తప్పనిసరిగా మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఎంఈవో రఘురామ్ పేర్కొన్నారు. మండలంలోని నాగులూరు శివారు విజయబాబు కాలనీలో ని ఎంపీపీ పాఠశాలను శనివారం రఘురామ్ సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకు వారానికి మూడు గుడ్లు అందించడం ద్వారా వారికి పౌష్టికాహారం అందుతుందన్నారు. స్వచ్ఛ కృష్ణ సుందర పాఠశాల కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అనుగ్రహప్రసాద్, ఉపాధ్యాయులు షకీలా పాల్గొన్నారు.

ఘంటసాలలో రూ.1.5 కోట్లతో బౌద్ధ ప్రాజెక్ట్

బౌద్ధ క్షేత్రమైన ఘంటసాలను పర్యాటకంగా అభివృద్ధి చేయడంలో భాగంగా రూ.1.5 కోట్ల నిధులతో రాష్ట్ర ప్రభుత్వం మహాపరినిర్వాణ బౌద్ధ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. బౌద్ధ ప్రాజెక్ట్‌కు సంబంధించిన నమూనా పోస్టర్ ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 100 అడుగుల పొడవు, 15 అడుగుల ఎత్తు గల శయన బుద్ధుని విగ్రహం ఏర్పాటు చేసి ఘటశాలను పర్యాటకంగా తీర్చిదిద్దుతామన్నారు. బుద్ధుని ప్రతిమను రెండు అంతస్థుల భవనంపై నిర్మిస్తామన్నారు. బౌద్ధక్షేత్రానికి వచ్చే భిక్షువు, భిక్షువుల ప్రార్థనలు, ధ్యానాలు చేసుకునేందుకు వీలుగా గదులు నిర్మించనున్నామన్నారు. రానున్న బుద్ధ జయంతి నాటికి నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో జేసీ2 మార్కండేయులు, డీఆర్వో ఎం.వేణుగోపాల్ రెడ్డి, ఆర్డీవోలు ఎస్.హరీష్, పి.సాయిబాబు, సీపీఓ రంగయ్య ఉన్నారు. - విజయవాడ



బౌద్ధ ప్రాజెక్ట్ నమూన విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

నృసింహునికి సహస్ర దీపాలంకరణ



మంగళాద్రి వాసునికి శనివారం సాయంకాలం సహస్ర దీపాలంకరణ ఉత్సవం జరిగింది. దిగువ సన్నిధిలోని శ్రీకృష్ణదేవరాయ ముఖమండపంలో ఈ ఉత్సవం అత్యంత కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీదేవీ, భూదేవీ సమేతుడైన శ్రీలక్ష్మీనృసింహస్వామి వారిని దేదీప్యమానంగా ప్రకాశిస్తున్న సహస్ర దీపాల మధ్య వున్న ఊయలపై అధిష్ఠింపజేశారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ స్వామివార్లకు ఊంజల్ సేవ నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మండెపూడి పానకాలరావు, ధర్మకర్తలు ఏర్పాట్లను పర్యవేక్షించారు. - మంగళగిరి టౌన్

ఉప రాష్ట్రపతి వెంకయ్య సన్మానసభకు సన్నాహాలు



ఐనవోలులో హెలిప్యాడ్ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శశిధర్ తదితరులు

ఆంధ్రజ్యోతి, అమరావతి: ఉప రాష్ట్రపతిగా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన తెలుగుతేజం ముప్పవరపు వెంకయ్య నాయుడికి ఈ నెల 26న జరగనున్న సన్మానసభకు అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయ సముదాయ ప్రాంగణంలో జరపాలని ఇప్పటికే ప్రాథమికంగా నిర్ణయించారు. అయితే అందులో ఎక్కడ అనే విషయాన్ని నిర్ధారించడంలో సీఆర్డీయే, గుంటూరు జిల్లా రెవెన్యూ యంత్రాంగం నిమగ్నమై ఉన్నాయి. ఇందుకోసమే సీఆర్డీయే కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్, గుంటూరు జిల్లా కలెక్టర్ కోన శశిధర్ తదితర అధికారులు శనివారం నాడు వెలగపూడి సచివాలయ సముదాయంలో పరిశీలన జరిపారు. 2, 3 ప్రదేశాలను చూసినప్పటికీ గతంలో రాష్ట్ర మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించిన చోటే వెంకయ్యనాయుడి సన్మానసభనూ జరిపితే బాగుంటుందనే అభిప్రాయం అధికారుల్లో ఉందని తెలిసింది. ఒకట్రెండు రోజుల్లోనే స్థలాన్ని ఖరారు చేసి, సన్మాన కార్యక్రమానికి సంబంధించిన సన్నాహాలను చేపట్టాలని అధికారులు భావిస్తున్నారని, ఉప రాష్ట్రపతి పదవిని చేపట్టిన తర్వాత వెంకయ్యనాయుడు రాష్ట్రాన్ని సందర్శిస్తుండడం ఇదే ప్రథమమైనందున ఈ సభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని, విస్తృత ఏర్పాట్లు చేయనున్నారని సమాచారం.

కలెక్టర్ పరిశీలన

తుళ్లూరు: ఉద్దండ్రాయునిపాలెం రాజధాని శంకుస్థాపన ప్రాంతం వద్ద గల హెలిప్యాడ్‌ను అలాగే సచివాలయం దక్షిణ వైపు స్థలం, ఐనవోలు దగ్గరలో ఉన్న హెలిప్యాడ్‌ను కలెక్టర్ శశిధర్ నేతృత్వంలోని అధికారుల బృందం పరిశీలించింది. వెలగపూడి సచివాలయం పక్కన ఉన్న స్థలంలో వెంకయ్యనాయుడు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులు సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చారు. సీఆర్‌డీయే కమిషనర్ శ్రీధర్, భూవ్యవహారాల డైరెక్టర్ చెన్నకేశవరావు, రూరల్‌ఎస్పీ అప్పలనాయుడు, అమరావతి ఎస్పీ విక్రాంత్ పాటిల్, సీఐ సుధాకర్ ఎలక్ట్రిల్ ఎస్‌ఈ, ఆర్‌అండ్‌బీ ఈఈ కలెక్టర్ వెంట ఉన్నారు.

'ఎన్‌డీఆర్‌ఎఫ్' ప్రతిపాదిత ప్రాంతం పరిశీలన

- భూ వివరాలు తెలుసుకున్న ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్

కొండపావులూరు(గన్నవరం): గన్నవరం మండలం కొండపావులూరులో ఎన్‌డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ నిర్మించనున్న ప్రాంతాన్ని శనివారం ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ పరిశీలించారు. భూమి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్‌డీఆర్‌ఎఫ్‌కు 50 ఎకరాల భూమి కేటాయించినట్లు కమాండెంట్ జాహెద్‌ఖాన్ వివరించారు. తొలుత రూ.75 కోట్లతో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, ఆఫీసర్స్ మెస్, క్వార్టర్స్ నిర్మించేందుకు ప్రతిపాదనలు ఉన్నట్లు తెలిపారు. నిధులు విడుదల చేసేందుకు భూమి స్థితిగతులను పరిశీలించేందుకే కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ వచ్చినట్లు సమాచారం అలాగే ఎస్‌డీఆర్ఎఫ్‌కు కేటాయించిన పదెకరాల భూమిని కూడా పరిశీలించారు. సెకండ్ కమాండెంట్ లవ్‌కుమార్, నూజివీడు ఆర్డీవో చెరుకూరి రంగయ్య, ఇన్‌చార్జి తహసీల్దారు ముత్యాల శ్రీనివాస్, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్

హోంగార్డులకు రెండు బీమా పథకాలు

- సద్వినియోగం చేసుకోవాలని డీఎస్పీ సూచన
- గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల హోంగార్డ్స్‌కు అవగాహన సదస్సు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న హోంగార్డ్స్ డీఎస్పీ రామకృష్ణ

గుంటూరు : చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న హోంగార్డుల కోసం రెండు బీమా పథకాలను ప్రవేశపెట్టినట్లు గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల హోంగార్డ్స్ డీఎస్పీ సిహెచ్ రామకృష్ణ స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం గుంటూరులోని పోలీస్ కల్యాణ మండపంలో అర్బన్, రూరల్ హోంగార్డులకు ఆయా బీమా పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోంగార్డ్స్ ఐజీ హోంగార్డుల సంక్షేమం కోసం ఈ రెండు పాలసీలను అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. ఇందులో గ్రూప్ జనతా, యాక్సిడెంట్ బీమా ఒకటి కాగా, గ్రూప్ మెడి క్లైమ్ బీమా మరొకటి అన్నారు. ఈ రెండు బీమా పథకాలకు గాను ఒక్కో హోంగార్డు ఏడాదికి రూ.2,097 చెల్లించాలన్నారు. ఆ విధంగా ప్రీమియం చెల్లించిన వారికి జనతా యాక్సిడెంట్ బీమా ద్వారా రోడ్డు ప్రమాదంలో మృతి చెందితే రూ.2 లక్షలు వస్తాయన్నారు. రోడ్డు ప్రమాదంలో శాశ్వత అంగ వికలాంగులైతే వారికి రూ.లక్ష వస్తుందన్నారు. గ్రూప్ మెడి క్లైమ్ ద్వారా అనారోగ్యానికి గురైతే ఆయా వైద్య సేవలకు సంబంధించి రూ.50వేలు రీయింబర్స్‌మెంట్ వస్తుందన్నారు. అది కూడా సరిపోని పక్షంలో హోంగార్డ్స్ ఐజీని సంప్రదిస్తే ఆయన అవసరమైన మిగిలిన మొత్తాన్ని అందిస్తారన్నారు. ఇందుకు గాను ఇన్సూరెన్స్ సంస్థ రూ.18 లక్షలు పక్కన పెడుతుందన్నారు. ఆ మొత్తాన్ని ఈ విధంగా రీయింబర్స్‌మెంట్‌కు ఎక్కువ మొత్తంలో అవసరమైన వారికి కేటాయించే వీలు ఉందన్నారు. ఇది హోంగార్డులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ రెండు బీమా పథకాలకు బీమా చెల్లించి సభ్యులుగా చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ మెహర్ బాబు, హోంగార్డ్స్ ఆర్ఐ కృష్ణ, ఆర్ఐ విజయ సారథి, హోంగార్డులు పాల్గొన్నారు.

రోబోటిక్ సర్జరీలకు పెరుగుతున్న ప్రాధాన్యం

- ల్యాప్రోస్కోపిక్ సర్జన్ పళనివేల్
- ఆసక్తికరంగా సైంటిఫిక్ సెషన్

గుంటూరు (మెడికల్): వైద్యరంగంలో రోబోటిక్ సర్జరీలకు ప్రాధాన్యం పెరుగుతోందని జెమ్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్ (కోయంబత్తూరు)కు చెందిన సుప్రసిద్ధ ల్యాప్రోస్కోపిక్ సర్జన్, బీసీ రాయ్ అవార్డు గ్రహీత డాక్టర్ సి.పళనివేల్ తెలిపారు. గుంటూరు వైద్య కళాశాల జింకానా ఆడిటోరియంలో జరుగుతున్న అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సదస్సు ఎసికాన్‌లో శనివారం జరిగిన సైంటిఫిక్ సెషన్‌లో ఆయన ప్రసంగించారు. గతంలో సాంకేతిక పరిజ్ఞానం అంతగా అభివృద్ధి చెందని రోజుల్లో ఓపెన్ సర్జరీలే చేయాల్సి వచ్చేదని, నేడు ల్యాప్రోస్కోపీ, ఎండోస్కోపీ, రోబోటిక్ సర్జరీలు వంటివి అందుబాట్లోకి వచ్చినట్లు చెప్పారు. రోబోటిక్ సర్జరీ వల్ల రక్తస్రావం ఉండదని, తక్కువ నొప్పి, తక్కువ కోత ఉంటుందని, రోగి ఒకరోజు లోనే ఇంటికి వెళ్లవచ్చని వివరించారు. పలు రకాల కేన్సర్ సర్జరీలకు రోబోటిక్ విధానం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. కేన్సర్ కణజాలం మొత్తం తొలగించడం వల్ల భవిష్యత్తులో రోగికి తిరిగి వ్యాధి సోకే అవకాశం బాగా తగ్గిపోతుందని ఆయన స్పష్టం చేశారు.


సదస్సులో ఏర్పాటు చేసిన స్టాల్స్

రొమ్ము కేన్సర్ స్క్రీనింగ్‌పై శిక్షణ...

దేశంలో ఏటా లక్షా 54 వేల మంది మహిళలు కొత్తగా రొమ్ము క్యాన్సర్ బారిన పడుతున్నట్లు ఉషాలక్ష్మీ బ్రెస్ట్ కేన్సర్ ఫౌండేషన్ (హైదరాబాద్) చైర్మన్, ప్రముఖ బ్రెస్ట్ సర్జన్ డాక్టర్ పి.రఘురామ్ ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాధిని తొలిదశలో గుర్తించే మామోగ్రఫీ, ఇతర బ్రెస్ట్ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఖరీదైనవి కావడంతో అందరికీ అందుబాట్లో లేవన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య కార్యకర్తలకు క్లినికల్ బ్రెస్ట్ స్క్రీనింగ్ పరీక్షలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 3,061 మంది ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ ఇవ్వగా, వీరు క్షేత్రస్థాయిలో 3,990 గ్రామాల్లో 2 లక్షల మందికి బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్లు వివరించారు. 221 మంది రొమ్ము క్యాన్సర్ రోగులను గుర్తించినట్లు చెప్పారు. అతి తక్కువ ఖర్చుతో సులువుగా వ్యాధి నిర్ధారణ చేసేందుకు ఆరోగ్య కార్యకర్తల శిక్షణ కార్యక్రమం గురించి కేంద్ర ఆరోగ్య శాఖకు ప్రతిపాదనలు పంపినట్లు ఆయన వెల్లడించారు. జాతీయస్థాయిలో ఈ కార్యక్రమం అమలు చేసేందుకు ప్రధానమంత్రి మోదీ ఆసక్తిగా ఉన్నట్లు డాక్టర్ రఘురామ్ తెలిపారు. సైంటిఫిక్ సెషన్‌లో కాంటినెంటల్ హాస్పిటల్ (హైదరాబాద్)కు చెందిన బేరియాట్రిక్ సర్జన్ డాక్టర్ వి.మహీధర్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటిరాలజిస్ట్ డాక్టర్ వెనిగళ్ల ప్రతాప్ మౌళి, డాక్టర్ చంద్రమోహన్ తదితరులు వివిధ అంశాలపై ప్రసంగించారు.


ప్రసంగిస్తున్న డాక్టర్ పళనివేల్, రఘురామ్

నేడు లైవ్ సర్జికల్ వర్క్‌షాప్

ఏపీ ఎసికాన్ సదస్సులో ప్రధాన ఆకర్షణగా ఆదివారం జరిగే లైవ్ సర్జికల్ వర్క్‌షాప్ నిలవనుంది. ప్రభుత్వాస్పత్రిలోని పొదిల ప్రసాద్ బ్లాక్‌లో మాడ్యులార్ థియేటర్లలో నిర్వహించే పలు శస్త్రచికిత్సలను జింకానా ప్రధాన ఆడిటోరియంలో హైలూమినెంట్ బ్రైట్ ఎల్‌సీడీ ప్రొజెక్టర్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. వీటిని తిలకిస్తూ ఆడిటోరియంలో వైద్యులు అడిగే ప్రశ్నలకు ఆపరేషన్లు చేస్తూనే సర్జన్లు సమాధానం ఇస్తారు. సుప్రసిద వైద్యనిపుణులు పళనివేల్ తదితరులు లైవ్ సర్జికల్ డెమాన్‌స్ట్రేషన్ నిర్వహించనున్నారు. ఈ వర్క్‌షాప్ పీజీ విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరగా ఉంటుంది. జింకానా ఆడిటోరియం సెల్లార్‌లో మందుల కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పెద్దసంఖ్యలో వైద్యులు తిలకించారు. ప్రదర్శన ఉంచిన ఆధునిక వైద్య పరికరాలను పరిశీలించారు.

నోటి క్యాన్సర్ నివారణకు పరిశోధనలు చేపట్టాలి

- విజయవాడలో ప్రారంభమైన ఆసియా రీజన్ ఓరల్ పెథాలజి స్పెషలిస్టుల సదస్సు
- ప్రారంభించిన ఏపీ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ బాజ్జి

గుంటూరు (కార్పొరేషన్): నోటిలో వచ్చే క్యాన్సర్ నివారణకు పరిశోధనలు చేపట్టాలని ఏపీ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ బాబ్జి తెలిపారు. గుంటూరు సిబార్ దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే ఆసియా రీజియన్ ఓరల్ ఫెథాలజి స్పెషలిస్టుల 8వ వార్షికోత్సవ సదస్సును శనివారం విజయవాడలోని హోటల్ గేట్‌వేలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబ్జి మాట్లాడుతూ ఏటా వేలాదిమంది యువత నోటి క్యాన్సర్‌తో మరణిస్తున్నారని తెలిపారు. గుంటూరు సిబార్ దంత వైద్య కళాశాల డీన్ డాక్టర్ లింగమనేని కృష్ణప్రసాద్ మాట్లాడుతూ క్యాన్సర్ కారక ఉత్పత్తులను నిషేధించాలని కోరారు. రానున్న రోజుల్లో నోటి క్యాన్సర్ నివారణకు మరిన్ని ప్రయోగాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. సదస్సులో భారతదేశంలోని వివిధ రాష్ట్రాల ప్రతినిధులతో పాటు మలేషియా, శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్, దక్షణ కొరియా దేశాల నుంచి సుమారు 250 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. సదస్సులో ఆయా దేశాల ప్రతినిధులు పరిశోధన పత్రాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఓరల్ ఫెథాలజి అంతర్జాతీయ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ తిలకరత్నే, ఆసియా విభాగం అధ్యక్షుడు డాక్టర్ రోజ్నా బింటీ జైన్, కార్యదర్శి, సదస్సు ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ రంగనాధన్ కన్నన్, సదస్సు ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ బీవీ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో ప్రసంగిస్తున్న డాక్టర్ బాజ్జి

అయేషా కేసు పునర్విచారణ పిటీషన్ తిరస్కరణ

ఆంధ్రజ్యోతి, విజయవాడ : అయేషా హత్య కేసు పునర్విచారణకు అనుమతి ఇవ్వాలని విజయవాడ నాలుగో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ కోర్టులో ప్రభుత్వ న్యాయవాది నాగరఘు దాఖలు పిటీషన్‌ను న్యాయమూర్తి ఇందిరా ప్రియదర్శిని తిరస్కరించారు. రెండు రోజుల క్రితం ఆయన ఈ పిటీషన్‌ను దాఖలు చేశారు. ఇంతకు ముందు ఈ కేసును ఇదే కోర్టు విచారించినందున పునర్విచారణకు అనుమతి ఇవ్వాలని పేర్కొన్న పిటీషన్‌ను తిరస్కరిస్తూ న్యాయమూర్తి శనివారం తీర్పు ఇచ్చారు.

21న బాధ్యతలు స్వీకరించనున్న షన్మోహన్?

ఆంధ్రజ్యోతి, విజయవాడ : ఇటీవల సీఆర్డీయే అడిషనల్ కమిషనర్‌గా నియమితులైన షన్మోహన్ 21న(సోమవారం) బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిసింది. ఐఏఎస్ అధికారి అయిన ఈయన ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పనిచేస్తూ ఇక్కడికి బదిలీ అయ్యారు. చార్జి తీసుకున్న అనంతరం షన్మోహన్‌కు అమరావతిలోని గవర్నమెంట్ కాంప్లెక్స్ నిర్మాణ బాధ్యతలను అప్పగించనున్నట్లు తెలిసింది.

నూతన పరిశ్రమల పాలసీలతో మేలు

- ఏపీ స్పిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ చైర్మన్ దండా ప్రసాద్
- హాయ్‌ల్యాండ్‌లో జౌళి, నూలు యంత్ర పరికరాల ప్రదర్శన

మంగళగిరి రూరల్: పరిశ్రమలకోసం ప్రభుత్వం చేస్తున్న నూతన పాలసీలు బాగున్నాయని ఏపీ స్పిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ చైర్మన్ దండా ప్రసాద్ చెప్పారు. మండలంలోని చినకాకాని హాయ్‌ల్యాండ్‌లో శనివారం జాతీయ జౌళి, నూలువస్త్రాల తయారీ యంత్ర పరికరాల ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ స్పిన్నింగ్ మిల్స్ అసోసియేషన్, ఐటీఏఎంఎంఏ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దండా ప్రసాద్ చంద్రబాబు నాయుడు చక్కటి ఇండస్ట్రీ పాలసీలను ప్రవేశపెడుతుందని చెప్పారు. పరిశ్రమల యజమానులు వేరే ప్రాంతాలకు వెళ్ళకుండా ఇక్కడే పెట్టుబడి పెట్టే విధంగా చర్యలు చేపడుతున్నారని చెప్పారు. జీఎస్టీ వచ్చిన తరువాత యారన్‌కు డిమాండ్ తగ్గిందని, అన్ని టెక్స్‌టైల్ మిల్స్ నష్టాలలోనే ఉన్నాయన్నారు. పెండింగ్‌లో ఉన్న సబ్సిడీలను మంజూరు చేస్తే ఇబ్బందులను అధిగమించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రదర్శనలో 49 కంపెనీలు పాల్గొన్నాయి. ఇండియన్ టెక్స్‌టైల్ యాక్ససరీస్ అండ్ మిషనరీ మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్ డైరెక్టర్ జనరల్ (టెక్నికల్) ఎన్‌డి మాత్రే మాట్లాడుతూ సప్లయర్స్‌ను, బయర్స్‌ను ఒక చోట చేర్చి, యంత్ర పరికరాలపై అవగాహన కల్పించేందుకు ఈ ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఏపీ స్పిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్ కాంతారావు, పలువురు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.


ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న దండా ప్రసాద్

బాలల కమిషన్ కార్యవర్గ సభ్యుడిగా 'వల్లభనేని'



గుడ్లవల్లేరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలబాలికల హక్కుల సంరక్షణ కమిషన్ నూతన కార్యవర్గ సభ్యుడిగా గుడ్లవల్లేరుకు చెందిన మాజీ గ్రంథాలయ చైర్మన్ వల్లభనేని బాబురావు తనయుడు వల్లభనేని శ్రీ వెంకటకృష్ణ కుమార్ నియమితులయ్యారు. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలబాలికల హక్కుల సంరక్షణ కమిషన్ సెక్రటరీ కె.సునీత శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిషన్ చైర్మన్‌గా విజయనగరం జల్లాకు చెందిన గంటా హైమావతిని నియమించగా సభ్యులుగా వల్లభనేని శ్రీ వెంకటకృష్ణ కుమార్‌తోపాటు మరో ఐదుగురిని నియమిస్తూ జీవోను విడుదల చేశారు. కుమార్ అభయ కేర్ ఫౌండేషన్‌ను స్థాపించి మానసిక దివ్యాంగుల సంరక్షణ పాఠశాలను గత పదేళ్లుగా హైదరాబాద్‌లోను, మూడేళ్లుగా విజయవాడలోను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కుమార్ విజయవాడలో వాణిజ్యవేత్తగా కొనసాగుతున్నారు.

పూలబావి వీధిలో దుకాణం దగ్ధం

సుమారు రూ. 4 లక్షల విలువైన సరుకు నష్టం

వన్‌టౌన్ : పాతబస్తీ పూలబావి వీధిలోని ఫుడ్ ఐటమ్స్, హోల్‌సేల్ దుకాణం శుక్రవారం రాత్రి దగ్ధమైంది. పాతబస్తీ బ్రాహ్మణ వీధి కంచనపల్లి వారి వీధిలో ఉంటున్న కె.శివ పూలబావి వీధిలో దుకాణం నిర్వహిస్తున్నాడు. శుక్రవారం రాత్రి 8 గంటలకు దుకాణానికి తాళాలు వేసి వెళ్లాడు. రాత్రి 11 గంటలకు భవనం యజమాని ఫోన్ చేసి దుకాణంలో నుంచి మంటలు వస్తున్నాయని చెప్పాడు. అతను దుకాణం వద్దకు వెళ్లేలోపే అగ్ని మాపక సిబ్బంది మంటలు ఆర్పివేశారు. అప్పటికే దుకాణం మొత్తం దగ్ధం అయింది. పోలీసులు కేసు నమోదు చేశారు. సుమారు 4 లక్షల విలువైన సరుకులు దగ్ధం అయినట్లు బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

నేడు పటమటలో హ్యాపీ సండే

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నగర ప్రజలను ప్రతీ వారం ఉత్సాహపరుస్తున్న హ్యాపీసండే మొట్టమొదటి సారిగా పటమటలో నిర్వహించనున్నారు. నగర వ్యాప్తంగా ఈ హ్యాపీసండేను విస్తరించాలన్న కమిషనర్ ఆదేశాల మేరకు మొదటి ప్రయత్నంగా ఆ కార్యక్రమాన్ని బీఆర్టీఎస్ ప్రాంతానికి విస్తరించగా, మలి ప్రయత్నంగా పటమటలో కూడా నిర్వహించేందుకు వీఎంసీ అధికారులు సన్నాహాలు పూర్తి చేశారు. ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం పంటకాలువ రోడ్డులోని హైస్కూల్ వద్ద నిర్వహిస్తున్నారు. డీప్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పలు క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

పోలీసుల అదుపులో
తల్లీ కొడుకుల హత్య కేసు నిందితుడు ?

గన్నవరం : మండలంలోని తెంపల్లిలో 16వ తేదీ రాత్రి తల్లీ కొడుకులను హత్య చేసిన నిందితుడు గొంగటి బసవేశ్వరరావును పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. మూడు రోజులుగా ఆరు బృందాలు ఏసీపీ విజయ భాస్కర్ ఆధ్వర్యంలో గాలింపు చేపట్టారు. అతని బంధువులు, స్నేహితులు, ఫోన్ కాల్స్ ఆధారంగా దర్యాప్తు జరిపారు. పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించారు. బసవేశ్వరరావు తన అన్న వరుస అయ్యే వారింటికి వెళ్ళగా ఆయన పోలీసులకు లొంగిపోతే శిక్ష తగ్గుతుందని నచ్చజెప్పి పోలీస్ స్టేషన్‌కు పంపించినట్లు తెలిసింది. ఆ మేరకు నిందితుడు బసవేశ్వరావు కేసరపల్లి శివారు దుర్గాపురం వద్ద పోలీసులకు లొంగిపోయినట్లు తెలిసింది. ఈ విషయాన్ని పోలీసులు ధ్రువీకరించలేదు. ఆదివారం వివరాలను తెలుపుతామని సీఐ శ్రీధర్‌కుమార్ తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న గొట్టిపాటి రామకృష్ణప్రసాద్

వైసీపీ నేతల తీరు బాధాకరం

టీడీపీ రాష్ట్రకార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్

విజయవాడ: నంద్యాల్లో వైసీపీ నేతల తీరు బాధాకరమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ విమర్శించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు భద్రతా బలగాల వాహనాలను అడ్డుకోవడం వైసీపీ నేతల అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు. జెడ్ ప్లస్ కేటగిరీకి చెందిన భద్రతా బలగాలకు చెందిన ప్యాట్రి వాహనం తాళాలు బద్దలుకొట్టడంతో వైసీపీ రౌడీ రాజకీయాలు పరాకాష్టకు చేరాయని ఆందోళన వ్యక్తం చేశారు. నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో జగన్ అండ్ కో ప్రజల శాంతి భద్రతలకు విఘాతం సృష్టించే విధంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర పోలీస్ యత్రాంగం దృష్టి సారించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు సాయిరాం గౌడ్ ఉన్నారు.



ముకుంద్‌సింగ్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న ఆంజనేయులు

'పోలవరాని'కి నిధులు అందించాలి

విజయవాడ: పోలవరం ప్రాజెక్ట్‌కు నిధులు సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర పార్లమెంటరీ జలవనరుల కమిటీకి రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్ట్ పరిశీలనకు వచ్చిన కేంద్ర పార్లమెంటరీ జలవనరుల కమిటీ చైర్మన్ ముకుంద్‌సింగ్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చలసాని ముకుంద్‌సింగ్‌తో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్‌ను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పనులు వేగవంతం చేస్తున్నట్లు, ప్రాజెక్ట్ నిర్మాణం త్వరగతిన పూర్తి చేసి రాష్ట్ర ప్రజలకు సాగు,తాగునీరు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కృతనిశ్చయంతో పనిచేస్తున్నట్లు వివరించారు. దేశానికి తలమానికంగా అవతరించనున్న ప్రాజెక్ట్ పనులకు కావలసిన నిధులు సకాలంలో మంజూరు జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

డీఆర్ సిరీస్ నంబర్లకు భలే గిరాకీ

ఏపీ 16 డీఆర్ 6666కు రూ.5.10లక్షలు

విజయవాడ, ఆంధ్రజ్యోతి : రవాణాశాఖ కార్యాలయంలో డీఆర్ సిరీస్‌కు శనివారం నిర్వహించిన వెలంలో ఐదు దరఖాస్తులకు గాను రూ.80 వేలు, బిడ్డింగ్‌లో 12 దరఖాస్తులుగాను రూ.2,30,000+ 15,14,198 సమకూరినట్లు రవాణా శాఖ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఫీజు కింద రూ.3,10,000, బిడ్డింగ్ కింద రూ.15,14,198 లభించినట్లు కార్యాలయం వివరించింది. ఏపీ 16 డీఆర్ 3456ను పున్నమ్మతోటకు చెందిన చాగర్లమూడి నిరుపమా చౌదరి తన ఆడికార్ కోసం రూ.3,27,500లకు దక్కించుకున్నారు. ఏపీ 16డీఆర్ 6666 నంబర్‌ను వర్శిటీ ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఆడికార్‌కు రూ.5,10,000కు దక్కించుకున్నారు. ఏపీ 16 డీఆర్ 7777 నంబర్‌ను రూ.3,10,999లకు చలసాని భార్గవ్ తన మెర్సిడస్ బెంజికార్ కోసం దక్కించుకున్నారు. ఏపీ 16 డీఆర్ 9999 నంబర్‌ను రూ.1,90,000లకు వీరపనేని రవికాంత్ తన కారు కోసం దక్కించుకున్నారు.

హెల్మెట్.. సెప్టెంబర్ ఫస్ట్

- ద్విచక్రవాహనదారులకు తప్పనిసరి
- కారు డ్రైవర్లు సీటుబెల్టు ధారణ
- ఉల్లంఘించిన వారిపై కేసులు
- ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీ సమావేశం

(ఆంధ్రజ్యోతి - విజయవాడ)

రోడ్డు టెర్రర్‌కు ఫుల్‌స్టాప్ పెట్టడానికి జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ట్రాఫిక్ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. ఆ రోజు నుంచి ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్, కారు, మినీ వ్యాన్లు నడిపేవారు సీటు బెల్టు ధరించడం తప్పనిసరి చేశారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి డ్రంక్ అండ్ డ్రైవ్, సీటు బెల్టు ధారణపై అవగాహన కల్పిస్తున్నారు. సీటు బెల్టు ధారణలో వినియోగదారులకు ఒక స్పష్టత వచ్చాక హెల్మెట్‌పై ప్రచారం చేయాలనుకున్నారు. పోలీసులు సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులు, వ్యాన్లు నడిపే వారు సీటు బెల్టు కచ్చితంగా ధరించాలని ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీ నిర్ణయం తీసుకుంది. జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అధ్యక్షతన కమిటీ సమావేశం విజయవాడలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సమావేశంలో ఉపకమిషనర్ గజరావు భూపాల్, డీఆర్వో వేణు గోపాల్ రెడ్డి, రవాణా శాఖ ఉపకమిషనర్ మీరాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

- హెల్మెట్, సీటు బెల్టు ధారణ విషయంలో సెప్టెంబర్ ఒకటి నుంచి పోలీసులు, రవాణా శాఖ అధికారులు కఠినంగా వ్యవహరిస్తారు.
- నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి, జరిమానాలు విధిస్తారు.
- హెల్మెట్, సీటుబెల్టు ధరించని వాహనదారులకు రూ.500 వరకు జరిమానా విధించవచ్చు.
- అప్పటి వరకు విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. సినిమా థియేటర్లలో ఈ రెండు నిబంధనలకు సంబంధించిన ప్రకటనలు ప్రదర్శిస్తారు.
- నిబంధనలను కఠినంగా అమలు చేస్తే జిల్లాలో రోడ్డుప్రమాదాల సంఖ్య తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కమిటీ అభిప్రాయపడింది.
- జిల్లాలో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 207 మందిని జైలుకు పంపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన మరో 192 మంది లైసెన్స్‌లను రద్దు చేశారు.
- జిల్లాలో 24లక్షల వాహనాలు ఉన్నాయి.

మంత్రి అచ్చెన్నాయుడికి ఘన సన్మానం

బస్‌స్టేషన్ (వన్‌టౌన్) : రవాణా శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడుని ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. సమైక్యాంధ్ర ఉద్యమంలో ఏపీఎన్‌జీవోలతో పాటు ఏపీఎస్ ఆర్టీసీ కార్మికులు 2013 ఆగస్టు 13 నుంచి అక్టోబర్ 11 వరకు సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెకాలం 60 రోజులను ప్రత్యేక సెలవుగా ప్రకటించాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబును, మంత్రి అచ్చెన్నాయుడులను పలు దఫాలు కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి పలు సూచనలు రవాణా మంత్రికి చేశారు. దీంతో శుక్రవారం సమైక్యాంధ్ర సమ్మెకాలం 60 రోజులు ప్రత్యేక సెలవుగా పరిగణిస్తున్నట్లు ఆర్టీసీ ఎండీ ఆదేశాలు జారీ చేశారు. దీంతో నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ శనివారం విజయవాడలో మంత్రి నివాసంలో కలిసి ఆయను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రయ్య కార్యనిర్వాహక అధ్యక్షుడు పివి రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు ఎం.దుర్గాప్రసాద్, విజయవాడ రీజియన్ కార్యదర్శి ఆర్.సుబ్బారావు, వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు.



అచ్చెన్నాయుడిని సన్మానిస్తున్న ఎన్‌ఎంయూ నేతలు

12న ఎన్‌ఎంయూ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు

ఆర్టీసీ ఎన్‌ఎంయూ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు సెప్టెంబర్ 12న సాయంత్రం 4.30 గంటలకు పీబీఎన్‌ఎస్ ఎదురుగా ఉన్న పద్మావతి ఘాట్‌లో నిర్వహిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు చల్లా చంద్రయ్య వై.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఒక ఇండిపెండెంట్ ట్రేడ్ యూనియన్‌గా ఏపీఎస్ ఆర్టీసీలో కార్మికుల మన్ననలు పొందుతూ అతి పెద్ద సంఘంగా ఆర్టీసీలో కొనసాగుతూ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చేతులు మీదుగా సావనీర్ విడుదల చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.



పతకాలు సాధించిన క్రీడాకారిణులు

విజయవాడ రైల్వేకు పతకాలు తెచ్చిన మహిళా అథ్లెటిక్స్

లబ్బీపేట : తమిళనాడులోని తిరుచ్చిలో జరుగుతున్న ఆల్ ఇండియా రైల్వే అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో విజయవాడ డివిజన్‌కు చెందిన క్రీడాకారిణులు పతకాలు సాధించారు. మహిళల అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్ల రిలేలో సౌత్ సెంట్రల్ మహిళా జట్టు క్రీడాకారిణులు అఖిల, సౌమ్య, కార్తీక్‌లు గోల్డ్ మెడల్ సాధించారు. క్రీడాకారిణి సౌమ్య హెప్తోలైన్ ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించగా, క్రీడాకారిణులు అఖిల, కార్తీక్‌లు 100 మీటర్ల ట్రిపుల్ జంప్ వ్యక్తిగత ఈవెంట్‌లో నాల్గవ స్థానంలో నిలిచారు. 100 మీటర్ల హర్డిలెస్ విభాగంలో సౌమ్య కాంస్య పతకం సాధించింది.

అధికారుల పర్యవేక్షణలో ఇసుక రవాణా

- అధికారుల సమీక్షా సమావేశంలో కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

విజయవాడ: ప్రభుత్వం విడుదల చేసిన నూతన ఇసుక చార్జీల అమలు, అనధికార ఇసుక రవాణా నియంత్రణ వంటి అంశాలతో పాటు అధికారుల పర్యవేక్షణలో ఇసుక రవాణా జరగాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. క్యాంపు కార్యాలయంలో శనివారం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక రవాణాలో నిర్దిష్టమైన విధానాలను అమలు చేస్తున్నప్పటికీ ప్రజల నుంచి స్పందన రావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రెవెన్యూ, పోలీస్, మైన్స్, రవాణా శాఖలు నిరంతరం పర్యవేక్షిస్తూ రవాణా చార్జీల్లో అధికంగా వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక రీచ్‌ల్లో సీసీ కెమెరాలు వారం రోజుల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గన్నవరం విమానాశ్రయ విస్తరణ, వినాయక చవితి ఉత్సవాల అనుమతులపై మార్గదర్శకాలు జారీ చేశారు.

బెల్టుషాపులపై కఠిన చర్యలు

జిల్లా వ్యాప్తంగా బెల్టు షాపులను నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ బి. లక్ష్మీకాంతం అన్నారు. క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన అధికారుల సమావేశంలో మాట్లాడతూ జిల్లాలో అనధికారంగా 191 బెల్టు షాపులు మూయించి 1,897 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని, 10 వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు. వీటితో పాటు ఇసుక అనధికార రవాణా దారులపై, గుట్కా అమ్మకాలు, అనధికార బియ్యం నిల్వలు, కాలం చెల్లిన మందుల అమ్మకాలు లాంటి వాటిపై ఉక్కుపాదం మోపుతామన్నారు.



అధికారుల సమావేశంలో కలెక్టర్ లక్ష్మీకాంతం

అందరి చూపు.. నంద్యాల వైపు

- తరలివెళ్లిన ఇరు పార్టీల ముఖ్యనాయకులు
- పందేల్లో బెట్టింగు రాయుళ్లు
- సర్వత్రా ఉత్కంఠ

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నంద్యాల.. నంద్యాల.. ఎవరి నోట విన్నా ఇదే మాట... ఏ నలుగురు చేరినా నంద్యాల ఉప ఎన్నికల గురించే చర్చ. నంద్యాల ఎన్నికల పరిస్థితిఎలా ఉంది? టీడీపీ గెలుస్తుందా? ఎంత మెజారిటీ వస్తుంది? వైసీపీకి ఏమైనా అవకాశం ఉందా? పందెం పెట్టొచ్చా? జిల్లా అంతటా నంద్యాల హాట్ టాపిక్ అయింది. హోటళ్లు, బార్లు, ఆర్టీసీ బస్సులు, ప్రభుత్వ కార్యాలయాలు.. ఎటు చూసినా నంద్యాల ఉప ఎన్నిక ఊసే. ఎన్నిక జరిగే సమయం దగ్గరపడుతున్న కొద్దీ ఈ ఉప ఎన్నికపై ఉత్కంఠ పెరుగుతోంది. టీడీపీ, వైసీపీలకు చెందిన జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యమైన నాయకులందరూ నంద్యాలలోనే తిష్ట వేశారు. ఎమ్మెల్యే బోడే ప్రసాద్, బొండా ఉమా 15 రోజులుగా అక్కడే ఉంటున్నారు. వీరితోపాటు నాయకుల ముఖ్య అనుచరగణాలు కూడా నంద్యాల ప్రచార కార్యక్రమాలలోనూ ఇతర వ్యవహారాలలోనూ తలమునకలై ఉన్నారు. వైసీపీకి చెందిన ఒకరిద్దరు ఎమ్మెల్యేలతో పాటు కొంతమంది ముఖ్య నాయకులు కూడా నంద్యాల వెళ్లారు. ఇరు పార్టీలకు చెందిన ముఖ్య నేతలందరూ ఉప ఎన్నిక సమరంలో తలమునకలై ఉంటే జిల్లాలోని వారి అనుచరులు, రెండు పార్టీల అభిమానులు బెట్టింగులతో బిజీగా ఉన్నారు. లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి. ప్రచారానికి వెళ్లిన నాయకులతో బెట్టింగ్ రాయుళ్ల టచ్‌లో ఉంటూ పందేలకు దిగుతున్నారు. ఇతర జిల్లాల నుంచి కూడా ఫోన్‌లపై నంద్యాల ఉపఎన్నిక గురించి ఆరా తీస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మూడేళ్ల అనంతరం జరుగుతున్న తొలి ఉపఎన్నిక కావడంతో దీనిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. 2014 ఎన్నికలలో వైసీపీ గెలుచుకున్న సీటును టీడీపీ వశం చేసుకోగలుగుతుందా? లేదా? అన్నదే ఇప్పుడు అందరిలోనూ వ్యక్తమవుతున్న ప్రశ్న. ప్రతిపక్ష నాయకునిగా జగన్ సమర్థతకు, చంద్రబాబు పరిపాలనా దక్షతకు అగ్నిపరీక్షగా మారిన నంద్యాల ఉప ఎన్నికపై రాజకీయ పరిశీలకులు కూడా ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా శని, ఆదివారాలు నంద్యాలలో ప్రచారం చేయటానికి వెళ్లారు. దీంతో జిల్లాలోని ముఖ్య నాయకులందరూ శనివారం అక్కడికి చేరుకున్నారు. జిల్లా నాయకులకు అక్కడ ప్రచార నిర్వహణా బాధ్యతలు, పోలింగ్ బూత్‌ల నిర్వహణతో పాటు మరికొన్ని కీలకమైన బాధ్యతలను అధిష్ఠానం అప్పగించింది. నంద్యాలలో ముస్లింలు అధికంగా ఉండటంతో అక్కడ ప్రచారం చేయటానికి ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ కూడా తరలివెళ్లారు. రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్‌మీరా సైతం నంద్యాల ప్రచారంలో ఉన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని నాని, మచిలీపట్నం ఎంపీ కొనకళ్ల నారాయణను హైదరాబాద్ కేంద్ర కార్యాలయానికి పంపారు. నంద్యాల నుంచి వచ్చే సమాచారాన్ని క్రోడీకరించుకుంటూ పార్టీ అధిష్ఠానం నుంచి అక్కడికి పంపాల్సిన సమాచారాన్ని సంబంధిత నాయకులకు పంపే బాధ్యతలు వీరికి అప్పగించారు. పోలింగ్ జరిగే వరకు జిల్లాకు చెందిన రెండు ముఖ్య పార్టీల నాయకులు నంద్యాలలోనే ఉండనున్నారు.

అర్చక వేతనాలపై తప్పుడు ప్రచారం సరికాదు

- మానుకోకుంటే బుద్ధి చెబుతాం
- ఏపీ అర్చక సమాఖ్య

గుంటూరు: ప్రభుత్వం అర్చకుల వేతనం తగ్గిస్తున్నట్టు ప్రతిపక్ష వైసీపీ వర్గీయులు రాజకీయ దురుద్దేశంతో చేస్తున్న దుష్ప్రచారం మానుకోకుంటే తగిన విధంగా బుద్ధి చెబుతామని బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్, ఏపీ అర్చక సమాఖ్య హెచ్చరించాయి. గుంటూరులో శనివారం విలేకరుల సమావేశంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ జిల్లా కో ఆర్డినేటర్ సిరిపురపు శ్రీధర్, ఏపీ అర్చక సమాఖ్య కార్యదర్శి జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు అర్చకుల వేతనాలు తగ్గిస్తున్నట్లు ప్రతిపక్ష సభ్యులు పనికట్టుకుని అపోహలు సృష్టిస్తూ అర్చకుల్లో చీలికలు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో బ్రాహ్మణ ఓట్ల కోసం ఇటువంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 50 వేల మందికి లబ్ధి చేకూర్చారన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి మాణిక్యాలరావు, అర్చకుల సంక్షేమం కోసం అర్చక వెల్ఫేర్ బోర్డును



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి, శ్రీధర్ తదితరులు

స్థాపించి తద్వారా రూ.10 వేలు కనీస వేతనం నిర్ణయిస్తూ జీవో విడుదల చేసి 1,458 మంది అర్చకులకు లబ్ధి చేకూర్చారన్నారు. ధూప, దీప నైవేద్యాల ద్వారా రాష్ట్రంలో ఉన్న ప్రతి దేవాలయానికి పడితరం కింద అర్చకులకు రూ.5వేలు చెల్లిస్తున్నట్లు చెప్పారు. అంతేకాక అర్చకులకు వంశపార్య హక్కులకు చట్టబద్ధత కల్పిస్తూ జీవో ఇచ్చారన్నారు. త్వరలో రూ.250 కోట్లతో ప్రభుత్వం అర్చక వెల్ఫేర్ నిధిని ఏర్పాటు చేయబోతోందన్నారు. అర్చకులకు త్వరలో హెల్త్ కార్డులు ఇచ్చే విషయంలో ప్రభుత్వం ఉందన్నారు. వేతనం నేరుగా అర్చకుల బ్యాంక్ అకౌంట్‌లో జమ చేసే విధంగా చర్యలు తీసుకోబోతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల్లో దేవాలయాలకు సంబంధించిన ఈనాం భూముల ద్వారా కాని, శాశ్వత ప్రాతిపదిక న కాని 30వేల అర్చక కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. ఆదాయం లేని ఆలయాల్లో పనిచేసే అర్చకులకు ప్రభుత్వం ద్వారా రూ.10వేలు ఇస్తున్నట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో అర్చక, బ్రాహ్మణ సంఘ నాయకులు వేదాంతం లక్ష్మణ్, బృందావన్ రాధాకృష్ణమూర్తి, అందుగలపాటి సుబ్బారావు, వేదాంతం శ్రీనివాసాచార్యులు, గుండు శర్మ, కుప్పా కుమారస్వామి, వడ్లమూడి రాజా, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత



ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధాని ప్రాంతంలోని విజయవాడ శివార్లలోని పెనమలూరు మండలం యనమలకుదురులో అనుమతి లేకుండా జరిపిన 3 నిర్మాణాలను సీఆర్డీయే అధికారులు శనివారం కూల్చివేయించారు. వీటిల్లో ఒక భవనంలోని 3వ అంతస్తు శ్లాబు, ఇంకొక భవనంలో 4వ అంతస్తులో నిర్మించిన పెంట్‌హౌస్, మరొక భవనంలోని 3వ ఫ్లోర్ శ్లాబు, 4వ అంతస్తుకు వేస్తున్న శ్లాబు ఉన్నట్లు సీఆర్డీయే డెవలప్‌మెంట్ ప్రమోషన్‌విభాగం డైరెక్టర్ వి.రాముడు తెలిపారు. అనుమతులను ఉల్లంఘించి జరిపిన నిర్మాణాల్లో ఒకటి మరీదు శివరామకృష్ణ (ఆర్.ఎస్. నెంబర్ 47-2) అనే వ్యక్తికి చెందినదని పేర్కొన్నారు. రాజధాని నగరం, ప్రాంతం అంతటా సీఆర్డీయే నియమ నిబంధనలను అనుసరించి మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని ప్రజలను కోరారు. లేని పక్షంలో నష్టపోతారని హెచ్చరించారు. అనుమతుల్లేని నిర్మాణాల కూల్చివేత కార్యక్రమంలో సీఆర్డీయే జోనల్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.ప్రసాదరావు, సర్వేయర్లు ఎస్.వెంకటేశ్వర్లు, రుషేకరరావు, టీపీఎస్ బి.మురళీగౌడ్, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు ఎం.శ్రీలేఖ, హరిణి, వి.కరుణకుమారి పాల్గొన్నారు.

ఫ్యామిలీ కేసుల పరిష్కారానికి డీఎల్‌సీఏ

- త్వరలో మరో 800 సీసీ కెమెరాల ఏర్పాటు
- ఎల్‌హెచ్‌ఎంఎస్‌లో 2వేల రిజిస్ట్రేషన్లు
- ప్రతి శనివారం విజయవాడలో వుంటా
- 'ఆంధ్రజ్యోతి'తో జిల్లా ఎస్పీ త్రిపాఠి

(ఆంధ్రజ్యోతి - విజయవాడ)

'చిన్న చిన్న ఇగోలు కుటుంబాల్లో కలహాలకు కారణమవుతున్నాయి. పోలీసు కేసులు, కోర్టులు అంటూ కొంతమంది సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. ఒక్కసారి కూర్చుని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయి. రోజులు మారాయి. మహిళలూ చదువుకుంటున్నారు. చట్టాలపై వాళ్లకూ అవగాహన ఉంటోంది. కుటుంబ కలహాల కేసుల పరిష్కారానికి జిల్లా లీగల్ సెల్ అథారిటీ(డీఎల్‌సీఏ) ఆధ్వర్యంలో ఒక కౌన్సెలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంది. దీనిపై



సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చింది" అని చెప్పారు జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి. విజయవాడలో శనివారం ప్రజావాణి నిర్వహించడానికి వచ్చిన ఆయన క్యాంపు కార్యాలయంలో 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

'వరకట్న వేధింపుల (498ఎ) కేసులు పెరుగుతున్నాయి. మాకు వచ్చే ఫిర్యాదుల్లో అధికశాతం కేసులు ఇవే. వీటిని తగ్గించాలి. కుటుంబ విలువలను పెంచాలి. అన్ని కలహాలకు కారణం ఇగో. ముందు దాన్ని తొలగించుకుంటే ఎలాంటి సమస్యలు ఉండవు. ప్రస్తుతం జిల్లాలో ఈ తరహా కేసులను పరిష్కరించడానికి ఫ్యామిలీ కౌన్సెలింగ్ కేంద్రాలు నడుస్తున్నాయి. జిల్లా లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో ఒక కౌన్సెలింగ్ కేంద్రాన్ని ఈ కేసుల పరిష్కారానికి ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. త్వరలోనే దీన్ని ఏర్పాటు చేస్తాం. జిల్లాను నేర రహితంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు రూపొందించాం. ఇప్పటి వరకు 300 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. త్వరలో మరో 800 కెమెరాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం. తాళాలు వేసి ఉన్న ఇళ్ల భద్రతకు రూపొందించిన డీఎల్‌ఎంఎస్ (డోర్ లాక్ మానిటరింగ్ సిస్టం)కు మంచి స్పందన వస్తోంది. ఇప్పటి వరకు రెండు వేల మంది రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. మచిలీపట్నం, గుడివాడ, నూజివీడు, జగ్గయ్యపేట, నందిగామ నుంచి ఎంతోమంది ఉపాధి, విద్య కోసం విజయవాడకు వస్తున్నారు. వాళ్లంతా ఏ సమస్య వచ్చినా ప్రతి శనివారం విజయవాడలో నన్ను కలవొచ్చు. ఒకవేళ నేను లేకపోతే నా తరపున అదనపు ఎస్పీ గానీ, డీఎస్పీలు గానీ ఉంటారు. పశ్చిమ కృష్ణాలో ఉన్న ప్రజల సౌకర్యం కోసమే విజయవాడలో ప్రత్యేకంగా ప్రజావాణిని నిర్వహిస్తున్నాం."

అంబేద్కర్ టెలీ సీరియల్ షూటింగ్ పూర్తి

- దర్శకుడు దిలీప్‌రాజా



మాట్లాడుతున్న దిలీప్‌రాజా

తెనాలి కల్చరల్ : ఆంధ్రప్రదేశ్ సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొం దిస్తున్న అంబేద్కర్ 100 ఎపిసోడ్ల టెలీ సీరియల్ షూటింగ్ పూర్తయినట్లు సీరియల్ దర్శకుడు, కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడు దిలీప్‌రాజా తెలిపారు. పెదరావూరులోని ఫిల్మ్ స్టూడియోలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతరత్న బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రభుత్వం సీరియల్ నిర్మాణాన్ని సంకల్పించడం హర్షణీయమన్నారు. తనకు అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబునాయుడు, సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబుల కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన పాత్రల్లో ప్రజాప్రతినిధులు నటించడం అభినందనీయమన్నారు. టీవీ, సినీ, రంగ స్థలానికి చెందిన 500 మంది కళాకారులు అంబేద్కర్ సీరియల్‌లో నటించారని, 100 మంది సాంకేతిక నిపుణులు పని చేసినట్లు చెప్పారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు. దూరదర్శన్‌లో ప్రతిరోజూ రాత్రి 7.30 గంటలకు సీరియల్ ప్రసారమవుతుందని, రాబోయే 10 ఎపిసోడ్లు కీలకమైనవన్నారు. కోటి 20 లక్షల మంది సీరియల్‌ను వీక్షించినట్లు దూరదర్శన్ ధ్రువీకరించిం దన్నారు. సమావేశంలో అనేకుమార్ రాజు, స్మార్ట్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.


నరసరావుపేట అంటే చాలా ఇష్టం



రోశయ్యకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలుకుతున్న ఆర్టీవో మురళి

మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య

నరసరావుపేట : నరసరావు పేట అంటే తనకు చాలా ఇష్ట మని మాజీ ముఖ్యమంత్రి, తమి ళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య అన్నారు. నరసరావు పేటలో ఆదివారం జరుగనున్న వాసవి సేవా సమితుల సమాఖ్య నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజర య్యేందుకు శనివారం రాత్రి ఇక్క డకు వచ్చారు. శివా అతిథి గృహంలో ఆయన బస చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ పేటలో మిత్రులు, అభిమానులు ఉన్నారని పేర్కొ న్నారు. ఏడాది క్రితం నరసరావుపేటలో ఆర్యవైశ్య అన్నదాన సత్రం శంకుస్థాపనకు విచ్చేసినట్లు ఆయన గుర్తు చేశారు. మరలా ఏడాది తరువాత ఇక్కడ జరిగే కార్యక్రమం లో పాల్గొనేందుకు ఇక్కడకు రావటం ఆనం దంగా ఉందన్నారు. ప్రస్తుతానికి తాను హైదరాబాద్‌లోనే నివాసం ఉంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మానవ హ క్కుల కమిషన్ మాజీ సభ్యుడు కాకుమాను పెద పేరిరెడ్డి పాల్గొన్నారు.



ఆసనాలు అదుర్స్

సీఆర్‌కే స్టేడియంలో యోగా చాంపియన్ షిప్ పోటీలు


అర్ధ సర్వాంగాసనంలో జయప్రకాష్

పిట్టకొంతం కూత ఘనమన్నట్లు ఎనిమిది సంవత్సరాల వయస్సు నుంచి యోగాసానాలలో చిన్నారులు అపారమైన నైపుణ్యాన్ని కనబరిచారు. చూపరులను అబ్బురపరిచేలా యోగా విన్యాసాలతో కళ్లను కట్టిపడేశారు. జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం పటమట హైస్కూల్ రోడ్డులోని చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో యోగా చాంపియన్ షిప్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో ఎనిమిదేళ్ల వయస్సు నుంచి 40 ఏళ్ల వయస్సు కలిగిన దాదాపు 300 మంది పాల్గొన్నారు. మొత్తం 14 విభాగాలలో పోటీలను నిర్వహించారు. ఒక్కో విభాగానికి నలుగురు చొప్పున మొత్తం 56 మంది విజేతలకు బహుమతులు అందజేసి సత్కరించారు. వీరిని సెప్టెంబరు 9న తిరుపతిలో జరగనున్న 42వ ఏపీ యోగాసన స్పోర్ట్స్ చాంపియన్ షిప్ పోటీలకు పంపనున్నట్లు జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు వి.వి. రామారావు తెలిపారు.


- పటమట


వృశ్చికాసనంలో అమృత




వేగ్రాసనంలో సత్య ప్రసాదరాజు


గండబేరుండాసనంలో జాహ్నవి


చక్రబంధాసనంలో హర్షవర్ధన


పోటీల సందర్భంగా బాలిక యోగాసనం

SUNDAY SPECIAL



భైరవుడు మనలో ఒకడు

- కుక్కల పెంపకంపై పెరుగుతున్న ఆసక్తి
- గతం కంటే 15శాతం పెరుగుదల
- ఆరు జాతులకే వాతావరణం అనుకూలం
- దేశంలో శునకాలపై రూ.1000కోట్ల వ్యాపారం
- తలసరి ఆదాయంతోపాటు పెరిగిన వ్యయం

జర్మన్ షెపర్డ్... పమేరియన్... పగ్.... డాల్మేషియన్... డాబర్‌మ్యాన్... పాయింటర్... ఇవన్నీ కుక్కల్లో టాప్ జాతులు. వాటి ధరా టాప్ లేపేస్తోంది. అయినా వెనక్కి తగ్గం అంటున్నారు మన బెజవాడ వాసులు. జాతి కుక్కలపై మమకారం, ప్రేమ పెరిగిపోతున్నాయి. అమ్మ, నాన్న, అన్న, తమ్ముడు, అక్క, చెల్లి... ఉండడానికి ఇల్లే కాదు... మనలో ఒకడు 'భైరవడు' అనుకుంటున్నారు. గడచిన రెండు, మూడేళ్లలో ఈ సంఖ్య పెరుగుతుండడం దీనికి నిదర్శనంగా కనిపిస్తున్నది. రాష్ట్ర విభజన తర్వాత భాగ్యనగరం నుంచి ఉద్యోగులు, వివిధ జిల్లాల నుంచి వ్యాపారులు విజయవాడకు వచ్చారు. వీళ్లలోనూ చాలామంది ఖరీదైన జాతి శునకాల పెంపకానికి ప్రాముఖ్యమిస్తున్నారు. - ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీలైఫ్

ఆరు జాతులకు అనుకూల వాతావరణం

విజయవాడ వాతావరణంలో తేమ ఎక్కువ. ఇక్కడ వేసవికాలం టాప్ లేపేస్తోంది. మామూలు రోజుల్లోనూ ఉష్ణోగ్రత స్వల్పస్థాయిలో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. మనుషులే బాబోయ్ అనే పరిస్థితి. అటువంటిది భౌ... భౌ..లు ఎలా తట్టుకుంటాయి? జాతి కుక్కల్లో మొత్తం రెండొందల రకాల వరకు ఉన్నాయి. అవన్నీ బెజవాడ వాతావరణాన్ని తట్టుకోలేవు. ఆరు జాతులు మాత్రమే ఇక్కడి వాతావరణాన్ని తట్టుకుని తిరగ్గలవు. ఇదే విషయాన్ని పశు వైద్యులు చెబుతున్నారు. లాబ్రడార్, డాబర్‌మ్యాన్, పగ్, జర్మన్ షెఫర్డ్, పమేరియన్, డాల్మేషియన్, పాయింటర్ జాతులకు చెందిన కుక్కలకు ఈ భౌగోళిక పరిస్థితులు అనుకూలిస్తాయి. ఇవి కాకుండా సిల్క్ జూలుతో చూడడానికి ముచ్చటగా ఉండే ల్యాసాన్స్, సిల్క్ సిడ్నీ, పూడర్ జాతుల కుక్కల పెంపకానికి ఈ వాతావరణం అనుకూలించదు. ఒకవేళ పెంచాలనుకుంటే వాటిని పూర్తిగా శీతల వాతావరణం (ఏసీ)లో ఉంచాలి.



శునకాలపై రూ.1000 కోట్ల వ్యాపారం

ఏటా దేశంలో శునకాలపై జరుగుతున్న వ్యాపారం ఎంతో తెలుసా... అక్షరాలా రూ.1000 కోట్లు. పెరుగుతున్న తలసరి ఆదాయంతోపాటు కుక్కలకు పెట్టే ఖర్చూ పెరుగుతోంది. జాతి కుక్కల పిల్లల క్రయవిక్రయాలు, వాటికి ఇచ్చే ఆహార ఉత్పత్తులు, అనారోగ్యం చేస్తే వేసే మందులు, ఇచ్చే ఇంజక్షన్లపై జరుగుతున్న వ్యాపారం రూ.1000 కోట్లు. మామూలు కుక్కల కంటే జాతి కుక్కల పెంపకం విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. వాటి ఆరోగ్యం మొదలు ఆహారం వరకు అన్నింటిలోనూ శ్రద్ధ చాలా అవసరం. రాయల్ కానిన్, సైన్స్‌డైట్, ఫెరిగ్రి, పిల్స్ వంటి ఆహారాన్ని వీటికి ఇవ్వాల్సి ఉంటుంది. జాతి కుక్కలను పెంచే ప్రతి ఒక్కరికీ ఇది సాధ్యమా అంటే చెప్పడం కష్టం. జాతి కుక్కలను పెంచడం ఒక హోదాగా మారిపోయిన తరుణంలో స్థాయికి తగినట్టుగానే ఖర్చును భరిస్తున్నారు. ఆహారంలోనూ అనేక రకాలు ఉన్నాయి. డయాబెటిక్, లాస్ వెయిట్ వంటి ఆహారాన్ని ఎక్కువగా జాతి శునకాలకు ఇస్తుంటారు.




దేశంలో మూడు కోట్ల జాతి కుక్కలు

మనదేశంలోనూ జాతి కుక్కల సంఖ్య ఏటా పెరుగుతోంది. జాతీయ పశు గణాంకాల ప్రకారం 2004లో దేశంలో 70 లక్షలు కుక్కలు ఉండగా, ఆ సంఖ్య 2011లో కోటికి చేరింది. జాతి కుక్కల కేటగిరిలో ఈ సంఖ్య మూడు కోట్లు రికార్డులకెక్కింది. ఇక విజయవాడ విషయానికొస్తే ఆరు వేల జాతి కుక్కలు ఇక్కడ ఉన్నాయి. రెండు, మూడేళ్లతో పోల్చి చూస్తే 10 - 15 శాతం వరకు పెరిగిందని పశువైద్యాధికారులు చెబుతున్నారు. రాష్ట్ర విభజన తర్వాత జాతి కుక్కల పెంపకం బాగా పెరిగిందని అభిప్రాయపడుతున్నారు. రాబోయే రోజుల్లో ఇది మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. బెజవాడవాసులు ఎక్కువగా జర్మన్ షపర్డ్, పగ్, పమేరియన్ జాతుల పెంపకానికి ప్రాధాన్యం ఇస్తున్నారు.











పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ నేడు

గుణదల: రెండవ అదనపు జిల్లా కోర్టు నిర్వహించే సివిల్ జడ్జి పరీక్షలు ఆదివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయని, ఆ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ తెలిపారు. పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో సివిల్ జడ్జి పోస్టులకు పరీక్షలు జరగనున్నాయని చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవకతవకలు, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా పరీక్షలు జరిగేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రానికి 250మీటర్ల దూరంలో ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమిగూడి ఉండరాదన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు తెరవకూడదని, నిబంధనలు ఉల్లంఘించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎల్‌టీడీ పరీక్షా కేంద్రాల వద్ద ...

కృష్ణా జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎల్‌టీడీ వారు నిర్వహించే ఆన్‌లైన్ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ తెలిపారు. ఆన్‌లైన్ పరిక్ష ఆదివారం ఉదయం, మధ్యాహ్నం రెండు షిఫ్టులుగా జరుగుతుందని, ఇబ్రహీంపట్నం, నున్న, పటమట పోలీస్ స్టేషన్ల పరిధిలోని మూడు కేంద్రాల్లో ఆన్‌లైన్ పరిక్ష జరగనుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు.



REAL ESTATE



☞ **కనిగిరి ప్రకాశం జిల్లా నందు కేవలం 6** లక్షలకే 22 సెంట్లు భూమి పట్టాదారు పుస్తకము 10 సం. మెయింటినెన్స్‌తో ఎర్రచందనం ద్వారా వచ్చే అదనపు ఆదాయం సంప్ర : **95812 70107**

AJB-392457

➾ **విజయవాడ :** అమరావతి AP CRDA అప్రూవ్డ్ 114 ఎ॥ల మెగా వెంచర్ రాజధాని హద్దుగా మంగళగిరి దగ్గరలో (114 ఎ॥ల లే అవుట్ మధ్యగా Kaza toll గేట్ నుండి సెక్రటేరియెట్‌కు 164 అ॥ల వెడల్పు గల సీడ్ క్యాపిటల్ రోడ్ కలదు). 183&1000 చ॥గ॥లలో ప్లాట్స్ & విల్లాస్ 50% LIC Loan సౌకర్యంతో అమ్మకం. ఫోన్ : 8309532223

AJG-400719

PLOTS FOR SALE

☞ **శ్రావణమాసం ఆఫర్: 10 గ్రా॥ గోల్డ్ + రిజిస్ట్రేషన్ ఫ్రీ** నున్నకి 5 కి.మీ. దూరంలో హైవేకి (150 మీటర్లు) దగ్గరలో ప్లాట్స్ కలవు. గజం 7200 విలువ చేసేవి 4300 మాత్రమే. **సెల్ : 97037 67152, 74167 74365**

AJB-392463

☞ **పటమట, నల్లూరివారివీధి Opp:** సరోజినిదేవి హాస్పటల్ 136 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్ర॥ **సెల్: 84649 63437.**

AJB-398701

☞ **విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు. చ.గ. 4,900/-, 8,200/- మీ సొంతం సంప్ర. **సెల్ : 95057 22843**

AJB-362

☞ **మచిలీపట్నం, గొడుగుపేట,** పసుమర్తివారి వీధిలో 480 గం. తూర్పు ఫేస్, స్థలం అమ్మకం. సంప్రదించండి. **సెల్ : 92478 42146**

AJB-392227

☞ **AP రాజధాని గ్రామాలలో బ్యాంక్ లోను సౌకర్యం** కలిగిన ఇళ్ళు, CRDA అప్రూవుల్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. కావలసినవారు సంప్ర : **శివ సెల్ : 99631 82879, 84648 58028**

AJB-385945

➾ **AP రాజధాని,** సీడ్ యాక్సెస్ రోడ్డుకి ఇరుప్రక్కల SRM, VIT యూనివర్శిటీలకు చేరువలో CRDA అప్రూవల్‌తో 114 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ "శ్రీ సిటి" లే-అవుట్‌లో లోన్ సౌకర్యంతో విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్‌కై సంప్ర॥ 09490450177

AJG-318

➾ **గన్నవరం సాయిదుర్గ** బృందావనం LP 16/2011 న 130చ.గ. E-2, W-2, N/W-1 మరియు West 200చ.గ. అమ్మకం. వెంచరు ఎంట్రన్స్‌లోనివి. ప్రక్కన కన్‌స్ట్రక్షన్స్ జరుగుచున్నది. 9030115905

AJG-400427

➾ **Amaravathi Outer** Ring Road near CRDA Approval Venture Open Plots Ready for sale @ 12.00 Lakhs. Registration Free. Contact : 9121526537, 9505116073

AJG-972

FLATS FOR SALE

☞ పెనమలూరు హైస్కూలు దగ్గర బస్టాఫ్‌ను ఆనుకొని 3 బెడ్‌రూమ్ ఫ్లాట్‌లు, సీలింగ్, కబోర్డ్స్‌తో 48 లక్షలు మాత్రమే. **సెల్: 79895 37498, 93912 95583.**

AJB-398576

☞ **పోరంకి – బందరురోడ్డుకు అతి దగ్గరలో** 3 బెడ్‌రూమ్ ఫ్లాట్స్ కబోర్ట్స్‌తో 1770, 1900, 2200 Sqft. లలో అమ్మకమునకు కలవు. సంప్ర॥ **సెల్: 92999 90923**

AJB-398575

తాదిగడప STBC వారి జెకేద్ కమ్యూనిటిలో గ్రూప్ హౌస్ నందు 2BHK & 3BHK ప్లాట్స్ అన్ని సౌకర్యాలతో గృహ ప్రవేశానికి సిద్ధంగా కలవు. 9849377033.

AJC-397062

HOUSE FOR SALE

☞ **కూచిపూడికి 2 కిలో మీటర్ల దూరంలో** పెడసనగల్లు గ్రామంలో 6 సెంట్ల స్థలంలో నిర్మించిన రేకులషెడ్ అమ్మకము. సంప్ర. సెల్ **: 94943 18961, 73372 33899**

AJB-385890

☞ **విజయవాడ, పటమట, రామలింగేశ్వరనగర్,** ఈనాడు కాలని 3వ వార్డు 120 చ.గ. తూర్పు ఫేస్ GF, 1st ఫ్లోరు సింగిల్ బెడ్‌రూమ్ ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం. **సెల్ : 73373 79394**

AJB-392220

VEHICLE FOR SALE

☞ **Renault Selection, Vijayawada** **అరుణా మోటర్స్** Pvt. Ltd., Opp: NTR Health University. Certified pre-owned Cars for sale * Lodgy 85 PS RXZ 2015 * Lodgy 85PS RXE 2015 * Duster AWD 110PS 2015 * Duster 110PS RXZ 2012 * Duster 85 RXL 2012 * Kwid 0.8 ltr RXTO 2016 * Swift Dezire LDI 2009 * Ford Figo Titanium 2011 * Ford Ikon 1.4 TDI 2009 * Indica DLS 2008. Cell: **81435 88840, 77299 42333**

AJB-1283

పొలం అమ్మకం

➾ **అమరావతికి 2** కి.మీ.ల దగ్గరలో అమరావతి–గుంటూరు రోడ్‌లో మెయిన్‌రోడ్ ఫేసింగ్ 12 ఎకరముల పొలం అమ్మకానికి కలదు. సంప్ర॥ 9390097114

AJG-400673

LAND FOR SALE

★ 2 Acres Agriculture Land, Thotlavalluru Village & Mandal. 100 Mtrs from 30 ft. Road, 1/2 km from 80 ft Road, 25 km from Benz Circle Vja (New Capital) for Sale @ 65 Lakhs. Very Reasonable Price, Genuine Property & Excellent for Investment. Ph: 9490831232. No Mediaters.

AJV_394974

WANTED



☞ **Wanted Experienced Interested** Marketing Executives (Male/Female) for a Leading Construction Company. Contact: **Cell: 88 99 11 88 88**

AJB-398574

☞ **కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో** మార్కెటింగ్ చేయుటకు 'లేడి సేల్స్ మేనేజర్స్' కావలెను. Age: 18-35 yrs, (P/F టైం), మంచి జీతం, వాహన సదుపాయం కలదు. Espionage Technologies సంప్రదించండి. **సెల్ : 0866-6624959, 9246292679**

AJB-450

కావలెను

☞ **Computer Operator Jobs for Freshers** / Females, Free Training Direct Placement Q : Inter / Degree / Diploma (Pass / Fail) **Contact : 98481 89218, 73866 08708**

AJB-392168

☞ **ఇంటర్నేషనల్ కంపెనీలో పార్ట్ / ఫుల్ టైమ్** వర్క్ చేస్తూ రాయాల్టి ఇన్‌కం సంపాదించుకునే అవకాశం. వ. 21+, Q: డిగ్రీ +, రిటైర్డ్ ఉద్యోగులు, గృహిణులు **సెల్: 79894 84669**

AJB-1208

జ్యోతిష్యాలయం



☞ **శ్రీసాయి జ్యోతిష్యాలయం. జ్యోతిష్యం అంటే** కంప్యూటర్, పుస్తకాలు చూసి చెప్పేది కాదు. పుట్టుకతో వచ్చిన హస్త, నుదిటిరేఖలు (తలరాతలు) బట్టి చెప్పేది. జ్యోతిష్యం స్త్రీ, పురుష. **సెల్: 94416 59274**

AJB-392248

TO-LET



☞ **విజయవాడ బీసెంట్‌రోడ్డులో బందరురోడ్డు** నుండి 5వ బిల్డింగు, గుమ్మడి కమర్షియల్ కాంప్లెక్స్ మూడవ అంతస్థులో 3 గదులు (560 చ.అ.) అద్దెకు కలదు. **ఫోన్: 73304 86871** AJB-87

☞ **గొల్లపూడి NH-9 దగ్గరలో వేణుగోపాలస్వామి గుడి** ప్రక్కన న్యూ కన్‌స్ట్రక్షన్ 2BHK (2) 1BHK (1) అన్ని సౌకర్యములతో అద్దెకు కలదు. సంప్ర॥ **సెల్: 89780 50431, 94400 86291**

AJB-398502

TO-LET COMMERCIAL

☞ **2,500 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్ కబోర్డ్స్ సౌకర్యంతో** ఆఫీసులకు/హాస్పిటల్స్‌కు అద్దెకు కలదు. అడ్రస్: మొగల్‌రాజ్‌పురం, జమ్మిచెట్టు సెంటర్‌లోని బోయపాటి మాధవరావు వీధి. **సెల్: 98487 97111**

AJB-177

☞ **హనుమాన్‌పేట, గాంధీనగర్, NE కార్నర్** గ్రౌండ్ ఫ్లోర్ ఆఫీసులు, గోడౌన్లు, షాపులకు & గవర్నర్‌పేట గ్రౌండ్‌ఫ్లోర్ ఫుల్లీ ఫర్నీష్డ్ ఈస్ట్‌ఫేస్ అద్దెకు **సెల్: 98662 00491, 95151 14704**

AJB-102

విడిదిల్లు అద్దెకు

☞ **పటమట, దుర్గామహల్ ప్రక్కన రోడ్‌లో** నూతనంగా నిర్మించిన బిల్డింగ్, A/c, ఫర్నిచర్‌తో విడిదిల్లు, అన్ని రకముల శుభకార్యములకు అద్దెకు. సెల్ : **99633 00715**

AJB-385874

లీకేజీ సమస్యలా ?

☞ **సురక్షా వాటర్ ప్రూఫ్ సొల్యూషన్స్ 100%** గ్యారంటీ. శ్లాబ్ క్రాక్స్, వాల్ క్రాక్స్, బాత్ రూమ్స్, వాటర్ ట్యాంక్స్, బిల్డింగ్స్, అపార్ట్‌మెంట్లకు ఎటువంటి లీకేజి అయినా చేయబడును. **సెల్ : 99088 59392, 95814 13311**

AJB-375798

EDUCATION



TUITIONS

☞ **B.Tech Tuitions - All Branches** All Subjects - RAO's Engg Academy, Patamata, VJA-10. Contact : Cell : **90594 21329, 89781 01974**

AJB-385893

DRIVING SCHOOL

☞ **అమ్ములు స్కూటీ డ్రైవింగ్ స్కూల్ 2+4 వీలర్** నేర్పించబడును. Swift, Dezire A/C కార్లలో మీ ఇంటి వద్దనే డ్రైవింగ్ నేర్పబడును. సంప్ర॥ **సెల్: 9393937780, 9885365786**

AJB-392176

☞ **మీ సొంత కారు మీద మీ కుటుంబసభ్యుల** పర్యవేక్షణలో 10 రోజులలో పూర్తి ఫండమెంటల్స్‌తో పూర్తి డ్రైవింగ్ నేర్పబడును. **B.R. ఫండిట్ R.R.** డ్రైవింగ్ స్కూల్ సంప్ర : **94412 46637**

AJB-444

వాస్తు

☞ **RK వాస్తు విద్వాన్, వాస్తులో మంచి అనుభవం** మీ గృహ, స్థల, వ్యాపార, ఆఫీసులు, ఫ్యాక్టరీ, వాణిజ్య సంస్థలు వాస్తు లోపం వల్లన కలిగే కష్ట నష్టాలు వాటి పరిష్కారం కొరకు సంప్ర : **89905 74488**

AJB-392242

REPAIRS



☞ **ఫ్రిజ్‌లు, A/C లు అన్ని కంపెనీలవి సీనియర్** టెక్నీషియన్స్‌తో గ్యారంటీగా (మీ ఇంటి వద్దనే) రిపేర్స్ చేయబడును. పాత A/C లు కొనబడును. అమ్మబడును. Cool India Engineers, రాయుడు గారి కాంప్లెక్స్, చర్చిరోడ్, గన్నవరం. **సెల్: 98851 88416, 83318 83416**

AJB-225

☞ **LED, LCD, ఫ్రిజ్జులు, AC లు అన్ని కంపెనీలు** సీనియర్ టెక్నీషియన్లతో మీ ఇంటి వద్దనే సర్వీస్ చేయబడును. స్పెషలిస్ట్ : LED, LCD లు. సోని ఎలక్ట్రానిక్స్. **సెల్ : 74163 46036**

AJB-392250

PACKERS & MOVERS



☞ **మీరు ఇల్లు మారాలంటే అమ్ములు ప్యాకర్స్ &** మూవర్స్. ప్యాకింగ్ / లోడింగ్ / అన్ లోడింగ్ ట్రాన్స్ పోర్టేషన్ ఏ ప్రాంతానికైనా సరే. సంప్ర॥ **సెల్: 96662 49249, 90520 16555**

AJB-392175

సోఫా రిపేరా ?

☞ **అన్ని రకాల సోఫాలు, కంప్యూటర్ చైర్స్ గ్యారంటీతో** రిపేరు చేయబడును. ఆర్డర్‌పై కొత్త సోఫాలు తయారు చేయబడును. కృపాజ్యోతి సోఫావర్క్స్, పటమట, రామాలయం వీధి, విజయవాడ. **సెల్ : 90308 55559**

AJB-398557

BUSINESS OFFER

➾ **గణేష్ నాగ కుటీర పరిశ్రమ:** 23వేల పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయు మిషన్‌లు కలవు. ముడి సరుకు మేమే ఇస్తాము తయారు అయినవి మేము కొంటాం. గుంటూరు. అగ్రిమెంట్ కలదు. 9505688898

AJG-400316

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

– మేనేజర్



సూక్తి

మనిషి ఔన్నత్యానికి కొలబద్ద మేధస్సు కాదు హృదయం

- మదర్ థెరిసా

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంన ▸ ....
2. రకొత ▸ ....
3. రంశిబి ▸ ....
4. కివాలి ▸ ....

టంగ్ ట్విస్టర్స్

1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Two tiny tigers take two taxis to town.

ఔనా!

ఆస్ట్రేలియాలో 10 వేల బీచ్‌లు ఉన్నాయి. రోజుకో బీచ్‌ను సందర్శించినా 27 ఏళ్లు పడుతుంది.





ఎవరైనా పిల్లలు బాగా హుషారుగా ఉంటే అబ్బో ఈ అబ్బాయికి తెలివి అంతా ఇంతా కాదు అని అంటుంటారు. మరి నిజంగా తెలివిని పరీక్షలించాలంటే? ఓ వ్యక్తిని మేధావిగా గుర్తించాలంటే? అవి తెలుసుకోవడానికే ఓ పరీక్ష ఉంది.. అదే - 'ఐక్యూ(Intelligence Quotient) టెస్ట్. మహామహులే ఆ పరీక్షలో నెగ్గాలంటే తలలు పట్టుకుంటారు. అలాంటిది తెలివితేటల్లో ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌ల స్థాయిని దాటేశాడు ఓ తెలుగు కుర్రాడు. అతడే బండి యశ్వంత్.

ఐక్యూ 162.. భాషలు 5

తెలివితేటలకు తూకం వేయాలంటే.. 'ఐక్యూ'(ఇంటెలిజెన్స్ కోషంట్) పరీక్షలో సత్తా చాటాల్సిందే. అందులో నెగ్గితే.. ప్రపంచ మేధావుల జాబితాలో ఒకరిగా పేరు పొందొచ్చు. బ్రిటన్‌లో ఈమధ్యే జరిగిన ఐక్యూ టెస్ట్‌లో మన తెలుగు అబ్బాయి మెరిశాడు. పన్నెండేళ్ల 'బండి యశ్వంత్' 162 మార్కులు గానూ, 162 సాధించి(ఐక్యూ పరీక్షలో అత్యధిక మార్కులు) ఔరా అనిపించాడు. వృత్తిరీత్యా యశ్వంత్ కుటుంబం లండన్‌లోని 'రీడింగ్'లో నివాసముంటుంది. యశ్వంత్ తండ్రి కృష్ణమోహన్, తల్లి మాధవి లత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా చేస్తున్నారు. కృష్ణమోహన్ స్వస్థలం తెనాలి(గుంటూర్)లోని కొలకలూరు కావడం విశేషం.



బ్రిటన్‌లో ఉన్న 'మెన్సా' క్లబ్ ఐక్యూను పరీక్షించడంలో ఎంతో ప్రఖ్యాతి చెందింది. ప్రపంచంలోనే అతి పురాతనమైన ఐక్యూ క్లబ్ ఇదే కావడం విశేషం. 1964లో రోలాండ్ బెరిల్, డాక్టర్ లాన్స్‌వేర్ కలిసి దీన్ని ప్రారంభించారు.

Mensa
The High IQ Society

'నేను ఈ విజయాన్ని నమ్మలేకపోతున్నాను. ఎంతో ఆనందంగా ఉంది. నాకు పజిళ్లు పూర్తి చేయడమంటే భలే సరదా. రూబిక్ క్యూబ్ సాల్వ్ చేసేదాకా పట్టు వదలను. త్వరలోనే ముంబైలో జరిగే 'ప్రపంచ రూబిక్ క్యూబ్ టోర్నమెంట్'లో పాల్గొనబోతున్నాను. నాకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులంటే చాలా ఇష్టం. భవిష్యత్తులో మంచి వ్యాపారవేత్తను కావాలని అనుకుంటున్నాను. కాల్పనిక కథలు చదువుతుంటాను. కొత్త టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాను. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాను. క్రికెట్ నా ఫేవరేట్ గేమ్. జర్మనీ, ఫ్రెంచి, స్పానిష్ భాషల్లో కూడా మాట్లాడగలను. ప్రస్తుతం లాటిన్, రష్యన్ భాషలను నేర్చుకుంటున్నాను. 'ఆస్ట్రానమీ క్లబ్'లో నేను ఓ మెంబర్‌ని కూడా. నాకు ఇష్టమైన పనిని, మనసు పెట్టి చేస్తాను'.

- యశ్వంత్

ఐక్యూ టెస్ట్ పరీక్ష ఎలా ఉంటుందంటే..

- ❖ ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒకటి 'కెటెల్ 3బీ పేపర్'. రెండోది 'కల్చర్ ఫెయిర్ స్కేల్'. ఈ రెండూ కలిపి రెండున్నర గంటల పరీక్ష ఇది. మొదటి పేపర్లో 42 ప్రశ్నలుంటే, రెండో దాంట్లో 250 ప్రశ్నలు ఉంటాయి.
- ❖ ఇందులో కష్టమైన ఇంగ్లీష్ పదాలకు అర్థాలు, వ్యతిరేక పదాలతో పాటు, బంధుత్వ ప్రశ్నలు, చిక్కులెక్కలు, మెదడు స్థాయిని పరీక్షించే తార్కిక ప్రశ్నలుంటాయి.

నవ్వుల్ నవ్వుల్

ఇద్దరు మేధావుల మాటలు..



మిస్టర్ మేధావి లింగం : ఒరేయ్! నువ్వు గేదె మీద వెళ్తున్నావు కదా. నిన్ను పోలీసులు పట్టుకుంటారు.

మిస్టర్ మేధావి గంగ : ఎందుకురా?

మిస్టర్ మేధావి లింగం : నువ్వు హెల్మెట్ పెట్టుకోలేదు కదా!

మిస్టర్ మేధావి గంగ : ఒరేయ్ ఇది ఫోర్ వీలర్. అందుకే బెల్టు పెట్టుకున్నా చూడు.

మిస్టర్ మేధావి లింగం : !!!!!!!!

చెప్పగలరా?

ఉరిలో ఉన్నా
కానీ గురిలో లేను

మేడలో ఉన్నా
కానీ మేనులో లేను

రాతలో ఉన్నా
కానీ రాయిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో
చెప్పగలరా?



రంగులు వేయండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1.COLD 2.SOFT 3.RIDE 4.LIKE

జంతర్‌మంతర్ : 1. వినయం 2. కొరత 3. శిబిరం 4. వాకిలి


చెప్పగలరా? : ఉడత

జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. LCOD ▸ ....
2. STOF ▸ ....
3. DERI ▸ ....
4. KELI ▸ ....

దారి కనుక్కోండి



బొమ్మ గీయండి



కారణాలు చెప్పొద్దు



● ప్రజారోగ్యశాఖ పనితీరుపై కలెక్టర్ ఆగ్రహం ● డ్రెయిన్ నిర్మాణంలో ఇంత జాప్యమా! ● ఆగస్టు 26 డెడ్‌లైన్ ● రోజుకు కిలోమీటరు మేర పూర్తి చేయాలని ఆదేశాలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

'కారణాలు చెప్పొద్దు.. కాంట్రాక్టు ఇచ్చి నెలలు గడుస్తున్నాయి. నిండా తొమ్మిది కిలోమీటర్లు పూర్తి కాలేదు. ఆగస్టు 26 వరకు టైం ఇస్తున్నా.. అప్పటి నుంచి రోజుకు కిలోమీటరు చొప్పున డ్రెయిన్ నిర్మాణం పూర్తి కావాలి. ఇక నుంచైనా మార్పు రావాల్సిందే.' ప్రజారోగ్య శాఖ పనితీరుపై విసుగుచెందిన కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్దేశించిన కాల పరిమితికి తగ్గట్లుగా 447 కిలోమీటర్లు మేర డ్రెయిన్లు పూర్తవ్వాలని శుక్రవారం జరిగిన సమావేశంలో ఆదేశాలు జారీ చేశారు.



మధురానగర్‌లో జరుగుతున్న పనులు

విజయవాడలో స్ట్రామ్ వాటర్ డ్రెయినేజి పనులను ముమ్మరం చేసేందుకు కార్యాచరణను రూపొందిస్తున్నట్లు అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్‌కు వివరించారు. ఈ పనులను లార్సెన్ అండ్ టబ్రో సంస్థ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. 2019 ఆగస్టు నాటికి ప్రాజెక్టును పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నా సిబ్బంది కొరత కారణంగా పనులు ఎప్పటికపుడు ఆలస్యం అవుతున్నాయి. వివిధ దశల్లో ఉన్న స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ పనులు ఆలస్యమవుతున్న కారణాలను అధికారులు వివరించారు. 142 కిలోమీటర్ల మేజర్ డ్రెయిన్లు, 302 కిలోమీటర్ల మైనర్ డ్రెయిన్ల లక్ష్యానికిగానూ ప్రస్తుతం 8.7 కిలోమీటర్ల మేర మాత్రమే పూర్తవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.

తాజా పరిస్థితి

నగరంలో మేజర్ డ్రెయిన్లు 142 కిలోమీటర్లు, మైనర్ డ్రెయిన్లు 302 కిలోమీటర్ల పనులకుగానూ ఆగస్టు 17 నాటికి మేజర్ డ్రెయిన్ల నిడివి 132.88 మీటర్ల మేర తవ్వకాలు జరగ్గా, 36.37 మీటర్ల మేర పీసీసీ పనులు, 32.06 రాఫ్టింగ్ పనులు, 29.17 మీటర్ల మేరకు వాల్ పనులు జరిగాయి. మైనర్ డ్రెయిన్లు 88.91 మీటర్ల మేరకు పీసీసీ పనులు 72.10 మీటర్లు, 52.59 మీటర్లు రాఫ్టింగ్, 55.61 మీటర్ల వాల్ పనులు పూర్తయ్యాయి. 2017 ఆగస్టు చివరి నాటికి 5 కిలోమీటర్లు, సెప్టెంబర్ చివరి నాటికి 7 కిలోమీటర్లు, అక్టోబర్ ఆఖరుకల్లా 15 కిలో మీటర్లు, నవంబర్ చివరికి 18 కిలో మీటర్లు చొప్పున పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లుగా అధికారులు వెల్లడిస్తున్నారు.

ఏం జరగాలి?

ప్రతి ఇంటి మరుగుదొడ్లను అండర్ గ్రౌండ్ డ్రెయినేజికి కనెక్ట్ చేయడం, ప్రతి ఇంటిని కూడా యూజీడీకి అనుసంధానం చేయడం కోసం క్రమబద్ధీకరించడం, ఇంటి నుంచి, టాయ్‌లెట్ నుంచి వచ్చే వ్యర్థాలు నేరుగా స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ ద్వారా బయటకు పోవడానికి ఏర్పాట్లు, యూజీడీ పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించడం, మేజర్ రోడ్లుకు డిమార్కేషన్ చేయాలి. పనులకు అడ్డంకిగా ఉండే స్ట్రక్చర్లను తొలగించడం, సాలిడ్ వాటర్ డ్రెయినేజ్ ఎలైన్‌మెంట్‌కు అడ్డంకిగా ఉన్న చెట్లను తొలగించడానికి అనుమతులు తీసుకోవాలి.

ఎక్కడెక్కడ ఎలా?

ఈ ప్రాంతాల్లో తవ్విన కాలువల్లో డస్గ్‌తో క్యూరింగ్, షట్టరింగ్ పనులు పురోగతిలో ఉన్నాయి. కరెన్సీనగర్, మహానాడురోడ్డు, సుబ్బారావు కాలనీ, ఏపీఐఐసీ కాలనీ, మారుతి నగర్, ఆర్‌టీసీ కాలనీ, ఎ1 కన్వెన్షన్ సెంటర్, ఈనాడు కాలనీ, ఎస్ ఎన్ నగర్, రాణిగారితోట(బాలాజీనగర్),వై విఆర్ రోడ్డు, ఎఆర్ మిల్లు రోడ్డు, భవానీపురం వాటర్ ట్యాంక్ రోడ్డు, భారత్‌మాత రోడ్డు, రాజరాజేశ్వరిపేట, జి.వి.ఆర్. నగర్, ఎక్సెల్ ప్లాంట్ రోడ్లలో పనులు జరుగుతున్నాయి.

పనులు నిలిచిపోయిన ప్రాంతాలివే..

కార్మెల్‌నగర్, ఆర్‌పిఆర్ నియర్ కార్మెల్‌నగర్, షిర్డీసాయి నగర్, స్క్రూబ్రిడ్జి, ఎన్‌టీఆర్ సర్కిల్, వైవిఆర్ రోడ్డు (కల్వర్టు), తోటవారివీధి ప్రాంతాల్లో పనులు నిలిచాయి.

రైతుబజార్ ధరలు



(నిన్నటివి)

టమాటో 39-00, వంకాయ (గులాబీ) 26-00,వంకాయ(గుండ్రం) 22-00, బెండ కాయలు16-00, పచ్చిమిర్చి-సన్నం 20-00, కాకరకాయలు 10-00, బీర నాటు 12-00, క్యాబేజీ 19-00, క్యారెట్ 44-00, దొండకాయలు 22-00, బంగాళా దుంపలు 13-00/10-00, ఉల్లిపాయలు 21-00, గోరుచిక్కుళ్ళు 20-00, దోస 12-00, సొరపెద్ద/చిన్న 10-00/8-00, పొట్ల 10-00 /8-00, అరటి1కి 8-00/7-00, చిక్కుళ్లు నాటు 38-00, చిక్కుళ్లు హైబ్రిడ్ 22-00, చామదుంప 25-00, మునగ పెద్దది/ చిన్నది 6-00/5-00, ఆకుకూరలు 2-00, కంద కేజీ 24-00, బీట్‌రూట్ 22-00, కాప్సికం 47-00, కీర దోస 18-00, ఫ్రెంచ్ బీన్స్ 58-00, ఆ కాకర-120, పెండలం- 20, నిమ్మకాయలు డజను 14-00/12-00, బొప్పాయి 22-00, కొత్తిమీర కట్ట 10-00/5-00, పొదీన 3-00/ 7-00, ముల్లంగిదుంప (ఒకటికి)8-00

గరుడ, ఇంద్ర బస్సు రిజర్వేషన్



విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లు ఆర్టీసీ సర్వీసులు

సర్వీసు	సమయం	బస్సు	20	21	22	23
35105	ఉ.04.30	(మియాపూర్,గ)	36	40	47	43
3565	ఉ.05.30	(మియాపూర్,గ)	32	38	46	38
3567	ఉ.06.30	(మియాపూర్,గ+)	34	46	43	43
3581	ఉ.07.30	(బీహెచ్‌ఈఎల్,గ)	30	42	46	45
3657	ఉ.10.30	(మియాపూర్,గ)	30	44	47	43
3858	ఉ.11.30	(ఆర్‌జీఐఎ-గరుడ)	13	21	34	24
3559	మ.13.00	(ఏఎస్‌రావు,గ)	32	39	39	37
3571	మ.13.30	(బీహెచ్‌ఈఎల్)	15	43	46	47
35117	మ.14.15	(ఆర్‌జీఐఏ,గ)	20	38	39	39
3583	మ.14.30	(మియాపూర్,గ+)	20	47	46	47
3886	మ.15.00	(ఆర్‌జీఐఎపి,గ)	08	30	34	31
3573	మ.15.30	(మియాపూర్,గ+)	15	45	47	47
3585	సా.4.30	(మియాపూర్,గ)	25	46	47	44
35133	సా.5.00	(మియాపూర్,గ)	25	45	46	45
35135	సా.05.30	(మియాపూర్,గ)	39	47	44	47
35085	సా.06.30	(మియాపూర్,గ)	33	47	47	47
35189	రా.9.00	(ఆర్‌జీఐ,గ)	02	32	28	33
35155	రా.10.00	(మియాపూర్,గ)	13	20	22	22
35179	రా.10.00	(ఆర్‌జీఐ, ఏపీ,వె)	03	10	16	17
3938	రా.10.00	(మధురవాడ,గ)	33	32	38	32
9377	రా.11.15	(మియాపూర్,గ)	14	38	39	39
3575	రా.10.15	(మియాపూర్,ఏసీ)	18	46	47	37
3599	రా.10.45	(మియాపూర్,గ)	24	46	46	44
3633	రా.10.30	(మియాపూర్,గ+)	21	47	46	45
3579	రా.10.45	(ఏఎస్‌రావు, గ)	28	39	37	37
3838	రా.11.00	(మియాపూర్,గ+)	15	46	46	46
3569	రా.11.15	(మియాపూర్,గ)	02	36	37	39
3545	రా.11.30	(బీహెచ్‌ఈఎల్)	20	43	45	45
3872	సా.5.00	(బెంగళూర్, గ)	02	34	32	28
3874	సా.6.00	(బెంగళూర్, గ)	01	29	37	35
35115	రా.8.30	(వీజేఏ-సీఎస్‌ఐ,గ)	00	36	37	36
3918	రా.9.30	(వీజేఏ-సీఎస్‌ఐ, గ)	01	35	32	36
3876	రా.8.00	(కుప్పం, గ)	05	36	32	28
47140	రా.10.00	(తిరుపతి,ఏసీ)	39	46	46	44
47138	రా.10.30	(తిరుపతి,ఏసీ)	43	39	42	45
35103	రా.10.30	(విశాఖ, ఇంద్ర)	32	38	38	37
6058	రా.9.45	(కడప ఇంద్ర)	28	33	34	28
6727	రా.6.15	(విజయ-ఏటీపీ)	17	35	36	36

వివరాలకు ఫోన్ : 0866- 2523928లో సంప్రదించవచ్చు

సులభ్ సంస్థకు నిర్వహణ బాధ్యతలు

● మరుగుదొడ్ల ప్రారంభ కార్యక్రమంలో కమిషనర్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

పుష్కర ఘాట్ల పరిసర ప్రాంతాల్లోని మరుగుదొడ్లను సులభ సంస్థకు అప్పగించాలని వీఎంసీ అధికారులకు నగర కమిషనర్ జె.నివాస్ ఆదేశించారు. ఘాట్ల వద్దకు వచ్చే సందర్శకులు, వాకర్స్‌కు అందుబాటులో ఉండేలా ఆధునీకరించిన మరుగుదొడ్లను కమిషనర్ శనివారం ప్రారంభించారు. అనంతరం పున్నమిఘాట్ నుంచి భవానీ ఘాట్ వరకు నదీ పరివాహక ప్రదేశంలో నిరుపయోగంగా ఉన్న మూడు పుష్కర టాయిలెట్లలో సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక వాకర్ల అభ్యర్థన దృష్ట్యా రూ.1.5లక్షల అంచనాలతో అవసరమైన మరమ్మతులను నిర్వహించామన్నారు. అడిగిన వెంటనే టాయిలెట్లను మరమ్మతు చేయించి, అందుబాటులోకి తీసుకురావడం పట్ల కమిషనర్‌కు స్థానిక వాకర్లు, స్విమ్మర్లు కృతజ్ఞతలు తెలియజేశారు.



మనగణపతి డాట్‌కామ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

మనగణపతి డాట్‌కామ్ ప్రారంభం

పటమట: వినియకచవితిని పురస్కరించుకుని పర్యావరణాన్ని సంరక్షించాలన్న ఉద్దేశ్యంతో కొంత మంది యువకులు కలిసి రూపొందించిన మన గణపతి డాట్‌కామ్ వెబ్‌సైట్‌ను శనివారం అశోక్‌నగర్‌లోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మట్టితో చేసిన వినాయకులను పూజించిన తరువాత ఇంటి ఆవరణలో నిమజ్జనం చేసి 20 రోజుల తరువాత ఆ మట్టి నుంచి మొక్కలు వెలువడే విధంగా విత్తనాలు కూడా ఉంచేలా ఈ వెబ్‌సైట్‌ను రూపొందించారన్నారు. వెబ్‌సైట్‌ను రూపొందించిన సంగెపు శంకర రవిశంకర్, సంగెపు కృష్ణ, హరి, వి.హరి, ఎం. దుర్గారావు, జి. రవిలను అభినందించారు.

తులసి చైతన్యకు సీపీ అభినందనలు

గుణదల: అమెరికాలోని లాస్‌ఏంజిల్స్‌లో జరిగిన ప్రపంచ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని బంగారు పతకంతోపాటు ఆరు వెండి పతకాలు సాధించి రాష్ట్ర పోలీస్‌శాఖ గౌరవ ప్రతిష్టలు ఇనుమడింప చేసిన విజయవాడ హెడ్ కానిస్టేబుల్ మోతుకూరి తులసి చైతన్యను నగర పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ అభినందించారు. తులసి చైతన్య అభినందన కార్యక్రమం కమిషనరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం జరిగింది. స్విమ్మింగ్ విభాగంలో తులసి చైతన్య పతకాలు సాధించడం గర్వించదగిన విషయం అన్నారు. 200మీటర్ల ఇండివిడ్యువల్ మిడ్‌లో బంగారు పతకం, ఆరు వెండి పతకాలు సాధించారన్నారు. సిటీ స్పెషల్‌బ్రాంచ్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణారావు కుమారుడు తులసి చైతన్య 2012లో విజయవాడ పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా చేరారు. చైతన్య ఇదే స్ఫూర్తితో మరిన్ని పతకాలు సాధించాలని సీపీ కోరారు.



తులసి చైతన్యను అభినందిస్తున్న సీపీ సవాంగ్

ఘనస్వాగతం

ఎయిర్‌పోర్టు(గన్నవరం): అమెరికా లాస్ ఏంజిల్స్‌లో జరిగిన అంతర్జాతీయ స్విమ్మింగ్ పోటీల్లో విజయం సాధించిన హెడ్ కానిస్టేబుల్ కృష్ణ చైతన్యకు గన్నవరం ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం లభించింది. శనివారం ఆయన హైదరాబాద్ నుంచి ఇక్కడికి విచ్చేశారు. కృష్ణ చైతన్యకు విజయవాడ డీసీపీ బ్రహ్మానందరెడ్డి, స్పోర్ట్స్ డీఎస్పీ అరుణ్, ఎయిర్‌పోర్టు ఏసీపీలు రాజీవ్‌కుమార్, శ్రీనివాస్, పూలమాలలతో సత్కరించి స్వాగతం పలికారు.

పేద కుటుంబానికి ఇల్లు ప్రభుత్వ లక్ష్యం

మంత్రి పి.నారాయణ

చిట్టినగర్: రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఓ గూడు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. దానిలో భాగంగా 2019 చివరకు సుమారు 4లక్షల ఇళ్లు నిర్మించి పేదలకు ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. శనివారం మంత్రి నారాయణ, మేయర్ కోనేరు శ్రీధర్, నగర కమిషనర్ జె.నివాస్, ఇంజనీరింగ్ అధికారులతో కలసి జక్కంపూడి హౌసింగ్‌కాలనీలో పర్యటించారు. వాటర్ ట్యాంక్ సమీపంలో స్కూల్ పక్కన నిర్మాణ దశలోనే ఆగిపోయిన సుమారు 19 బ్లాక్‌ల వివరాలను తెలుసుకొని వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జక్కంపూడి వేమవరంలో 100 ఎకరాలలో 12వేల ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన పనులను సెప్టెంబర్ నెలఖారు నుంచి ప్రారంభించి 15 నెలల్లో పూర్తి చేసేలా టెండరు ఇచ్చామన్నారు. సుమారు రూ.3కోట్ల అంచనాలతో బ్లాక్ మధ్య ఫ్లోరింగ్ చేసి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఈఈ కోటేశ్వరరావు, హెల్త్ ఆఫీసర్ రాజు, డీఈ రంగారావు, ఏఈ రాజేష్, ఇంజనీరింగ్, శానిటరీ అధికారులు పాల్గొన్నారు.



కాలనీలోని స్కూల్ పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

26న ఉపరాష్ట్రపతిచే శంకుస్థాపన

జక్కంపూడి హౌసింగ్ కాలనీలో అసంపూర్ణంగా వదిలేసిన 640 ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పూర్తి చేస్తామని చెప్పిన మంత్రి నారాయణ రెండో విడత పట్టణ పేదల గృహాలకు ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడితో శంకుస్థాపన నిర్వహిస్తామన్నారు.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్ఘనిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్‌లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైళ్లలో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బుల్ ముజాహిదీన్'

కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బుల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్‌ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బుల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బుల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 27.56 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 25.17 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీఐఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ చైర్మన్.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ఓ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచార కర్తగా మిల్కాను నియమించింది.

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

చత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో చత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'

శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవాల్దార్ గిరిస్ గురుంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్లుం, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గార్వారా రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్‌కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రోయేషియాకు చెందిన రెండో సీడ్ డుర్‌కిన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకొన్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకొన్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్‌గా ఉన్న లక్ష్యసేన్‌కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్‌స్వీప్

శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది.



'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' శిఖర్ ధావన్‌కు, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు హర్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియాల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెవ్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకొన్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకొన్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్

కారప్పూస, బూందీ, మురుకులు, మిక్చర్ వంటి సంప్రదాయ చిరు ఆహార పదార్థాలు; ఆలు చిప్స్, ఫ్రెంచి ఫ్రైస్, కుర్‌కురే, ఫ్రెయూమ్స్ వంటి ఆధునిక టైంపాస్ స్నాక్స్ గురించి మనందరికీ తెలుసు. వీటిలో కొన్ని వంటనూనెలో ఫ్రై చేసినవి కాగా మరికొన్ని ఎక్స్‌ట్రూడెడ్ ఆహార పదార్థాలు. మధ్యాహ్న సమయంలో టీ తోపాటు స్నాక్స్‌గా/ టైంపాస్ స్నాక్స్‌గా వీటిని ఎక్కువగా తింటుంటారు. ఈ ఆహార పదార్థాలు రుచిగా ఉన్నప్పటికీ కొన్ని రకాల అనారోగ్యాలకు కారణమౌతున్నాయి. అందుకే వీటికి ప్రత్యామ్నాయంగా సహజమైన గింజలను లేదా నట్స్‌ను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పు, వేరుశనగ గింజలు, బఠాణీలు వంటివి మంచి బలవర్ధకమైన పోషకవిలువలు ఉన్న నట్స్/ గింజలుగా పరిగణించవచ్చు. వీటిలో తక్కువ కార్బొహైడ్రేట్స్, అధిక పీచు పదార్థం, అధిక కేలరీల శక్తితోపాటు అధికంగా అన్‌శాచురేటెడ్ కొవ్వు ఉంటాయి. అందుకే ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా పుష్టిగా ఉంచేందుకు తోడ్పడతాయి. వేరు శనగ గింజల్లో ఉండే మోనోశాచురేటెడ్ ఫాటీ యాసిడ్స్, రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి తోడ్పడుతున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. అంతేకాకుండా వీటిలో పుష్కలంగా ఖనిజాలు, విటమిన్లు ఉండటం వల్ల ప్రతిరోజూ పిడికెడు వేరుశనగ గింజలను తినడం ఆరోగ్యానికి మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. జీడిపప్పులో అధిక అన్‌శాచురేటెడ్ కొవ్వు, విటమిన్ ఇ, మెగ్నీషియం, జింక్ ఖనిజాలు అధికంగా ఉంటాయి. జీడిపప్పును తినడం వల్ల గుండె సంబంధ వ్యాధులు రాకుండా నివారించవచ్చని, మధుమేహాన్ని కూడా రానివ్వదని పరిశోధకులు తెలియజేస్తున్నారు. బఠానీల్లో ఎముకల వృద్ధికి తోడ్పడే విటమిన్ కె, మాంగనీస్ ఖనిజాలు అధికంగా ఉంటాయి.



రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్: ఇటీవల మనదేశంలో ప్యాక్‌డ్ ఫుడ్ వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రెడీ - టు - ఈట్ స్నాక్స్, నమ్‌కిన్స్ మార్కెట్ రూ.50,000 కోట్లకు పైగా ఉంది. 2014 - 19 కాలంలో సగటున ఏడాదికి 22 శాతం వృద్ధి ఉండవచ్చని పరిశ్రమ వర్గాల అంచనా. పల్లెలు, పట్టణాలు, నగరాల్లో మారుతున్న జీవన సరళి; నూతన ఉత్పత్తుల ఆవిష్కరణపై పెరుగుతున్న ఆసక్తి; పెరుగుతున్న రిటైలింగ్ ; ప్రభుత్వ ప్రోత్సాహకాల కల్పన వంటి కారణాల వల్ల రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్ రోజురోజుకీ వృద్ధి చెందుతోంది.

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్: పలు ఆరోగ్య అనుకూల లక్షణాలు ఉన్న అన్ని రకాల గింజలను కలిపి తినడం ద్వారా శరీరానికి మెరుగైన పలు పోషకాలు లభించడానికి అవకాశం ఉంటుంది. బఠాణీలు, జీడిపప్పు, వేరుశనగ వంటివాటిని నేరుగా తినడానికి వీలుగా ఉండేలా తయారుజేసి నిర్ణీత నిష్పత్తిలో వాటిని కలిపి ప్రత్యేకమైన ఒక ప్యాకెట్ ద్వారా అందివ్వడమే మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్ యూనిట్ పని.

అవసరమైన యంత్ర పరికరాలు: ● ట్రే డ్రయ్యర్ ● రోస్టర్ ● ఫ్రయ్యింగ్ పాన్ ● కోటింగ్ పాన్ ● ప్యాకింగ్ మిషన్ ● తూనిక యంత్రాలు తదితరాలు

ముడి పదార్థాలు: ● జీడిపప్పు ● వేరుశనగ గింజలు ● డ్రై బఠాణీలు ● వంట నూనె ● ఉప్పు ● మసాలా దినుసులు ● ప్లాస్టిక్ ప్యాకింగ్ ఫిల్మ్ ● అట్టపెట్టెలు

తయారీ విధానం: బఠాణీలను ముందుగా 8 గంటలపాటు నీటిలో నానబెట్టి తరవాత నీరు తీసివేసి రోస్టింగ్ చేయాలి. బఠాణీల పై పొర తీసివేయాలి. వేరు శనగ గింజలను కూడా రోస్టింగ్ చేసి పైపొట్టు తీసివేయాలి. నాణ్యమైన జీడిపప్పును కూడా రోస్టింగ్ చేయాలి. ఈ మూడింటిని నిర్ణీత నిష్పత్తిలో కలిపి ఉప్పు చేర్చి రెడీ టు ఈట్ స్నాక్స్‌గా ప్యాక్ చేయాలి. వీటికి కొంత పరిమాణంలో మసాలా దినుసుల పొడి కలిపి మసాలా నట్స్‌గా కూడా తయారుచేయవచ్చు. మార్కెటింగ్ అవసరాల మేరకు 35గ్రా, 100గ్రా, 250గ్రా, 500గ్రా, 1 కిలో పరిమాణాల్లో ప్యాకెట్లను రూపొందించుకోవచ్చు. ఎక్కువగా 35గ్రా, 50గ్రా ప్యాకెట్స్ వినియోగదారులకు అనుకూలంగా ఉంటాయి.

మార్కెటింగ్: వినియోగదారుల సౌలభ్యం మేరకు అన్ని రకాల రిటైల్ దుకాణాల్లో, సూపర్ మార్కెట్లలో రెడి టు ఈట్ స్నాక్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లలో, బార్ & రెస్టారెంట్లలో వీటికి డిమాండ్ అధికంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 250 కేజీలు(ఒక రోజు - ఒక షిఫ్ట్‌కు)

పరిశ్రమ వ్యయం: రూ.25 లక్షలు

What are the total marks scored...

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
(1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81

2. $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
(1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
(5) None of these

3. $\left\{(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right\}\div\left\{(14)^2\times(529)^{\frac{1}{2}}\right\}=?$
(1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50

4. $-676.76+1237+897.34-?=1294.25$
(1) 168.2 (2) 164.2 (3) 154.2 (4) 164.8
(5) None of these

5. $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}=?$
(1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction (6-10): Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student→ Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Marketing (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Priti	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Priti in all the six subjects together?
(1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these

7. What is the average marks scored in Reasoning by all the students?
(1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these

8. Marks scored by Kumkum in Computer is **approximately** what percentage of marks scored by Alka in English?
(1) 42% (2) 41% (3) 40% (4) 39%
(5) None of these

9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?
(1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these

10. What is the aggregate **approx** percentage of Poonam considering all the six subjects?
(1) 47% (2) 54% (3) 57% (4) 50%
(5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
(1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33

12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
(1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5

13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
(1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25

14. 19 35 89 217 ? 899
(1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467

15. 19 29 47 77 125 ?
(1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 225

16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
(1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these

17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
(1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
(4) 66 cm/s (5) 44 cm/s

18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
(1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
$\Rightarrow \frac{66\times\sqrt{?}}{78}=11$
$\Rightarrow \sqrt{?}=\frac{78\times11}{66}=13$
$\therefore\ ?=169$

2. (1) $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
$=\frac{9}{2}+\left(1\times\frac{9}{26}\right)-\frac{40}{13}$
$=\frac{9}{2}+\frac{9}{26}-\frac{40}{13}$
$=\frac{117+9-80}{26}$
$=\frac{46}{26}=\frac{23}{13}$

3. (2) $\left[(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]$
$=(21\times207\times7)\div(196\times23)$
$=\frac{21\times207\times7}{196\times23}=6.75$

4. (5) $-676.76+1237+897.34-?=1294.25$
$\Rightarrow 1457.58-?=1294.25$
$\Rightarrow ?=1457.58-1294.25$
$=163.33$

5. (4) $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$
$=\frac{(110+64+16)^2}{100}+375+544$
$=\frac{36100}{100}+919$
$=919+361=1280$

(6-10) :

6. (3) Required total
$=150\times\frac{70}{100}+120\times\frac{50}{100}+50\times\frac{56}{100}+50\times\frac{58}{100}+100\times\frac{57}{100}+200\times\frac{54.5}{100}$
$=105+60+28+29+57+109$
$=388$

7. (4) Required average
$=\frac{50}{5\times100}\times(52+56+70+64+48)$
$=\frac{1}{10}\times290$
$=29$

8. (2) Required percentage (%)
$=\left[\frac{50\times\frac{54}{100}}{120\times\frac{55}{100}}\times100\right]\%$
$=\left(\frac{27}{66}\times100\right)\%$
$=40.90\%\approx41\%$

9. (5) Required difference
$=\left(50\times\frac{52}{100}+200\times\frac{57}{100}\right)-\left(50\times\frac{56}{100}+150\times\frac{48}{100}\right)$
$=(26+114)-(28+72)$
$=140-100=40$

10. (4) Total marks obtained by Poonam
$=150\times\frac{56}{100}+120\times\frac{40}{100}+50\times\frac{48}{100}+50\times\frac{46}{100}+100\times\frac{53}{100}+200\times\frac{52.5}{100}$
$=84+48+24+23+53+105$
$=337$
$\therefore$ Required % $=\left(\frac{337}{670}\times100\right)\%$
$=50.29\%$
$\approx50\%$

(11-15) :

11. (2) The number series is as follows
$3\times2+5=11$
$11\times3-6=$ **27**
$27\times4+7=115$
$115\times5-8=567$
$567\times6+9=3411$

12. (4) The number series is as follows:
$326.34375\div1.5+1.5=219.0625$
$219.0625\div2.5+2.5=90.125$
$90.125\div3.5+3.5=29.25$
$29.25\div4.5+4.5=11$
$11\div5.5+5.5=$ **7.5**

13. (4) The number series is as follows
$5\times4+3=23$
$7\times3+3=24$
$9\times2+3=$ **21**
$11\times1+3=14$


14. (5) The number series is as follows :
$19+2\times2^3=35$
$35+2\times3^3=89$
$89+2\times4^3=217$
$217+2\times5^3=$ **467**
$467+2\times6^3=899$

15. (3) The number series is as follows:
19 29 47 77 125 **200**
+10 +18 +30 +48 +75
+8 +12 +18 +27
×1.5 ×1.5 ×1.5

16. (1) Let the no. of filler pipe = x
$\therefore$ No. of empty pipe = $8-x$
ATQ, $\frac{8-x}{6}-\frac{x}{8}=\frac{1}{6}$
$\Rightarrow \frac{4(8-x)-3x}{24}=\frac{1}{6}$
$\Rightarrow 32-4x-3x=4$
$\Rightarrow 7x=28$
$\Rightarrow x=4$

17. (4) Let the speed of smaller wheel = x c.m/s
In 10 sec, it will cover $10x$ cm.
$\therefore$ Distance covered by the smaller wheel in one revolution
$=2\times\frac{22}{7}\times3.5=22$ cm
$\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec
$=\frac{10x}{22}=\frac{5x}{11}$ .... (i)
Distance covered by bigger wheel in 10 sec = $(1980-10x)$ cm
$\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec = $\frac{1980-10x}{44}$ ....(ii)
ATQ,
$\frac{5x}{11}=\frac{1980-10x}{44}$
$\Rightarrow 20x+10x=1980$
$\Rightarrow 30x=1980$
$\Rightarrow x=\frac{1980}{30}=66$ cm/sec.

18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 27
హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ ఖాళీలు: 20
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్‌డి/ హెచ్‌ఆర్‌ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ ఖాళీలు: 5
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ ఖాళీలు: 2
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)
ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్/ రోల్ నెం వచ్చిన తరవాతనే ఓఎన్‌జిసికి అప్లయ్ చేసుకోవాలి
యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
యుజిసి నెట్ 2017 : నవంబరు 5
యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in
ఓఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి
ఓఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
ఓఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో
వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్‌ఎఫ్‌ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్‌ఎఫ్‌ఎల్)- **మేనేజ్ మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 36**
విభాగాలవారీ ఖాళీలు: హెచ్‌ఆర్ 12, మార్కెటింగ్ 24
వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు
అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబిఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబిఏ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న
పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు
దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్/ దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.nationalfertilizers.com

అడ్మిషన్స్

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్ మెంటల్ లా/ ఇంట లెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్)
అర్హత: డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in

పరిశ్రమల స్థాపనకు దరఖాస్తుల ఆహ్వానం

30 వరకు గడువు

లబ్బీపేట : వస్తువుల తయారీ పరిశ్రమలు, సర్వీసింగ్ పరిశ్రమలు స్థాపించబోయే ఔత్సాహికులు దరఖాస్తు చేసుకోవలసిందిగా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎ.సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని జిల్లా పరిశ్రమల కేంద్రం, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్, భారీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ద్వారా పరిశ్రమలు స్థాపించాలనుకునే వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. వస్తువుల తయారీ పరిశ్రమకు రూ.25 లక్షలు, సర్వీసింగ్ పరిశ్రమలకు పది లక్షల వరకు రుణం పొందుటకు అర్హులని తెలిపారు. ఆసక్తిగల వారు తమ దరఖాస్తులను ఈ నెల 30వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలని తెలిపారు. దరఖాస్తులను www.kviconline.gov.in ద్వారా విద్యా అర్హత, ఫొటో, ఆధార్, కుల ధ్రువీకరణ పత్రం ప్రాజెక్టు రిపోర్ట్, గ్రామ పరిధిలో ఉన్నావారు జనన ధ్రువీకరణ, రుణం పొందువారు బ్యాంక్ వివరాలు దరఖాస్తులో పొందుపరచాలని తెలిపారు. పట్టణ, గ్రామ పరిధిలో ఉన్న వారు జిల్లా పరిశ్రమల కేంద్రం వారికి, గ్రామ పరిధిలో వారు ఖాదీవిలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (కేవీఐసీ), ఖాదివిలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ (కేవీఐబీ) వారికి దరఖాస్తు చేసుకోవచ్చునని తెలియజేశారు. ఇతర వివరాలకు కేవీఐసీ 98497 12900, కేవీఐబీ 94408 14620, డీఐసీ 88850 94095 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

రోడ్డు భద్రతపై సర్వే

- ఇంజనీరింగ్ విద్యార్థులతో సెప్టెంబరు నెలాఖరు వరకు
- రోడ్లు సక్రమంగా ఉన్నాయా ..
- ప్రమాదాలకు గల కారణాలు ఇతర అంశాల పరిశీలన

రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించడంతో పాటు గాయపడిన వారికి సకాలంలో మెరుగైన వైద్య సేవలందించడానికి రోడ్డు భద్రతపై రవాణా శాఖ సర్వే చేస్తోంది. ఇది ఈ నెల 15 వ తేదీన ప్రారంభమైంది. సెప్టెంబరు నెలాఖరు వరకు కొనసాగుతుంది. సర్వేలో ఇండియన్ రోడ్డు కాంగ్రెస్ నిబంధనలను ప్రామాణికంగా తీసుకుంటున్నారు. జాతీయ రహదారుల డిజైన్, భద్రత, వైద్యం తదితర అంశాలను సమగ్రంగా పరిశీలిస్తారు. మూడు కళాశాలలకు చెందిన సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఆరు వారాలు చేయనున్న ఈ సర్వేలో రవాణా, పోలీస్, ఎన్‌హెచ్ఏఐ అధికారులు భాగస్వామ్యులవుతారు. సర్వే అంశాలను, తీసుకోవాల్సిన చర్యలు ప్రభుత్వానికి నివేదిస్తారు.

కంచికచర్ల : జాతీయ రహదారులను నాలుగు లైన్లు, ఆరు లైన్లుగా అభివృద్ధి చేసినా ప్రమాదాల సంఖ్య మాత్రం తరగటం లేదు. స్పీడ్ గన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్, హైవే పెట్రోలింగ్ వాహనాలు, అడుగడుగున తనిఖీలు ఇలా రోజుకొక సరికొత్త ప్రయోగం చేసినప్పటికీ ఆశించిన ఫలితాలు రావటం లేదు. ఈ నేపథ్యంలో రోడ్డు భద్రతపై సమగ్ర సర్వే చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఇండియన్ రోడ్డు కాంగ్రెస్ నిబంధనలకనుగుణంగా రోడ్లు ఉన్నాయా అన్న అంశాలను క్షుణ్ణంగా పరిశీలించనున్నారు.

● 144 కిలో మీటర్ల సర్వే

జిల్లా మీదుగా 65వ నెంబర్ జాతీయ రహదారి, 16వ నెంబర్ జాతీయ రహదారి వెళుతున్నాయి. విస్తరణ పనులు జరుగుతున్నందున విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు సర్వే నుంచి మినహాయించారు. 65వ నెంబర్ జాతీయ రహదారిపై జిల్లా, రాష్ట్ర సరిహద్దుగా ఉన్న గరికపాడు నుంచి విజయవాడ వరకు 97 కిలోమీటర్లు, 16వ నెంబర్ జాతీయ రహదారిపై హనుమాన్‌జంక్షన్ నుంచి విజయవాడ వారధి వరకు 47 కిలోమీటర్లు, వెరశి 144 కిలోమీటర్లు సర్వే చేయనున్నారు. . జాతీయ రహదారుల సమీపంలో ఎన్ని ఆసుపత్రులు, పీహెచ్‌సీలు అందుబాటులో ఉన్నాయి. వాటిలో లభ్యమవుతున్న వైద్యసేవలు గురించి పరిశీలన చేస్తారు. ముఖ్యంగా గాయపడిన వారిని తక్షణమే ఆసుపత్రులకు తరలించేందుకు ఎన్ని ప్రభుత్వ అంబులెన్సులు, ప్రైవేట్ అంబులెన్సులు ఉన్నది లెక్కిస్తారు.

సర్వే విధానం ఇలా ..

సర్వే చేయడానికి పరిటాల అమ్రిత సాయి, కేఎల్ యూనివర్శిటీ, వీఆర్ సిద్దార్థ కళాశాలలు ముందుకు వచ్చాయి. 20 కిలోమీటర్లకు ఒక టీమ్ వంతున మొత్తం ఆరు టీమ్‌లు ఏర్పాటు చేశారు. ఒక్కో టీమ్‌లో పది నుంచి 20 మంది వరకు ఉన్నారు. సెప్టెంబరు నెలాఖరులోగా సర్వే పూర్తి చేయాలన్నది లక్ష్యం. వీలైనంత త్వరగా సర్వే పూర్తి చేయాలన్న పట్టుదలతో అధికారులు, విద్యార్థులు పనిచేస్తున్నారు. సర్వే ప్రధానంగా రెండు అంశాలపై ఉంటుంది. ఒకటి ప్రమాదాలు జరగటానికి కారణాలు. రెండోది సకాలంలో వైద్య సేవలు అందుతున్నాయా లేదా? అంశాలపై జరుగుతోంది.



సర్వే గురించి విద్యార్థులకు వివరిస్తున్న రవాణా శాఖాధికారులు (పాతచిత్రం)

● ప్రమాదాలకు కారణాలేమిటి?

రోడ్డు డిజైన్‌లో లోపాలున్నట్టుగా ఇటీవల ఎక్కువగా విమర్శలు వస్తున్నాయి. ఫిబ్రవరి నెలాఖరున దివాకర్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో పది మంది మృతి చెందిన సంగతి విధితమే. డ్రైవర్ కునుకు తీయటం వల్ల వేగంగా వెళుతున్న బస్సు అదుపు తప్పి కల్వర్టులో పడిపోయిందని రవాణాశాఖాధికారులు చెపుతున్నా, రోడ్డు డిజైన్ లోపం కూడా ఒక కారణమన్న ఆరోపణలు వచ్చాయి. ప్రమాదాలకు కారణాలేమిటన్న దానికి సంబంధించి ఇండియన్ రోడ్డు కాంగ్రెస్ నిబంధనలకనుగుణంగా రోడ్లు ఉన్నాయా లేదా, ఒకవేళ డిజైన్‌లో, లేదా నిర్మాణంలో లోపాలున్నాయా అన్నది పరిశీలిస్తారు. రోడ్డు సమీపంలో గల గ్రామాలకు వెళ్లేందుకు మార్గాలు, సర్వీస్ రోడ్లు, క్రాసింగులు, అండర్ పాస్‌లపై సమగ్ర పరిశీలన చేస్తారు. ఏ వాహనాలు ఎక్కువగా వెళుతున్నాయి అనేది తెలుసుకునేందుకు టోల్‌గేట్ల వద్ద పరిశీలన చేస్తారు.

సమగ్ర సర్వే

రోడ్డు భద్రతపై సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు చేస్తున్న ఈ సర్వే సమగ్రంగా ఉంటుంది. సెప్టెంబర్ నెలాఖరుకు సర్వే పూర్తి చేయాలన్నది లక్ష్యం కాగా, ఒకటి రెండు వారాలు ముందుగానే సర్వే పూర్తి కావచ్చు. ప్రమాదాలు జరగకుండా చూడాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అందుకు అనుగుణంగా సర్వే నివేదిక రాగానే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది.

మీరా ప్రసాద్ (డీటీసీ)

పల్లె పిలుస్తోంది

పల్లె ప్రజల కష్టసుఖాలు తెలుసుకోడానికి అధికారులు పల్లెనిద్ర చేయాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశం జిల్లాలో సక్రమంగా అమలు జరిగితే గ్రామాల్లో కొన్ని సమస్యలకైనా పరిష్కారం దొరుకుతుంది. రాజకీయ విభేదాలు వీడి అందరూ గ్రామాలకు వచ్చిన అధికారులకు సమస్యలు చెప్పుకుంటే ఇబ్బందులు పరిష్కారమయ్యే అవకాశం వుంది.

- పల్లె నిద్రతో కొన్ని సమస్యలకైనా పరిష్కారం
- రాజకీయ విభేదాలు విడనాడాలి
- పంచాయతీలను పటిష్ట పరచాలి
- ఇవి చేస్తే లక్ష్యం చేరుకోవచ్చు

ఆంధ్రజ్యోతి - మచిలీపట్నం

పల్లెనిద్ర చేయాల్సిందిగా ప్రభుత్వం ఇచ్చిన పిలుపునకు కలెక్టర్ లక్ష్మీకాంతం వెంటనే స్పందించారు. ప్రప్రథమంగా ఆయన బందరు మండలం చిన్నాపురంలో ఈనెల 10న పల్లె నిద్ర నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ తరువాత కలెక్టర్ బాటలో మండల ప్రత్యేకాధికారులంతా పల్లెబాట చేపట్టారు. జిల్లాలో ఒక్కొక్క మండలానికి ఒక్కో జిల్లా అధికారి ప్రత్యేకాధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయా అధికారులంతా తమతమ మండల అధికారులతో పల్లె నిద్ర ప్రారంభించారు. ఫలితంగా గ్రామ సమస్యలు తెలుసుకోవడానికి అధికారులకు అవకాశం దొరికింది. ఈ తరహా పల్లె నిద్రలు గతంలో జిల్లాలో జరిగాయి. 2011లో అప్పటి కలెక్టర్ పీయూష్‌కుమార్ పల్లె నిద్ర నిర్వహించారు. అప్పుడు కలెక్టర్ మాత్రమే పల్లె నిద్ర నిర్వహించారు. ఇప్పుడు కలెక్టర్‌తో పాటు మండల ప్రత్యేకాధికారులంతా పల్లెబాట పట్టడంతో సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కలెక్టర్ లక్ష్మీకాంతం పల్లెనిద్ర చేసిన చిన్నాపురం గ్రామం ఇందుకు నిదర్శనంగా కనిపిస్తోంది. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలి. తూతూ మంత్రంగా చేస్తే ప్రభుత్వ లక్ష్యం నెరవేరే అవకాశం ఉండదు.

పంచాయతీలను పటిష్టం చేయాలి

అభివృద్ధి పనులు చేయడానికి పంచాయతీలను పటిష్టం చేయాలి. సుపరిపాలనకు ఇది ఎంతగానో దోహదపడుతుంది. ప్రతి పంచాయతీ పరిధిలో దాదాపు 50 మంది ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ సభ్యులు పనిచేస్తారు. పాలక వర్గాలు కాకుండా గ్రామ కార్యదర్శులు, రెవెన్యూశాఖ పరంగా ఒక వీఆర్వో, వీఆర్ఏ పని చేస్తారు. ఆరోగ్యశాఖకు సంబంధించి ఏఎన్ఎం, ఆశావర్కర్ ఉంటారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్యను బట్టి ఎనిమిది మంది వరకు టీచర్లు పనిచేసే అవకాశం ఉంది. నీటి సరఫరా కోసం ఓ ఉద్యోగి, మరో వాటర్‌మన్ ఉంటారు. విద్యుత్‌శాఖలో లైన్‌మన్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది విధులు నిర్వహిస్తారు. అలాగే వ్యవసాయశాఖ నుంచి ఏఈవో, ఐసీడీఎస్ నుంచి అంగన్‌వాడీ టీచర్, వర్కర్, ఐకేపీ సిబ్బంది, రేషన్ షాపు డీలరు, విద్యా వలంటీర్, మధ్యాహ్న భోజన ఏజెన్సీలు దాదాపు అన్ని గ్రామాల్లో ఉన్నాయి. వీరంతా గ్రామ పంచాయతీ ఆధీనంలో పనిచేయాల్సి ఉంది. ఇది ఎన్ని గ్రామాల్లో అమలు జరుగుతుంది. అసలు ఇంత మంది సిబ్బంది ఉన్నారనే విషయం ఎన్ని గ్రామాలకు తెలుసు. ఏఏ గ్రామాలలో సిటిజన్ పట్టికలు పెడుతున్నారు. అసలు వీటన్నింటిని పర్యవేక్షించే నాథుడున్నాడా. ఈ అంశాలన్నింటిపై పల్లెనిద్రలో చర్చ జరగాల్సి ఉంది. దీనివల్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు సంబంధిత సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించడానికి తద్వారా సుపరిపాలనకు ఆస్కారం ఏర్పడుతుంది.



పెదపారుపూడిలో పల్లెనిద్రకు వచ్చిన అధికారులకు సమస్యలు విన్నవిస్తున్న గ్రామస్తులు (పాతచిత్రం)

సమస్యలతో స్వాగతం

జిల్లాలో 970 గ్రామ పంచాయతీలున్నాయి. వాటిలో 800 మైనర్ పంచాయతీల పరిస్థితి దయనీయంగా ఉంది. వెలగని వీధి లైట్లు.. అడిగినా పట్టించుకోని అధికారులు కనిపిస్తున్నారు. డ్రెయినేజీ వ్యవస్థ ఏ పంచాయతీలోనూ సక్రమంగా లేకపోవడంతో ముంపు బెడద తప్పడం లేదు. తాగునీటి కష్టాలు తప్పడం లేదు. రోడ్ల పరిస్థితి కొంతమెరుగ్గా ఉన్నా అంతర్గత రోడ్లు అస్తవ్యస్తంగానే ఉన్నాయి. వీటితో పాటు పలు గ్రామాల్లో ప్రైవేటు చెరువుల నిర్వహణా లోపంతో చెత్తా చెదారంతో నిండిపోయి అపరిశుభ్రతకు నిలయాలుగా మారుతున్నాయి. వీటిపై దృష్టి సారించాల్సిన కార్యదర్శులు అదనపు భారంతో ఆపసోపాలు పడుతున్నారు. ప్రతి గురువారం నిర్వహించే స్మార్టు గ్రామాల పర్యటన పరిమితంగా జరుగుతోంది. అక్రమ లే అవుట్లు పంచాయతీలకు తలనొప్పిగా తయారయ్యాయి. వీటికితోడు అనైఖ్యత, గ్రూపులు, ముఠాలు, రాజకీయ పరిణామాలు పల్లె సీమల్ని అభివృద్ధి చెందకుండా చేస్తున్నాయి. రాజకీయ విభేదాలను పక్కన పెట్టి తమ గ్రామాలకు వచ్చిన అధికారులకు సమస్యలు విన్నవించుకుని పరిష్కారానికి ఐక్యతతో అందరూ నడుం కడితే పల్లెనిద్ర లక్ష్యం నెరవేరుతుంది.

ఏదీ అసలు ?

- బాక్సింగ్ అసోసియేషన్‌లో రెండు వర్గాలు
- తమదంటే తమదని ప్రకటనలు

లబ్బీపేట స్పోర్ట్స్ : నవ్యాంధ్ర రాజధానిలో క్రీడలపై పట్టుకోసం కొన్ని క్రీడా సంఘాలు పోటీపడుతున్నాయి. ఒలంపిక్ అసోసియేషన్‌లో రెండు వర్గాలు తమదే అసలైన అసోసియేషన్ అంటూ వీధి కెక్కాయి. ఆ వివాదం ఒక కొలిక్కి రాకమునుపే బాక్సింగ్ అసోసియేషన్‌లో కూడా రెండు వర్గాలు తమ అసోసియేషనే నిజమైనదని గురువారం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వేదికగా ఒక అసోసియేషన్, గాంధీనగర్ రైల్వే స్టేడియం వేదికగా మరో అసోసియేషన్‌లు విలేకరుల సమావేశం పెట్టి మరీ ప్రకటించుకున్నాయి. రెండు వర్గాల వారు బాక్సింగ్ అసోసియేషన్ టోర్నమెంట్‌లు నిర్వహిస్తున్నామని ప్రకటించాయి. ఒక వర్గం ఈ నెల 20వ తేదీ నుంచి రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో జిల్లా స్థాయి చాంపియన్‌షిప్ నిర్వహిస్తున్నామని చెప్పగా, మరో వర్గం వచ్చే నెలలో పోటీలు నిర్వహిస్తామని ప్రకటించారు. దీంతో ఎవరిది అసలో, ఎవరిది నకిలీనో అర్థంకాక క్రీడాకారులు సతమతమవుతున్నారు. ఒక అసోసియేషన్‌కు డీఎస్ఏ నుంచి గుర్తింపు ఉందని, మరో వర్గం రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ నుంచి గుర్తింపు ఉందని చెప్పుకున్నాయి. ఈ వివాదంపై డీఎస్ఏ, రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. షాపింగ్‌కు అనుకూలం. వేడుకల్లో పాల్గొంటారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పొదుపు పథకాల్లో ఆచితూచి వ్యవహరించాలి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. తల్లి, మాతృవర్గీయులకు సంబంధించిన వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): చర్చలు, ప్రయాణాల్లో నిదానం అవసరం. సోదరీసోదరుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సన్నిహితుల నుంచి ముఖ్యమైన మెయిల్స్, ఫోన్ సందేశాలు అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. షాపింగ్‌లో ఖర్చులు అధికం. విలువైన వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యత గమనించాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించిన ఆలోచనలు కొలిక్కి వస్తాయి. సంకల్ప సాధనకు అధికంగా శ్రమించాల్సి ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వినోదం, ఫొటోగ్రఫీ, రచనా రంగాల వారికి అనుకూలం. సినీ, రాజకీయ, న్యాయ, బోధన రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సహకార సంఘాలు, యూనియన్ కార్యకలాపాలకు అనుకూలం. బృందకార్యక్రమాల్లో అసౌకర్యం కలిగే అవకాశం వుంది. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. పెద్దలు, ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ, మన్ననలు అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): న్యాయ, బోధన, రక్షణ, రవాణా రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి. భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకుంటారు. డ్రైవింగ్, చర్చల్లో నిదానం పాటించండి. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థిక విషయాల్లో కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. సంస్మరణల్లో పాల్గొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. వాయిదా పద్ధతులపై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో నిదానం పాటించండి. శ్రీవారు, శ్రీమతి వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు. బృందకార్యాక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19 మార్చి20): ఆస్పత్రులు, హోటల్, క్యాటరింగ్ రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా వుంటుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. సహోద్యోగుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సినిమా గైడ్

అలంకార్	ఆన్‌బెలి
అన్నపూర్ణ	నేనేరాజు నేనేమంత్రి
అప్సర	జయ జానకి నాయక
శ్రీదుర్గాకళామందిర్	రౌడీఇన్‌స్పెక్టర్
జయరామ్	నక్షత్రం
కళ్యాణచక్రవర్తి	దండుపాళ్యం-2
కపర్థి	ఫిదా
నవరంగ్	ఆన్‌బెలి
నీలిమ	జయ జానకి నాయక
రాజ్	ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి
రామ్‌గోపాల్	ఆనందోబ్రహ్మ
రాజకుమారి	ఆనందోబ్రహ్మ
రాఘవేంద్ర	ఆనందోబ్రహ్మ
స్వర్ణప్యాలెస్	ప్రతిక్షణం
శకుంతల	నిన్నుకోరి
శైలజ	లై
శ్రీనివాసమహల్	నేనేరాజు నేనేమంత్రి
స్వాతి	ఆనందోబ్రహ్మ
సౌమ్య	జయ జానకి నాయక
వెంకటేశ్వరప్యాలెస్	ఆనందోబ్రహ్మ
వెంకటస్వర్ణ ప్యాలెస్	దర్శకుడు
యువరాజ్	ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనే మంత్రి

పాయకాపురం

రవీంద్ర సినిమాస్ -	ఆనందోబ్రహ్మ, నేనే రాజు నేనే మంత్రి, జయ జానకి నాయక
స్వర్ణలక్ష్మి	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వరడీలక్స్	ప్రతిక్షణం

పటమట

దుర్గామహల్	నేనేరాజు నేనేమంత్రి
రామకృష్ణ	లై
వినాయక్	జయ జానకి నాయక
విజయలక్ష్మి (కానూరు)	జయ జానకి నాయక

పోరంకి

బాలాజీ సినీవిల్లా	ఆనందోబ్రహ్మ
వెంకటకృష్ణ	నేనేరాజు నేనేమంత్రి
శ్రీనివాస	జయ జానకి నాయక

కంకిపాడు

శ్రీవిజయలక్ష్మి	ఆనందోబ్రహ్మ
శ్రీచంద్ర	జయ జానకి నాయక
శ్రీరామచంద్ర	నేనేరాజు నేనేమంత్రి

గన్నవరం

శాంతి	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వర	నేనేరాజు నేనేమంత్రి

ఇబ్రహీంపట్నం

బాలాజీ	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వరడీలక్స్	నేనేరాజునేనేమంత్రి
శివకృష్ణ(కొండపల్లి)	జయ జానకి నాయక

ఊర్వశి ఐనాక్స్: ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి, జయ జానకి నాయక, లై, ఆన్‌బెల్

మీరజ్ సినిమాస్: ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి, ఆన్ బెల్, జయ జానకి నాయక

వైస్క్రీన్స్: ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై

పీవీఆర్ సినిమాస్: ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, ఆన్ బెల్, ఫిదా

క్యాపిటల్ సినిమాస్: ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, ఆన్ బెల్, ఫిదా, టాయ్‌లెట్, డన్‌కిర్క్, విక్టరీ హౌస్

ఎల్ఈపీఎల్ఐనాక్స్: ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, ఆన్ బెల్, ఫిదా

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)		వెన్‌కాబ్ (రూపాయల్లో)	
బ్రాయిలర్ బర్డ్	95, 103, 114	ఫారం ధర	88
చికెన్ విత్ స్కిన్	184	రిటైల్ ధర	103
చికెన్ స్కిన్‌లెస్	194	చికెన్ విత్ స్కిన్	144
		చికెన్ స్కిన్‌లెస్	170

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర
రూ. 3.59

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.3,01,000
బిస్కెట్ బంగారం22 క్యారెట్లు(10గ్రా)	రూ.27,900
వెండి (కిలో)	రూ.40,200
వెండి (10 గ్రా)	రూ.402

గొల్లపూడిలోని రాళ్లకుంట దళితులదే

ఆది ఆంధ్ర ఫీల్డ్ లేబర్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యులు



రాళ్లకుంట భూమి తమదే అని తెలుపుతున్న నల్లకుంట ప్రాంత దళితులు

గొల్లపూడి: రాళ్లకుంట భూమిని 1951లోనే ఆర్ఎస్ నెంబర్ హెచ్1992 అను సర్వే నెంబర్‌లో జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీ కింద 6.35 ఎకరాల మేరకు భూమిని తమకిచ్చారని నల్లకుంట దళితులు తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సుమారు 60 ఏళ్ల నుంచి తమ సొసైటీ దళితులు సాగుబడి కిందనే ఉందన్నారు. దాని ద్వారా వచ్చే ఆదాయాన్ని సొసైటీ సభ్యులంతా అనుభవి స్తున్నా మన్నారు. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నాలుగేళ్ల క్రితం సభ్యులను అప్పటి జేసీ దగ్గరకు తీసుకువెళ్లి తమ పేర్లను ప్రభుత్వం అడంగుళ్లలో ఎక్కించాల్సిందిగా సిఫార్సు చేశారని, తమ సొసైటీకి సంబంధించి కనీసం ఇళ్ల స్థలం లేని వారు 300 మందివరకు ఉన్నారని, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా, పర్యాటక కేంద్రంగా మార్చడానికి అధికార పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు ప్రయత్ని స్తున్నారన్నారు. సొసైటీ భూమిని అన్యాక్రాంతం చేయడానికి ఒప్పుకోమన్నారు. సొసైటీ సభ్యులంతా కలెక్టర్‌ను కలిసి తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో కె.రమేష్‌బాబు, ప్రెసిడెంట్ కోట రాజారావు, అలెగ్జాండర్, మంద జగ్జీవన్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.

సిటీ డైరీ

సత్కారం
విషయం: కమ్మ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో యలమంచిలి గౌరంగబాబుకు సత్కారం
సమయం: ఉదయం 9 గంటలకు
వేదిక: ఫోమర్ హాల్, సిద్ధార్థ ఆడిటోరియం

సమావేశం
విషయం: గాండ్ల తెలకుల యువజన సంఘ సన్నాహక సమావేశం
సమయం: ఉదయం 10 గంటలకు
వేదిక: ఐఎంఏ హాల్, చల్లపల్లి బంగ్లా వద్ద

అమరిక
విషయం: సుదేక్షణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జైపూర్ కాళ్ల అమరిక
సమయం: ఉదయం 10 గంటలకు
వేదిక: కర్నాటి రామమోహనరావు మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్, సూర్యారావుపేట

సమావేశం
విషయం: బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం
సమయం: మధ్యాహ్నం 2 గంటలకు
వేదిక: ప్రెస్‌క్లబ్

సమావేశం
విషయం: ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం
సమయం: మధ్యాహ్నం 3 గంటలకు
వేదిక: సాయిబాబా కళ్యాణ మండపం, పటమట

అవగాహన
విషయం: కీళ్ల నొప్పులపై అవగాహన
సమయం: సాయంత్రం5.30గంటలకు
వేదిక: స్వాతంత్ర్య సమరయోధుల భవన్, బందరు

ప్రదర్శన
విషయం: జయహో జానపదం, జానపద నృత్య ప్రదర్శన
సమయం: సాయంత్రం 6 గంటలకు
వేదిక: ఎంబి విజ్ఞాన కేంద్రం

సమావేశం
విషయం: సినీ సంగీత విభావరి
సమయం: సాయంత్రం 6 గంటలకు
వేదిక: హనుమంతరాయ గ్రంథాలయం

పుస్తకావిష్కరణ
విషయం: జయంతి పెరుమాళ్ల సాహిత్య తోరణాలు పుస్తకావిష్కరణ
సమయం: సాయంత్రం 6 గంటలకు
వేదిక: కల్చరల్ సెంటర్, మొగల్రాజపురం

నృత్యరూపకం
విషయం: త్రయంబకం నృత్య రూపకం
సమయం: సాయంత్రం6.30 గంటలకు
వేదిక: సిద్ధార్థ ఆడిటోరియం
విషయం: శివధృవం నృత్య రూపకం
సమయం: సాయంత్రం6.30 గంటలకు
వేదిక: సంగీత కళాశాల

బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సీఐటీయు మద్దతు



ఉద్యోగులకు కరపత్రాలను పంపిణీ చేస్తున్న బి.సత్యబాబు

వన్‌టౌన్: ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల పరిరక్షణ కోసం ఈ నెల 22వ తేదీన బ్యాంక్ ఉద్యోగులు చేపట్టనున్న సమ్మెకు సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సీఐటీయు) మద్దతు ఇస్తున్నట్లు పశ్చిమ సీఐటీయు ప్రధాన కార్యదర్శి బోయి సత్యబాబు తెలిపారు. శనివారం సత్యబాబు ఆధ్వర్యంలో సీఐటీయు నాయకులు పాతబస్తీలోని ప్రభుత్వ రంగ బ్యాంకులలో విస్తృత ప్రచారం చేస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణ, విలీనాలను విరమించాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగ బ్యాంకులను కాపాడుకోవటానికి బ్యాంకు అధికారులు ఉద్యోగులందరూ ఐక్యంగా నడుం కట్టడం అభినందనీయమన్నారు.

సజావుగా నడుస్తున్న బ్యాంకింగ్ రంగం కార్పొరేట్ కంపెనీల మొండి బకాయిల భారంతో కుదేవులవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పశ్చిమనగర నాయకులు పి.హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పీసీబీ డిజైన్ వర్క్‌షాప్ ప్రారంభం

వన్‌టౌన్: పాతబస్తీలోని పొట్టి శ్రీరాములు చలువాది మల్లిఖార్జునరావు కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఈసీఈ, ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు జరగనున్న పీసీబీ (ప్రింట్ సర్క్యూట్ బోర్డ్) డిజైన్ వర్క్‌షాప్ శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్ కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ రోజురోజుకి అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులలో కొరవడిన ప్రాక్టికల్ అవగాహన లోపాల్ని సరిదిద్దేక్రమంలో ఈ వర్క్‌షాప్ ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంటుందని తెలిపారు. ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ జె.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నేటి ఎలక్ట్రానిక్స్ రంగంలో ఉపయోగించే పలు పరికరాలు తయారీకి సంబంధించిన పీసీబీ డిజైన్ గురించి వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో 16వ గ్రాడ్యుయేషన్ డే నేడు

గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల 16వ గ్రాడ్యుయేషన్ డే ఆదివారం స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలోని ఎగ్జామినేషన్ మీటింగ్ హాల్‌లో నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.నాగేశ్వరరెడ్డి శనివారం చెప్పారు. నాలుగు సంవత్సరాల ఇంజనీరింగ్ కోర్సు పూర్తిచేసుకున్న గ్రాడ్యుయేట్ విద్యార్థులకు జేఎన్‌టీయూకే ద్వారా ఇచ్చే సర్టిఫికెట్ ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ డాక్టర్ పి.ఉదయ భాస్కర్ పాల్గొననున్నారని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చెప్పారు. విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా సర్టిఫికెట్ ప్రదానం చేయనున్నారు.



విద్యార్థులు తయారు చేసిన పరికరాలు, ప్రముఖులను సన్మానించిన విద్యార్థులు, మాట్లాడుతున్న కరస్పాండెంట్ చినవెంకటరాయుడు

కళలకు ఊతమివ్వాలి

కళాశాల కరస్పాండెంట్ చిన వెంకటరాయుడు

గన్నవరం: ప్రపంచీకరణ నేపథ్యంలో అంతరించి పోతున్న వివిధ కళలు, జానపద కళారూపాల ప్రాముఖ్యతను నేటి యువతరానికి తెలియజెప్పాల్సిన అవసరం ఎంతైన ఉందని కళాశాల కరస్పాండెంట్ నక్కిన చిన వెంకటరాయుడు అన్నారు. శనివారం స్థానిక మల్లిఖార్జున డీఎడ్ కళాశాలలో కళావిద్యోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రిన్సిపాల్ ఎం.పిచ్చియ్య అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న కళల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకుని జానపద కళారూపాల్లో కొన్నింటినైన నేర్చుకునేందుకు ప్రయత్నించాలన్నారు. కళలకు ఊతం అందించాలని చెప్పారు. విశిష్ట అతిథి స్వర్ణ నందితో పాటు నాలుగు సార్లు నంది అవార్డు గ్రహీత ప్రముఖ ప్రజ్ఞాశాలి కందిక ట్టు వాసుదేవరావు మాట్లాడుతూ కళల పట్ల అవగాహన పెంచుకోవాలని, కళలను ఆస్వాదించలేని జీవితం వ్యర్థమన్నారు. అనంతరం వివిధ రంగాల్లో నిష్ణాతులైన ప్రముఖులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మల్లిఖార్జున హైస్కూల్ హెచ్ఎం డి.మాధవిలత, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నిర్మల కుమారి, బద్దెపూడి కుమార శర్మ, కె.సరిత, వి.దీప పాల్గొన్నారు. విద్యార్థులు తయారు చేసిన పరికరాలు ఆకట్టుకున్నాయి.

ఆయేషా మీరా హత్య కేసు సీబీఐకి అప్పగించాలి

ముస్లిం మైనార్టీ డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎ.అల్తాఫ్ రజా

ఇబ్రహీంపట్నం: ఆయేషా మీరా హత్యకేసును సీబీఐకి అప్పగించాలని ముస్లీం మైనార్టీ డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర అ ధ్యక్షుడు ఎం.ఎ.అల్తాఫ్ రజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయేషా హత్యకేసులో నిందితుడైన సత్యంబాబును హైకోర్టు నిర్దోషిగా విడుదల చేసిన తరువాత ప్రభుత్వం ఆ కేసును సిట్‌తో పునర్విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ముస్లీం మైనార్టీ డెమోక్రటిక్ పార్టీ నేతలు శనివారం ఇబ్రహంపట్నం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్తాఫ్ మాట్లాడుతూ ఆయేషా తల్లిదండ్రులు మొదటి నుంచి సత్యంబాబు దోషి కాదని చెబుతున్నారని వాటిని పరి గణలోకి తీసుకోలేదన్నారు. సిట్ పునర్విచారణ వలన ఒరిగేదేమీలేదని , సీబీఐ అప్పగించినట్లయితే వాస్తవాలు బయటకు వచ్చి ఆయేషా కుటుంబానికి న్యాయం జరుగు తుందన్నారు. బాధితుల కోణంలో కేసును చూసి నిందితు లను పట్టుకోవాలన్నారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.


మాదిగ జాతి సంక్షేమం కోసమే ఏపీ జేఏసీ


గాంధీనగర్: మాదిగ జాతి సంక్షేమం కోసమే ఆంధ్రప్రదేశ్ మాదిగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (ఏపీ మాదిగ జేఏసీ)ని ఏర్పాటు చేసినట్లు మాదిగ సంఘాల నాయకులు పి.కృపాకర్ మాదిగ, తాతపూడి రవీంద్రనాథ్ ఠాగూర్ తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాదిగలతో పాటు, మాదిగ ఉపకులాల సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు చేస్తామని తెలిపారు. జేఏసీ నాయకులు తెన్నేటి జయరాజు, పేరుపోగు వెంకటేశ్వరరావు, గురివిందపల్లి చిట్టిబాబు మాట్లాడుతూ 50 లక్షల మంది మాదిగలు, మాదిగ అనుబంధ కులాల సమస్యలపై త్వరలో భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ఎమ్మార్పీఎస్ సంఘాలను కూడా కలుపుకుని ముందుకు వెళతామని తెలిపారు.

లలితా సామూహిక సహస్రనామ పారాయణం నేడు

గొల్లపూడి: గొల్లపూడి కృష్ణానది ఘాట్ వద్ద ఆదివారం సాయంత్రం 4 గంటల నుంచి సామూహిక లలితా సహ స్రనామ పారాయణం ఏర్పాటు చేసినట్లు దుర్గామల్లేశ్వర దేవస్థానం పాలక మండలి సభ్యులు పద్మశేఖర్ తెలిపారు. నదీమాతకు హారతులు, పూజలు జరుగుతాయన్నారు.























తెలుగుజాతి చరిత్ర వెలుగొందాలంటే...

● గ్రామాల చరిత్ర వెలికి తీయాలి ● డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్

విజయవాడ కల్చరల్ : తెలుగుజాతి చరిత్ర వెలుగొందాలంటే క్షేత్రస్థాయిలో గ్రామాల చరిత్రను వెలికి తీయాల్సిన అవసరం ఉందని డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మొగల్రాజపురంలోని విజయవాడ కల్చరల్ సెంటర్‌లో శనివారం డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి రచించిన 'జలందకి చెన్నకేశవాలయ చరిత్ర - శాసనాలు' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చరిత్ర నిలబెట్టేందుకు, భావి తరాలకు మన వారసత్వాన్ని అందించేందుకు చెన్నకేశవ భక్త మండలి ట్రస్ట్ అధ్యక్షులు మద్దుల రంగయ్య చేస్తున్న కృషి విశేషమైనదన్నారు. సాహితీ వేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ, ఈమని శివనాగిరెడ్డి వారసత్వ పరిరక్షణకు తీసుకుంటున్న శ్రద్ధ అభినందనీయమన్నారు. గ్రామ చరిత్రను అధ్యాయనం చేయడం ద్వారా నాగరికత, సంస్కృతి తెలుస్తుందన్నారు. కల్చరల్ సెంటర్ సీఈఓ ఈమని శివనాగిరెడ్డి, ఆంధ్రాహార్ట్ అకాడమి ప్రధాన కార్యదర్శి గోళ్ల నారాయణరావు, ఆంధ్ర లయోలా కళాశాల చరిత్ర అధ్యాపకులు మొవ్వా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రంగయ్య జన్మస్థలం పై చూపిస్తున్న ఆసక్తి , ఈమని శివనాగిరెడ్డి చేస్తున్న చారిత్రక పరిశోధన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సందీప్ మండవ, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.



'జలదంకి చెన్నకేశవ దేవాలయ చరిత్ర - శాసనాలు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మండలి బుద్ధప్రసాద్, గోళ్ల నారాయణరావు, ఈమని శివనాగిరెడ్డి తదితరులు

తెలుగుకు జీవం.. పద్యనాటకమే

విజయవాడ కల్చరల్ : తెలుగు భాషకు జీవం.. పద్య నాటకం అని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సమతా సేవా సమితి ఆరవ వార్షికోత్సవం ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో శనివారం జరిగాయి. పద్యనాటకం తెలుగు భాష సొంతమన్నారు. పద్యాలను, పద్య నాటకాలను సంరక్షించుకోవటం అందరి బాధ్యత అన్నారు. చింతా లక్ష్మణ్ నాట్య మండలి బృందం ప్రదర్శించిన పాండవ విజయం పద్యనాటకం రక్తికట్టించింది. శ్రీకృష్ణునిగా ఉప్పలపాడు సైదులు, ధర్మరాజుగా బోడేపూడి కుటుంబరావు, అర్జునుడిగా బోయిన వెంకటేశ్వరరావు ప్రశం సలందుకున్నారు. సంగీతం కాంబోజి రామయ్య అందించారు. శ్రీరామాంజనేయ యుద్ధ ఘట్టంలో రామునిగా టి.బాబురాజు, ఆంజనేయునిగా పి.లక్ష్మణరావు తమ పాత్రలతో నాటకాన్ని రక్తికట్టించారు. సంగీతం కె.వెంకటరమణ (రాజమండ్రి), టి.రాజబాబు (హైదరాబాద్) అందించారు. దాక్షాయనిశెట్టి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. బోయిన వెంకటేశ్వరరావుకు పి.లక్ష్మణరావు స్మారక పురస్కారాన్ని అందించి సువర్ణ హస్తకంకరణం తొడిగారు. పది మంది డాక్టర్లకు సంస్థ విశిష్ట వైద్య పురస్కారాలు, మరో 20 మందికి విశిష్ట సేవా పురస్కారాలు, మరో 40 మంది కళాకారులకు పి.లక్ష్మణరావు స్మారక కళా పురస్కారాలు అందజేశారు.

నైన్ నా లక్కీ నంబర్

- లేడీ ఓరియంటెడ్ మూవీలూ చేస్తా
- అల్లు అర్జున్ 'ఆంధ్రా మైఖేల్ జాక్సన్'
- విజయవాడ రావడం ఆనందంగా ఉంది
- డీజే ఫేమ్ పూజాహెగ్డే



ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీలైఫ్ : ప్రాంతాలతో సంబంధం లేదు. భాష వ్యత్యాసం లేదు. అది ఏ ఇండస్ట్రీ అయినా ప్రేమిస్తా... అంటున్నారు డీజే (దువ్వాడ జగన్నాథం) ఫేమ్ పూజా హెగ్డే. విజయవాడలో తొలిసారిగా అడుగుపెట్టిన ఆమె ఓ ప్రారంభోత్సవ కార్యక్రమంలో 'ఆంధ్రజ్యోతి'తో కొద్దిసేపు ముచ్చటించారు.

? మీరు ఎక్కువగా ఇష్టపడే ఇండస్ట్రీ

! బాలీవుడ్, టాలీవుడ్... రెండు ఇండస్ట్రీలు ఇష్టమే. వాటిని రెండు కళ్లగా భావిస్తున్నా.

? డీజే చిత్రం బెజవాడ బ్యాక్‌గ్రౌండ్‌తో సాగింది. ఆ నగరంలో అడుగుపెట్టిన మీరు ఎలా ఫీలవుతున్నారు

! చాలా హ్యాపీగా ఉంది. నేను ఇంతకుముందెప్పుడూ విజయవాడ రాలేదు. డీజే (దువ్వాడ జగన్నాథం) మూవీలో సత్యనారాయణపురం పేరు విన్నా. ఇక్కడికి వచ్చినందుకు సంతోషంగా ఉంది. సిటీ చాలా బాగుంది.

? డీజే తర్వాత ఏ మూవీలు చేస్తున్నారు

! రెండు భారీ ప్రాజెక్టులు నా ముందున్నాయి. వాటి గురించి ఆలోచిస్తున్నా. త్వరలో ఆ విషయాలు మీతో (మీడియా)తో పంచుకుంటా.

? మీకు ఇష్టమైన అంకె

! తొమ్మిది (నైన్) నా లక్కీ నంబర్. ఇప్పటి వరకు నేను ఎనిమిది షో రూంను ప్రారంభించా. తొమ్మిదో షో రూంను విజయవాడలో ప్రారంభించడం ఆనందంగా ఉంది.

? తెలుగులో మీ అభిమాన నటుడు

! ఆంధ్రా మైఖేల్ జాక్సన్ అల్లు అర్జున్ అంటే చాలా అభిమానం. ఆయనతో కలిసి డీజే మూవీ చేసినప్పుడు చాలా హ్యాపీగా ఉంది.

ఆకృతి ఎలైట్ ప్రదర్శన ప్రారంభం





విజయవాడ: హైదరాబాద్ శశి నాహతా ఆధ్వర్యంలో ఎంజీ రోడ్డులోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఆకృతి ఎలైట్ ప్రదర్శన, అమ్మకాలను శనివారం టీడీపీ అధికార ప్రతినిధి నన్నపనేని రాజకుమారి ప్రారంభించారు. అనంతరం నన్నపనేని మాట్లాడుతూ దేశంలో ప్రముఖ డిజైనర్లు అందరిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి నూతన రాజధానిలో ప్రదర్శన ఏర్పాటు చేసి అమరావతి ప్రజలకు సరికొత్త వస్త్రాలను పరిచయం చేయడం సంతోషంగా ఉందన్నారు. నిర్వాహకురాలు శశి నాహతా మాట్లాడుతూ తొలిసారిగా విజయవాడలో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నామన్నారు.పండుగలు శుభకార్యాలను దృష్టిలో పెట్టుకొని వారి అభిరుచికి అనుగుణంగా విభిన్న రకాల చీరెలు, డ్రస్ మెటీరియల్స్, 916 జ్యూయలరీ, ఆర్టిఫిషియల్ జ్యూయలరీ, గృహోపకరణాల వస్తువులతో కూడిన 70 స్టాళ్లను ఒకే వేదికపై తీసుకువచ్చి లేటెస్ట్ వస్త్రాలతో ప్రదర్శన, అమ్మకాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రదర్శన ప్రారంభోత్సవంలో గేట్‌వే హోటల్ డైరెక్టర్ మలినేని సుప్రియ, ప్రముఖులు, ప్రముఖ డిజైనర్లు తదితరులు పాల్గొన్నారు. ఆదివారం రాత్రి 9 గంటల వరకు ప్రదర్శన కొనసాగుతుందని శశి నాహతా తెలిపారు.

● సభాపతి సెల్ఫీ...



మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫోటోగ్రఫీ అని రాష్ట్ర శాసనసభాపతి కోడెల శివప్రసాద్‌రావు అన్నారు. నగరంలో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరైన ఆయన ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా పత్రికా ఫొటోగ్రాఫర్లను కలిసి శుభాకాంక్షలు తెలిపి వారితో సెల్ఫీ తీసుకున్నారు. - విజయవాడ

దర్శనం



దుర్గగుడిలో ఐఏఎస్ అధికారి ప్రవీణ్‌ప్రకాష్‌కు అమ్మవారి చిత్రపటం బహూకరిస్తున్న ఈవో ఎ.సూర్యకుమారి

దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో కనకదుర్గమ్మను శనివారం ఢిల్లీలో ఏపీ భవన్ ప్రస్తుత రెసిడెంట్ కమిషనర్, సీనియర్ ఐఏఎస్ అధికారి ప్రవీణ్‌ప్రకాష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎ.సూర్యకుమారి ఆలయ అర్చకులు, అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. ఈవో అమ్మవారి శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం, అమ్మవారి లడ్డూ ప్రసాదం అందజేశారు.

వన్‌టౌన్

దివ్యాంగులకు దుప్పట్లు, రగ్గుల పంపిణీ

హనుమాన్‌జంక్షన్ రూరల్: లయన్స్ క్లబ్‌సేవా కార్యక్రమాల్లో భాగంగా దివ్యాంగులకు దుప్పట్లు, రగ్గులను పంపిణీ చేశారు. శనివారం హనుమాన్ జంక్షన్‌లోని ఆశాజ్యోతి ఆశ్రమంలో రూ.25వేలు విలువగల దుప్పట్లను, రగ్గులను అందించారు. లయన్ సభ్యుడు వల్లభనేని త్రివేది సహకారంతో లయన్స్ అధ్యక్షుడు మూల్పూరి సురేంద్రకుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అక్కినేని శ్రీనివాస ఫణేంద్ర, కలపాల రంగారావు, కృష్ణలు పాల్గొన్నారు.


దుప్పట్లు పంపిణీ చేస్తున్న లయన్స్ సభ్యులు


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీపీ కవిత

విద్యలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

వీఎన్‌పురం కాలనీ(గన్నవరం) : విద్యార్థులు క్రమశిక్షణతో విద్యలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎంపీపీ పత్రా కవిత అన్నారు. మండల పరిధిలోని కేసరపల్లి శివారు వీఎన్‌పురం కాలనీ ఎంపీపీ పాఠశాలను శనివారం తనిఖీ చేశారు. పాఠశాలను నిర్మించిన కాంట్రాక్టర్‌కు పూర్తి స్థాయిలో నిధులు మంజూరు కాలేదని ఒక గదికి తాళం వేశారు. 45మంది విద్యార్థులు ఒకే గదిలో విద్యను బోధించాల్సి వస్తుంది. అవస్థలు పడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు సమస్యలను ఎంఈవో బిజి మార్గరెట్ దృష్టికి తీసుకువెళ్లారు. ఎంఈవో ఎంపీపీకి వివరించారు. పాఠశాలకు వచ్చి పరిశీలించి కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. త్వరలో నిధులు వచ్చేలా చేస్తామని చెప్పారు. దీంతో వేసిన గది తాళాన్ని తెరిచారు. ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. అర్థవంతమైన రీతిలో బోధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పడమట సురేష్, చిల్లా జ్ఞానేంద్రనాయుడు, లావు సాయిలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులకు దంత పరీక్షలు చేస్తున్న వైద్యులు

దంత సమస్యలపై అప్రమత్తంగా ఉండాలి

గన్నవరం: దంత సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ భార్గవి అన్నారు. స్థానిక వేములపల్లి కోదండరామయ్య కళాశాలలో చిన అవుటపల్లి డాక్టర్ సుధా నాగేశ్వరరావు దంత వైద్య కళాశాల సహకారంతో శనివారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా భార్గవి మాట్లాడుతూ దంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇప్పుడు దంత సమస్యలు పెరుగుతున్నాయని చెప్పారు. పరిశుభ్రత లేకపోతే నోటి క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. గుట్కా, పొగాకు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. దంత సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. కార్యక్రమం లో కళాశాల ఏడీ డాక్టర్ కొడాలి రాజేశ్వరీ, ప్రిన్సిపాల్ డి.శ్రీనివాస రావు, తెలుగు విభాగాధిపతి డాక్టర్ కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు చేరిన మొక్కలు

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

నున్న (విజయవాడ రూరల్) : నున్న పంచాయతీ కార్యాలయంలో ఉంచిన మొక్కలను అధికారులు ఎట్టకేలకు అంగన్‌వాడీ కేంద్రాలకు తరలించారు. వారం రోజుల పాటు పంచాయతీ కార్యాలయంలోనే మొక్కలు ఉంచడంతో సర్పంచ్ విజయ్ కుమార్ రోజూ వాటికి నీళ్లు పోశారు. దీనిపై ఆంధ్రజ్యోతిలో వార్త ప్రచురితం కావడంతో, సామాజిక అటవీశాఖ అధికారులు స్పందించారు.మొక్కలను అంగన్‌వాడీ కేంద్రాలకు తరలించారు. బోడపాడు అంగన్‌వాడీకేంద్రంలో విజయ్‌కుమార్ మొక్క నాటారు.


మొక్కలు నాటుతున్న సర్పంచ్ విజయకుమార్

మహిళల రక్షణే లక్ష్యం

● 'ఆడపిల్లలు-స్వయం రక్షణ' సదస్సులో జాయింట్ సీపీ రమణ కుమార్

చిన అవుటపల్లి(గన్నవరం): రాజధాని పరిధిలో మహిళలకు పూర్తి స్థాయి రక్షణ కల్పించేందుకు పోలీస్ శాఖ అందరినీ భాగస్వాములను చేస్తుందని విజయవాడ జాయింట్ సీపీ బి.వి. రమణకుమార్ అన్నారు. మండల పరిధిలోని చిన అవుటపల్లి డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల ఆవరణలో శనివారం ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో 'ఆడపిల్లలు -స్వయం రక్షణ' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్ అప్పలనాయుడు అధ్యక్షత వహించారు. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో రమణ కుమార్ ప్రారంభోపన్యాసం చేశారు. సిటీ పోలీస్ వాసవ్య మహిళా మండలితో కలసి మహిళా మిత్రా మిషన్‌ను ప్రారంభించిన్నట్లు తెలిపారు. మహిళలకు పూర్తి స్వేచ్ఛను,రక్షణను ఇవ్వటమే లక్ష్యమన్నారు. మహిళలు స్వేచ్ఛగా తిరిగినప్పుడే రాజధాని ప్రాంతంలో చాలా మంది పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తారని చెప్పారు. మహిళా సాధికారతతోనే సమాజం ముందుకు వెళుతుందన్నారు. అప్పుడే రాజధాని ప్రాంతం అభివృద్ధి జరుగుతుందన్నారు. మాజీ ఎంపీ చెన్నుపాటి విద్య మాట్లాడుతూ సమాజ మార్పు కోసం యువత పూనుకోవాలన్నారు. భవిష్యత్ పునాదులను నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జనరల్ డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు,డీసీపీ గజరావ్ భూపాల్, ప్రిన్సిపాల్ పిఎస్ఎన్ మూర్తి, నర్సింగ్ కళాశాల కన్వీనర్ వీరపనేని శశికళ, ప్రిన్సిపాల్ మమత పాల్గొన్నారు.


సదస్సులో ఉపాధ్యాయులు, విద్యార్థులు


మాట్లాడుతున్న జాయింట్ సీపీ రమణకుమార్



మాక్ పార్లమెంట్‌లో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ బాలశౌరి

ఆకట్టుకున్న మాక్ పార్లమెంట్

గన్నవరం : స్థానిక వీఎస్ సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో మాక్ పార్లమెంట్‌ను శనివారం నిర్వహించారు. ఎనిమిదవ తరగతి విద్యార్థులు కొందరూ ప్రతిపక్షంగాను, మరికొందరు అధికారపక్షంగా విడిపోయి సమావేశాన్ని జరిపారు. జాతీయగీతంతో ప్రారంభమైన సభలో పలు అంశాలపై తీవ్రంగా చర్చించారు. అన్ని పాఠశాల్లో ఆంగ్ల మాధ్యమం అమలు చేసే బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టగా ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకించారు. అభివృద్ధిపై హోరాహోరీగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలశౌరి మాట్లాడుతూ చట్ట సభల్లో జరిగే చర్చలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఇలాంటివి ఉపయోగపడతాయన్నారు. వైస్ ప్రిన్సిపాల్ జేసురాజు, బ్రదర్ జిమ్మి కురియకోస్, ఉపాధ్యాయులు మురళీ, వాసు, గాయత్రి, గీతా, ఆంటోని, తిరుపతరెడ్డి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

గుణదల: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందినట్లు మాచవరం పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం ఎనికేపాడుకు చెందిన తలుపుల సుబ్బారావు (53) స్నేహితుడు సాంబశివరావుతో కలిసి ఈ నెల 16న నగరంలో మోటారు సైకిల్‌పై వస్తుండగా ఈఎస్ఐ బస్టాప్ వద్ద అదుపు తప్పి కిందపడ్డారు. సుబ్బారావుకు బలమైన గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం గుంటూరు జనరల్ హాస్పటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

జాయింట్ సీపీకి ముస్లింల కృతజ్ఞతలు

ఈడుపుగల్లు (కంకిపాడు): ఈడుపుగల్లులో మసీదు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించడంలో కీలక భూమిక పోషించిన జాయింట్ సీపీ బి.వి.రమణ కుమార్‌కు ముస్లిం మత పెద్దలు, మసీదు కమిటీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయనను కలిశారు.

సమస్యలు పరిష్కరించాలి

మంత్రి కామినేని శ్రీనివాస్‌కు తపాల ఉద్యోగుల వినతి

ఎయిర్‌పోర్టు(గన్నవరం)
తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం గన్నవరం ఎయిర్ పోర్టులో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం దేశ వ్యాప్తంగా సమ్మె జరుగుతుందని చెప్పారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల కోసం నియమించిన కమలేష్ చంద్ర కమిటీ నివేదికను అమలు చేయాలని కోరుతున్నామన్నారు. ప్రభుత్వం ఉదాసీనత ఆవలంభించటం వలన తప్పని సరి పరిస్థితులలో నిరవధిక సమ్మెకు పిలుపునివ్వటం జరిగిందన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు డి.రఘుబాబు, ఎస్‌కె లాలా వజీర్, గౌరీ శంకర్, సాంబశివరావు, సత్యనారాయణ వెంకటేశ్వరరావు, గణేష్‌కుమార్ పాల్గొన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని మంత్రి చెప్పారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి పాల్గొన్నారు.


మంత్రి కామినేనికి వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

బెల్టు షాపుల నిర్మూలనకు సహకరించాలి

బుద్ధవరం(గన్నవరం) : బెల్టు షాపుల నిర్మూలనకు ప్రజలు సహకరించాలని ఎక్సైజ్ సీఐ జి.పాండురంగారావు కోరారు. స్థానిక ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలోని గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లో శనివారం అవగాహన ర్యాలీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాలను బెల్టు షాపురహితంగా తయారు చేసేందుకు కృషి చేస్తుందన్నారు. దానిలో భాగమే ఊరూరా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకూ అన్ని గ్రామాల్లో బెల్టు షాపు లేకుండా నియంత్రించామన్నారు. అక్కడక్కడ మొబైల్ బెల్టు షాపులు ఉన్నట్లు తమ దృష్టికొచ్చిందని వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. మొబైల్ అమ్మకందారులు పట్టుబడితే రూ.లక్షల్లో జరిమానా కట్టాల్సి ఉంటుందన్నారు. అలాగే ఏడాది పాటు శిక్ష ఉంటుందని చెప్పారు. గ్రామస్థులు సహకరిస్తేనే పూర్తి స్థాయిలో బెల్టును తరిమికొట్టవచ్చని చెప్పారు. మద్యం దుకాణాదారులు నియమాలను ఉల్లంఘిస్తే సీజ్ చేయటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు ఎ.సత్యవాణి, ఎండి హనీఫ్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.


ఎక్సైజ్ సిబ్బంది ర్యాలీ

హీమోఫిలియా ప్రమాదకరం

బెంజిసర్కిల్ : హీమోఫిలియా వ్యాధి ప్రమాదకరమైందని దీనిపై అవగాహన పెంచుకోవాలని ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు పి.రవికుమార్ అన్నారు. వాసవ్య నర్సింగ్ హోమ్‌లో హీమోఫిలియా అంశంపై శనివారం అవగాహన సదస్సు జరిగింది. రవి కుమార్ మాట్లాడుతూ ఇది వంశపారంపర్యంగా సంక్రమిస్తుందన్నారు. ఏదైనా దెబ్బ తగిలితే అదుపు లేకుండా అధిక రక్తస్రావమై ప్రాణానికి ముప్పు కలుగుతుందని తెలిపారు. రక్తం గడ్డ కట్టేటట్లు చేసి రక్తస్రావం కాకుండా చేసే ప్రోటీను జీన్ లోపించడం వల్ల హీమోఫిలియా వస్తుందన్నారు.

శివాలయానికి పోటెత్తిన భక్తులు

హనుమాన్‌జంక్షన్ రూరల్: పెరికీడు శివాలయంలో భక్తులు పోటెత్తారు. శివనామ స్మరణతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగింది. శనివారం త్రయోదశి సందర్భంగా నవగ్రహాలకు ప్రత్యేక పూజలు అనంతరం త్రినేత్రుడికి ప్రత్యేక అభిషే కాలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు బాపులపాడు మండలం పెరికీడు గ్రామంలోని ముక్తికాంతముక్తేశ్వరాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. శ్రావణమాసం శనివారం అమావాస్య ముందు త్రయోదశికావడంతో విశిష్ఠపర్వదినం గా భావించి విశ్వేశ్వరుడికి నవగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనేకమంది భక్తులు సమస్యల నివారణకు వివిధరకాల పప్పు ధాన్యలను దానం చేశారు. శనీశ్వరుడికి నువ్వులనూనెతో అభిషేకాలు నిర్వహించారు. నవ గ్రహదేవతలకు ప్రత్యేక అభిషేకాలు చేసేందుకు భక్తులు బారులు తీరారు. అష్ఠోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం ముక్తికాంతముక్తేశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. పొందుర్తిశ్యామ్, మహేష్‌లు నవగ్రహాలకు ముక్తేశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, పూల అలంకరణ చేపట్టారు.


పెరికీడు శివాలయంలో నవగ్రహ పూజలో భక్తులు

ప్రయాణికులకు వసతులు అందుబాటులో ఉండాలి

మంత్రి కామినేని శ్రీనివాస్

ఎయిర్‌పోర్టు(గన్నవరం) : అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయాణికులకు అవసరమైన వసతులు అందుబాటులో ఉండాలని మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. ఎయిర్‌పోర్టులో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాంటీన్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అనతికాలంలోనే గన్నవరం ఎయిర్ పోర్టు అంతర్జాతీయ స్థాయికి చేరుకోవటం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. ఎయిర్‌పోర్టు స్థాయి పెరగటంతో నవ్యాంధ్ర రాజధాని అభివృద్ధిలో పరుగులు తీస్తుందన్నారు. వసతులు కల్పిస్తే పెట్టుబడులు వెతుక్కుంటూ వస్తాయన్నారు. ప్రస్తుతం ఉన్న సర్వీసులతో పాటు అదనపు సర్వీసులు పెంచేందుకు పలు విమాన సంస్థలు ముందుకు వస్తున్నాయని చెప్పారు. విమానం ఎక్కి, దిగే ప్రయాణికులకు సకల సౌకర్యాలు కలుగజేయటం అవసరమని చెప్పారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి, ఎయిర్‌పోర్టు ఏసీపీ రాజీవ్‌కుమార్, వెంకట శ్రీనివాసరావు, కానూరి శేషు మాధవి, గుడిపాటి సుష్మ, బసవ కుటుంబరావు పాల్గొన్నారు.


ఎయిర్ పోర్టులో క్యాంటీన్ ప్రారంభిస్తున్న మంత్రి కామినేని శ్రీనివాస్



రాజానుసన్మానిస్తున్న బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు

ఉత్తమ పౌరుడు రాజాకు సత్కారం

హనుమాన్‌జంక్షన్ రూరల్: ఉత్తమ పౌరుడి ప్రశంసాపత్రాన్ని విజయవాడ సీపీ గౌతమ్‌సవాంగ్ చేతుల మీదుగా అందుకున్న న్యాయవాది అరిగెల రాజాను బెజవాడ బార్ అసోసియేషన్ శనివారం ఘనంగా సత్కరించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయవాడ సీపీ గౌతమ్ సవాంగ్ రాజాకు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. విజయవాడలో వివిధ కేసుల పరిష్కారంలో పోలీస్‌శాఖకు ఇతోధికంగా సహకరించిన రాజాకు ప్రశంసాపత్రాన్ని అందించటం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రాజాను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు సోము కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి కందుల శ్రీనివాసరావు, గోగిశెట్టి వెంకటేశ్వరరావు, మట్టా జయకర్, గడ్డం రాజేశ్వరరావు, మూర్తి, కోట జయరాజు, నరహరశెట్టి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీతో ధరల భారం

గన్నవరం : కేంద్రం ప్రవేశ పెట్టిన జీఎస్టీ విధానం అందమైన పచ్చరంగుల కల కాదని అందరూ పన్నుల భారాలకు గురవటంతో పాటు వస్తువుల ధరలు పెరిగిపోయాయని ఆర్థిక విశ్లేషకులు పాపారావు అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో జీఎస్టీ దాని ప్రభావంపై శనివారం టీచర్స్, ఉద్యోగుల స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సదస్సు కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ విధానాల వలన ఉత్పత్తిదారులపై కాకుండా వినియోగదారులపై కూడా పన్ను పడుతుందన్నారు. అందు వలన పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన వెస్ట్ బెంగాల్, తమిళనాడు, గుజరాత్, మహారాష్ట్ర ప్రభుత్వాలు దీనిని వ్యతిరేకించాయని చెప్పారు. ప్రపంచంలో జీఎస్టీ విధానం అమలు చేసిన 150 దేశాల్లో అదే జరుగుతుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, యూటీఎఫ్ మండల కార్యదర్శి మరీదు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్థిక విశ్లేషకులు పాపారావు


క్యారమ్ బోర్డులను పంపిణీ చేస్తున్న ఎంపీపీ

పాఠశాలలకు క్రీడా సామగ్రి పంపిణీ

విజయవాడ రూరల్ : మండల పరిషత్ పాఠశాలల విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి కలిగించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని విజయవాడ రూరల్ ఎంపీపీ వడ్లమూడి జగన్మోహనరావు అన్నారు. క్రీడలు చదువులో భాగమేనన్న విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాలని కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో పలు పాఠశాలల హెచ్‌ఎంలకు క్రీడా సామగ్రిని ఎంపీపీ జగన్మోహనరావు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో ప్రావీణ్యం సంపాదించాలన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి విద్యా, ఉద్యోగాలలో ప్రత్యేక రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆటలపై ఆసక్తి కలిగించేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మార్గరెట్ పాల్గొన్నారు.


విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ

విద్యార్థులకు ట్యాబ్‌ల అందజేత

విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండల స్థాయిలో విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా అవార్డుల కింద ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగింది. మండల పరిషత్ అధ్యక్షుడు వడ్లమూడి జగన్మోహనరావు విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యలో ప్రతిభ కనబరిచిన వారిని ప్రభుత్వం గుర్తించి అవార్డుల కింద ట్యాబ్‌లను అందజేస్తుందన్నారు. ఇతర విద్యార్థులు కూడా పోటీ పడి చదవాలన్నారు. గూడవల్లి, గొల్లపూడి, నున్నవిద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి మార్గరెట్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బాబ్జీ

మౌలిక వసతులు కల్పించాలి

ఆటోనగర్ : కానూరు ఆటోనగర్‌లో మౌలిక వసతులు వెంటనే ఏపీఐఐసీ కల్పించవలసిందిగా అడ్వయిజరీ కమిటీ ఆదేశించింది. ఏపీఐఐసీ కార్యాలయంలో జోనల్ మేనేజర్ శరత్‌బాబు అధ్యక్షతన శనివారం సలహా కమిటీ సమావేశం జరిగింది. ఏటీఏ అధ్యక్షుడు రాజనాల వెంకట రమణరావు (బాబ్జి) కొత్త ఆటోనగర్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. అంతర్గత రోడ్లు 36 అడుగుల వెడల్పు, అడుగున్నర ఎత్తులో నిర్మించాలని, ఎల్‌ఈడీ బల్బులు ఏర్పాటు చేయాలని, గ్రీన్ బెల్టును అభివృద్ధి చేసి వెయ్యి మొక్కలును ఖాళీ స్థలాలు, రోడ్ల కిరువైపులా నాటాలని తీర్మానించారు.

కరకట్టపై ఏడు ద్విచక్ర వాహనాలు సీజ్

పెనమలూరు: కృష్ణానది కరకట్టపై యనమలకుదురు, పెదపులిపాక గ్రామాల పరిధిలో గుర్తు తెలియని వ్యక్తులు వదిలేసిన ఏడు ద్విచక్ర వాహనాలను పోలీసులు శనివారం సీజ్ చేశారు.

పోలీసుల కథనం ప్రకారం కృష్ణానది పరివాహక ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు అక్కడక్కడా ద్విచక్ర వాహనాలను వదిలేసినట్లు తెలిపారు. వాహనాలను ఒకచోటకు చేర్చి స్థానికులను విచారించగా ఎలాంటి సమాచారం లేదు. దీంతో వాహనాలను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.



అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ ఎల్లారావు

'అన్ని వేళలా అందుబాటులో ఉంటాం'

కంకిపాడు/నెప్పల్లి (కంకిపాడు): రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటామని తహసీల్దార్ ఎల్లారావు అన్నారు. కంకిపాడు, నెప్పల్లి గ్రామాల్లో శనివారం మీ ఇంటికి - మీ భూమి గ్రామ సభలు జరిగాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సిబ్బంది కొరత వల్ల సమస్యల పరిష్కారం ఆలస్యమవుతున్న మాట వాస్తవమన్నారు. అయినా నిర్దేశ గడువులోనే మీ సేవ, మీ ఇంటికి - మీ భూమి గ్రామ సభల్లో వచ్చిన అర్జీలు పరిష్కారానికి సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు వజ్రకుమారి, కొణతం గిరిధర్, ఆర్ఐ సురేష్, ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులు శివప్రసాద్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



మొక్కను నాటుతున్న నగర పంచాయతీ చైర్మన్ పూర్ణచంద్రరావు

పర్యావరణాన్ని పరిరక్షించాలి

ఉయ్యూరు: మొక్కలు నాటి పెంచడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పట్టణ వాసులు ముందుకు రావాలని నగర పంచాయతీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు అన్నారు. పట్టణంలోని 7, 8, 9 వార్డుల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటి పరిసరాలతోపాటు ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి సంరక్షించడం అందరి బాధ్యతగా గుర్తెరగాలన్నారు. ఆకు పచ్చని చెట్లు ఆహ్లాదాన్ని కలిగిస్తాయని, రోడ్డు వెంట నాటుతున్న మొక్కలను ధ్వంసం చేయకుండా ఆ ప్రాంతవాసులు సంరక్షించాలని సూచించారు. వార్డు కౌన్సిలర్లు తోట జ్యోతి, తుంగల పద్మ, ఫ్లోరా స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

వనితా ఫ్యామిలీ కార్డు పక్షోత్సవాలు

ఉయ్యూరు: తెల్లరంగు రేషన్ కార్డు కలిగిన వారికి ప్రయాణ చార్జీలో రాయితీ కల్పిస్తూ ఆర్టీసీ అమలు చేస్తున్న వనితా ఫ్యామిలీ కార్డు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉయ్యూరు డిపో మేనేజర్ రత్నకుమార్ విజ్ఞప్తి చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ వనితా ఫ్యామిలీ కార్డు ప్రాధాన్యత తెలియజేసేందుకు డిపోలో ఈ నెల 17 నుంచి 31 వరకు పక్షోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. తెల్లరంగు రేషన్ కార్డుదారులు రూ.100 చెల్లించి వనితా ఫ్యామిలీ కార్డు తీసుకుంటే పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సు చార్జీలో పది శాతం రాయితీ ఇస్తామన్నారు. రెండేళ్ల పరిమితితో ఈ కార్డు కుటుంబంలో ఐదుగురు సభ్యులకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్డు కలిగిన వారికి రూ.లక్ష ప్రమాద బీమా కూడా ఆర్టీసీ కల్పిస్తుందన్నారు. ఉయ్యూరు డిపో పరిధిలోని పమిడిముక్కల, తోట్లవల్లూరు, కంకిపాడు, ఉయ్యూరు మండలాల ప్రజలు, ఇతర ప్రాంతాల వారు కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆటో ఢీకొని ఒకరికి గాయాలు

తాడిగడప (పెనమలూరు): తాడిగడపలో బందరు రోడ్డుపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయపడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం హోటల్‌లో పనిచేస్తున్న శ్యామ్‌బాబు రోడ్డుదాటుతుండగా విజయవాడ నుంచి పోరంకి వైపునకు వెళ్తున్న ఆటో ఢీ కొంది. గాయపడిన అతన్ని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

వృత్తి నైపుణ్యం పెంచుకోవాలి

ఉయ్యూరు: వృత్తి నైపుణ్యం పెంపొందించుకుంటే మంచి అవకాశాలు లభిస్తాయని రోటరీ క్లబ్ కౌన్సిలర్ జి.వెంకటేశ్వరరావు అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. రామకృష్ణ రిక్రియేషన్ క్లబ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఫొటోగ్రాఫర్లు కె.త్రినాథ్‌శెట్టి, ఎ.సాంబశివరావు, వి.నాగార్జునను దుశ్శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. నేడు ఫొటోగ్రఫీకి ఎంతో డిమాండ్ ఉందన్నారు. ఫొటోగ్రఫీలో నైపుణ్యం పెంచేందుకు రోటరీ క్లబ్ శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. క్లబ్ కార్యదర్శి అనీస్, కొండలు, అల్‌రియాజ్, సుబ్బారావు, లయన్స్ క్లబ్ కార్యదర్శి కె.సాంబశివరావు పాల్గొన్నారు. తొలుత ఉయ్యూరు ఏరియా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీరమ్మ తల్లి ఆలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ఫొటోగ్రాఫర్ల ర్యాలీ నిర్వహించారు.



ఫొటోగ్రాఫర్లను సత్కరిస్తున్న రోటరీ క్లబ్ కౌన్సిలర్ జి.వెంకటేశ్వరరావు

అనాథాశ్రమంలో అన్నదానం

వణుకూరు (పెనమలూరు): వణుకూరులోని ఆదరణ అనాథాశ్రమంలో 40 మంది వృద్ధులకు ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ వారు శనివారం అన్నసంతర్పణ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విమాదేవి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల వారు అనాథలకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. వృద్ధులకు ప్రత్యేక ఆరోగ్య భద్రత దృష్ట్యా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ప్రతినెలా వృద్ధులకు తమ సహకారం అందిస్తామని అసోసియేషన్ వారు హామీ ఇచ్చారు. అనాథాశ్రమ నిర్వాహకులు ప్రసాద్, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్టీసీ కృష్ణా రీజియన్ ఈడీ ఎన్.వెంకటేశ్వరరావు

నష్టాలు తగ్గించేందుకు కష్టపడాలి

ఉయ్యూరు: నష్టాల్లో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించేందుకు కార్మికులు, ఉద్యోగులు మరింత కష్టపడాలని సంస్థ కృష్ణా రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్.వెంకటేశ్వరరావు అన్నారు. ఉయ్యూరు ఆర్టీసీ డిపోను శనివారం ఆయన సందర్శించారు. డిపో పరిస్థితిపై కార్మికులు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇతర డిపోలు నష్టాలు తగ్గించుకుంటున్న నేపథ్యంలో ఉయ్యూరు డిపో వెనుకబడి ఉందన్నారు. ప్రతిఏటా నష్టం పెరుగుతూ ప్రస్తుతానికి రూ.1.70 కోట్లకు చేరుకుందన్నారు. ఖర్చు తగ్గించి ఓఆర్ పెంచి ఈపీకే పెరిగేందుకు కార్మికులు కృషి చేయాలని సూచించారు. డిపో వివరాలను మేనేజర్ రత్నకుమార్ తెలిపారు.

ద్విచక్ర వాహనాల విస్తృత తనిఖీ

పెనమలూరు: పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు రోజుల క్రితం వరుసగా జరిగిన గొలుసు దొంగతనాల దృష్ట్యా బందరు రోడ్డులో పోలీసులు ద్విచక్రవాహనాలను శనివారం విస్తృతంగా తనిఖీ చేశారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెనమలూరు పోలీసులు బందరు రోడ్డుపై అడుగడుగునా బీట్లు వేసి ప్రతి వాహన రికార్డులు తనిఖీ చేసి అనుమానితులను స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు. కృష్ణానది కరకట్టపై, బందరు రోడ్డుపై లింక్ రోడ్ల వద్ద పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు. రాత్రిళ్లు నైట్ రౌండ్స్ సిబ్బంది కూడా వాహనదారులను ఆపి తనిఖీలు చేస్తున్నారు. రికార్డులు, లైసెన్స్ లేని వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. అయితే ఇప్పటి వరకు గొలుసు దొంగతనాలకు సంబంధించి ఎలాంటి క్లూ లభించలేదని పోలీసులు చెబుతున్నారు.

కంకిపాడు, ఈడుపుగల్లులో విద్యుత్ కోత రేపు

కంకిపాడు: కంకిపాడు, ఈడుపుగల్లు గ్రామాల్లో సోమవారం విద్యుత్ కోత విధిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ నవీన్ తెలిపారు. విద్యుత్ తీగల మరమ్మతుల్లో భాగంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ప్రతి ఇంటికీ ఆన్‌లైన్ సర్వే

ఈడుపుగల్లు (కంకిపాడు): ఈడుపుగల్లులో ప్రతి ఇంటిని ఆన్‌లైన్ సర్వే చేయనున్నట్లు కార్యదర్శి జొన్నలగడ్డ మురళీకృష్ణ చెప్పారు. స్థానిక విలేకరులతో శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లా పంచాయతీ రాజ్ అధికారులు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా రెండు బృందాలను ఏర్పాటు చేశామన్నారు.

ఎంపీటీసీ సభ్యులకు వేతనాలు ఎప్పుడొచ్చేనో!?

పెనమలూరు: స్థానిక సంస్థలను బలోపేతం చేయాలని చూస్తున్న ప్రభుత్వం ఎంపీటీసీ సభ్యులకు ఇచ్చే గౌరవ వేతనాన్ని మరిచింది. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ వేతనాన్ని రూ.1000 నుంచి రూ.3000కు పెంచింది. ఎంపీపీలకు రూ.3000 నుంచి రూ.6000కు పెంచింది. జిల్లాలోనే అతిపెద్ద మండలమైన పెనమలూరులో 48 మంది ఎంపీటీసీ సభ్యులున్నారు. అయితే వారు ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. అధికార పార్టీ ఎంపీటీసీ సభ్యులైతే ప్రజా సమస్యల ఊసెత్తకుండా ఉత్సవ విగ్రహాల వలే ఉంటున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. ప్రతి సమావేశంలో గౌరవ వేతనాలు అందడం లేదని అధికారులను ఎంపీటీసీ సభ్యులు ప్రశ్నించడం, ప్రభుత్వం వద్ద బడ్జెట్ లేదని అధికారులు చెప్పడం ఆనవాయితీగా మారింది. ఏడాది నుంచి ఎంపీటీసీ సభ్యులు గౌరవ వేతనం అందక ఎదురు చూస్తున్నారు. అధికారులు పంపిన బిల్లు ట్రెజరీ వారు వెనక్కి పంపారని, ప్రభుత్వం వద్ద బడ్జెట్ నిల్ అంటూ సమాధానంతో అధికారులు ఎంపీటీసీ సభ్యులకు ఏం సమాధానం చెప్పలేక మౌనం వహిస్తున్నారు.



సాఫ్ట్ స్కిల్స్‌పై వర్క్‌షాపులో విద్యార్థులకు సూచనలిస్తున్న ఎల్.విజయానంద్

నైపుణ్యం, భావవ్యక్తీకరణతో ఉద్యోగావకాశాలు

ఉయ్యూరు: నైపుణ్యం, భావవ్యక్తీకరణ పెంపొందించుకుంటే ఉన్నత ఉద్యోగాలు పొందవచ్చని ఏపీ ఎస్ఎస్‌డీసీ ప్రతినిధి ఎల్.విజయానంద్ సూచించారు. ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాలలో కెరీర్ గైడెన్స్ సర్వీస్ సెల్, ఏపీ ఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో రెండు రోజులు జరిగిన సాఫ్ట్‌స్కిల్స్ వర్క్‌షాపు శనివారం ముగిసింది. దేనిలోనైనా ఆసక్తి కనబరిస్తే ప్రావీణ్యం వస్తుందని, మంచి ఉద్యోగాలకు విద్య ఒకటే సరిపోదని భావవ్యక్తీకరణ, వ్యక్తిత్వ వికాసం, నేర్పరి తనం అవసరమన్నారు. ఉద్యోగ సముపార్జనలో సాఫ్ట్ స్కిల్స్ ఎంతో ఉపయోగపడతాయన్నారు. దీనికి సంబంధించి పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ప్రిన్సిపాల్ కె.సత్యనారాయణ స్కిల్ డెవలప్‌మెంట్‌పై సూచనలు చేశారు. కెరీర్ గైడెన్స్ సర్వీస్ సెల్ మోహన్‌బాబు, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కంకిపాడు: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జి కార్యదర్శి ఐ.సుధాకర్‌బాబు కోరారు. స్థానిక విలేకరులతో శనివారం ఆయన మాట్లాడుతూ ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను తినొద్దన్నారు. ఇంటి పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామంలో పారిశుధ్య సమస్యలు లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని ప్రజలు కూడా సహకరించాలని కోరారు.



ఉయ్యూరు రైతు బజార్ ధరలు

టమాటా 40, వంకాయలు 26/22, బెండకాయలు 16, మిర్చి 21, కాకరకాయలు 10, బీరకాయలు 14, క్యాబేజి 19, క్యారెట్ 45, దొండకాయలు 22, బంగాళదుంపలు 14, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుడు 20, దోసకాయలు 12, సొరకాయ 10/8, పొట్లకాయ 10/8, అరటికాయ 8/7, చిక్కుడు 38/22, చామదుంపలు 25, ములగకాయ ఒకటి 6/5, కంద 24, ఆకుకూరలు కట్ట 2, బీట్‌రూట్ 23, కీరదోస 19, బీన్స్ 59, క్యాప్సికమ్ 48, చిలగడ దుంప 25, కొత్తిమీర కట్ట 10/5, పుదీనా 3/7, ముల్లంగి 8, బజ్జీమిర్చి 20, నిమ్మకాయలు డజను 14/12, కోడిగుడ్డు ఒకటి 3-75 (నిన్నటివి)

ఉపాధి ఒట్టిదే!

• సక్రమంగా పని చూపలేకపోతున్న అధికారులు • ఉపాధి నిధుల విడుదలలో జాప్యం
• ఇబ్బందుల్లో కూలీలు
• పట్టించుకోని పాలకులు

కంకిపాడు: వలసల నివారణకు అమలు చేస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యం నిర్వహణ లోపంతో నీరుగారిపోతోంది. జిల్లాలో జరుగుతున్న ఉపాధి పనుల్లో కంకిపాడు మండలం చివరి స్థానంలో ఉందంటే ఉపాధి పనులు ఈ మండలంలో ఎలా సాగుతున్నాయో అర్థమవుతోంది. కష్టపడి పని చేసినా సమయానికి కూలి డబ్బులు చెల్లించకపోవడంతో పేదలు పస్తులతో ఉండాల్సి వస్తోంది. మరో వైపు ఉపాధి కూలీలకు సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు గత రెండు నెలలుగా కూలి అందక ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే వారే లేరని వాపోతున్నారు. బ్యాంకు ఖాతాల్లో వేసిన కూలి డబ్బులను డ్వాక్రా రుణాలకు మినహాయించుకుంటున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని 20 గ్రామాల్లో 12 వేల పని దినాలకు రూ.17.75 లక్షలు కూలీలకు చెల్లించాల్సి ఉంది. అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు ఈ బిల్లుల సంగతి పట్టించుకున్న దాఖలాలు లేవు. దీనిపై ప్రశ్నిస్తే పని లేదని చెప్పి వెనక్కి పంపేస్తారేమోనన్న భయం ఉపాధి కూలీలను వెంటాడుతోంది.



మంతెనలో ఉపాధి పనుల్లో నిమగ్నమైన కూలీలు

పనిచేసినా కూలి అందక ఇబ్బందులు

మండలంలోని 20 గ్రామాలకు 18 గ్రామాల్లో పనులు జరుగుతున్నాయి. కంకిపాడు, చలివేంద్రపాలెం గ్రామాల్లో పని కల్పించటంలో అధికారులు విఫలమయ్యారు. మరోవైపు పని దినాలు కల్పించినా ఉపాధి కూలి, మస్టర్లు ఇవ్వడంలో కంప్యూటర్ ఆపరేటర్, టెక్నికల్ అసిస్టెంట్ ఇబ్బందులు పెడుతున్నారని కంకిపాడు దళితవాడకు చెందిన ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి కూలి ఇప్పించటంలో అధికారులు విఫలమవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈడుపుగల్లులో పనిచేసేందుకు ఉపాధి కూలీలు సిద్ధంగా ఉన్నా ఫీల్డ్ అసిస్టెంట్‌ను కూడా నియమించలేదు.

పూట గడవక పస్తులు



పనిచేసినా ఉపాధి బిల్లులు మంజూరు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఇంట్లో పూడ గడవటమే కష్టంగా మారింది. గత రెండు నెలలుగా ఉపాధి కూలి ఇవ్వలేదు. పనికి రావాలంటున్నారే తప్ప బిల్లులు ఎప్పుడిస్తారన్న దానిపై స్పష్టత లేదు.

- ఎం.వెంకటరత్నం, ఉప్పలూరు

ఇబ్బందులు పెడుతున్నారు



జూన్ నెల ఉపాధి బిల్లులు ఇప్పటి వరకు ఇవ్వలేదు. పనిదినాలు కల్పించటంలో కూడా అధికారులు పూర్తిగా విఫలమవు తున్నారు. సక్రమంగా పని దినాలు కల్పించటం లేదు. చేసిన పనిదినాలకు వేతనాలు అందించటం లేదు. ఇంకెందుకు ఉపాధి హామీ.

- దొప్పలపూడి రంజిత్‌కుమార్, యార్లగడ్డవారిగూడెం

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా



ఇటీవల మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ఉపాధి కూలి రావడం లేదని పార్టీ నాయకులు నా దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ద్వారా రాష్ట్ర మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి ఉపాధి కూలీల ఇబ్బం దులు పరిష్కరించేందుకు కృషి చేస్తాం.

- దేవినేని రాజా, ఎంపీపీ



జాయింట్ సీపీతో ఈడుపుగల్లు సర్పంచ్, ముస్లిం మత పెద్దలు

జాయింట్ సీపీకి ముస్లింల కృతజ్ఞతలు

ఈడుపుగల్లు (కంకిపాడు): ఈడుపుగల్లులో మసీదు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించడంలో కీలక భూమిక పోషించిన జాయింట్ సీపీ బి.వి.రమణకుమార్‌కు ముస్లిం మత పెద్దలు, మసీదు కమిటీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయనను కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ షేక్ మాబు సుభాని మాట్లాడుతూ ఈ నెల 11న ఈడుపుగల్లులో మసీదు తొలగించిన ప్రాంతాన్ని జాయింట్ సీపీ పరిశీలించారన్నారు. మసీదును రెవెన్యూ అధికారులు అక్రమంగా తొలగించారని ఆయన దృష్టికి తీసుకెళ్లగా మిగిలిన రెండు సెంట్ల స్థలంలో మసీదు నిర్మించుకునేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చి సీఎంతో రూ.30 లక్షలు మంజూరు చేయించారన్నారు. మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ సిద్ధయ్య, ముస్లిం మత పెద్దలు షేక్ బాషా, అల్లానబీ, హెచ్.ఎస్.బేగ్, మస్తాన్‌వలీ తదితరులు పాల్గొన్నారు.



గోతులు పడి నీరు నిలిచిన ముదునూరు - సాయిపురం రహదారి

గోతుల మయం.. సాయిపురం రహదారి

సాయిపురం (ఉయ్యూరు): సాయిపురం- ముదునూరు రహదారి గోతులమయంగా మారి వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా తయారైంది. రహదారిపై పెద్దపెద్ద గోతులుపడి వర్షపు నీరు నిలవడంతో ద్విచక్రవాహనాలపై వెళ్లేవారు గోతుల్లోపడి గాయాలపాలవుతున్నారు. పొలం పనులు జరుగుతున్న నేపథ్యంలో కూలీలను తీసుకెళ్లే వాహనాలతోపాటు, ఎరువులు తీసుకెళ్లేందుకు రైతులు నానా యాతన పడుతున్నారు. మరమ్మతులు చేసి రోడ్డుపై గోతులు పూడ్చాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.



రైతు బజార్‌లోకి వెళ్లే వీలులేకుండా నిలిపిన ద్విచక్ర వాహనాలు

అడ్డగోలు పార్కింగ్.. వినియోగదారులకు ఇక్కట్లు

ఉయ్యూరు: స్థానిక రైతు బజార్ ద్వారం వద్ద బస్టాండ్ ఆవరణలో అడ్డదిడ్డంగా నిలుపుతున్న వాహనాల వల్ల వినియోగదారులకు అసౌకర్యం కలుగుతోంది. బస్టాండ్ ఆవరణ నుంచి రైతు బజార్‌కు వెళ్లే దారిలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు అడ్డంగా నిలపడంతో దారి లేక వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే బస్టాండ్ అవుట్ గేట్ ముందు, ఆవరణలో పండ్లు, ఇతర ఆహార పదార్థాలు అమ్మేవారు వ్యాన్లు, ఇతర వాహనాలు నిలిపడంతో బస్టాండ్ పండ్ల మార్కెట్‌లా తయారైంది. బస్సులు బయటకు వెళ్లేందుకు దారి లేకుండా పోతుందని డ్రైవర్లు వాపోతున్నారు. అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపి అసౌకర్యం కలగజేస్తున్నా ఆర్టీసీ, రైతుబజార్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని వినియోగదారులు, బస్సు డ్రైవర్లు వాపోతున్నారు.



రైతు బజార్ ముందు బస్టాండ్ ఆవరణలో పండ్ల వ్యాపారులు

గుట్కా, ఖైనీల విక్రయదారుడి అరెస్టు

కంకిపాడు: గుట్కా, ఖైనీల విక్రయదారుడిని స్థానిక పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం కంకిపాడుకు చెందిన గుట్కా, ఖైనీ విక్రయదారుడు గుప్తా నుంచి రూ. 10 వేలు విలువైన గుట్కా, ఖైనీ ప్యాకెట్లను సీసీఎస్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు నమోదు చేసి కంకిపాడు పోలీసులకు అప్పగించారు. నిందితుడిని శనివారం కోర్టులో హాజరుపరిచారు.





ఉయ్యూరు, కంకిపాడులో అభ్యర్థులను ఇంటర్వ్యూలు చేస్తున్న అధికారులు, వివిధ బ్యాంకర్లు

కార్పొరేషన్ల రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

ఉయ్యూరు: నగర పంచాయతీ పరిధిలో బీసీ, కాపు కార్పొరేషన్ల రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నగర పంచాయతీ కార్యాలయంలో శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, రుణాల మంజూరు అభ్యర్థుల ఎంపిక కమిటీ సభ్యు డు రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రేపు

ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల రుణాలకు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పంచాయతీ కమిషనర్ శేఖర్‌రావు తెలిపారు.

కంకిపాడులో 120 మంది హాజరు

కంకిపాడు: ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ల రుణాల మంజూరుకు శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు.

మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన ఇంటర్వ్యూల్లో దరఖాస్తుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా సుమారు 110 మందికి గాను 290 మంది దరఖాస్తు చేసుకున్నారు.

అందులో కేవలం 120 మంది మాత్రమే హాజరయ్యారు. ఇన్‌చార్జి ఎంపీడీవో వేమూరి వెంకట రామకృష్ణ పర్యవేక్షించగా ఈవోఆర్డీ దివాకర్, కార్యదర్శులు బి.వెంకటేశ్వరరావు, సునీత, ఐ.సుధాకర్‌బాబు, ఆయా బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ ఆదివారం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ వెంకన్న ఆదివారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్

Click.. Post

వన్‌టౌన్, కుమ్మరిపాలెం, విద్యాధరపురం, భవానీపురం, కబేళా, పాలప్రాజెక్టు, కొత్తపేట, చిట్టినగర్, పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నెంబర్ 9700255566 -చిట్టినగర్

నరకమే...

- మలుపు వద్ద నిత్యం ప్రమాదాలే
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని కార్పొరేటర్
- గాయాల పాలవుతున్న వాహనదారులు



ప్రమాదకరంగా లేబర్ కాలనీకి వెళ్లే మలుపు రోడ్డు

కబేళా : సితార సెంటర్ నుంచి లేబర్ కాలనీలోకి వెళ్లే రోడ్డు మలుపులో రావాలంటేనే భయం వేస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఈ మలుపులో రోడ్డు పల్లంగా ఉండడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. సితార సెంటర్ నుంచి గొల్లపూడి వరకు ఇటీవల రోడ్డు విస్తరించారు. బైపాస్ రోడ్డు మెరకగా ఉండడంతో లేబర్ కాలనీలోకి వెళ్లాలంటే ఈ మలుపు వద్ద పల్లంగా ఉండి తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు విస్తరణ జరిగి ఏళ్ల గడుస్తున్నా అధికారులు మాత్రం ఇంతవరకు చర్యలు చేపట్ట లేదన్నారు. అక్కడి డ్రెయినేజీపై కల్వర్టు నిర్మించక పోవడంతో మరింత సమస్యగా ఉందనీ, తరుచు ద్విచక్ర వాహనదారులు లేబర్‌కాలనీలోకి వస్తుంటే అదుపు తప్పి పడి గాయాల పాలైన ఘటనలు ఉన్నాయని అంటున్నారు. వాహనాలు కిందకు వచ్చే టప్పుడు పడిపోతున్నారని, దానికి తోడు రాళ్లు తేలి బయటకు కన్పిస్తున్నాయని, పైకి రావాలన్నా ఇబ్బందిగానే వుందంటున్నారు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వృద్ధులు, పిల్లలు రాత్రి సమయంలో పడిపోతున్నారు

చిమటా గోపి, స్థానికుడు



బైపాస్ రోడ్డు మెరకగా ఉండడంతో ఈ మలుపు నుంచి లేబర్ కాలనీకి రావాలంటే వృద్ధులు, పిల్లలు నరకయాతన అనుభవిస్తున్నారు. రాత్రి సమయంలో పడిపోతున్నారు. సితార సెంటర్ వద్ద వన్ వే కావడంతో కుమ్మరిపాలెం వెళ్లే వాహనదారులు ఇటుగా వస్తున్నారు. నిత్యం తీవ్ర రద్దీగా ఉంటుంది.



ఫిర్యాదు చేసినా పట్టించుకోని కార్పొరేటర్

తుపాకుల రమణమ్మ, స్థానికురాలు

కార్పొరేటర్ బట్టిపాటి సంధ్యారాణికి దీనిపై ఫిర్యాదు చేసినా ఇంతవరకు పట్టించుకోలేదు. చూద్దాం... చేద్దాం... అనడం తప్ప ఏ మాత్రం స్పందించడం లేదు. నగర పాలక సంస్థ అధికారులకు తెలిపినా ఫలితం కన్పించడం లేదు.

సమస్యను పరిష్కరిస్తా

కార్పొరేటర్ సంధ్యారాణి

ఈ సమస్యపై కార్పొరేటర్ సంధ్యారాణిని 'ఆంధ్రజ్యోతి' వివరణ అడగ్గా త్వరలో పరిష్కరిస్తానని తెలిపారు.



భాష్యం స్కూల్‌లో జరిగిన ఎల్లో కలర్ డే వేడుకలో విద్యార్థులు

పసుపు రంగు భారతీయ సంస్కృతికి నిదర్శనం

కబేళా : పసుపు రంగు భారతీయ సంస్కృతిలో విశిష్ట స్థానాన్ని సంతరించుకుందని భాష్యం పాఠశాల జోనల్ ఇన్‌చార్జ్ నరసింహారావు అన్నారు. బైపాస్‌రోడ్డులోని భాష్యం స్కూలులో 'ఎల్లో కలర్ డే సెలబ్రేషన్'ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి హిందువూ పసుపును పవిత్రంగా భావిస్తారని, ఈ రంగు మంచికి నిదర్శనమన్నారు. విద్యార్థులు పసుపు రంగు దుస్తులు ధరించి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై.చంద్రయ్య, రత్నాకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంగా...

మొక్కలు నాటి పెంచాలి

- వనం-మనంలో కార్పొరేటర్లు



అన్నపూర్ణదేవి నగరపాలక సంస్థ స్కూల్ ఎదుట మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ సరిత

చిట్టినగర్ : హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంగా మొక్కలు నాటి పెంచాలని పలువురు కార్పొరేటర్లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'వనం-మనం'లో భాగంగా శనివారం పాతబస్తీలోని పలు డివిజన్ల పాఠశాలలు, కాలనీలు, రహదారుల వెంట మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. 34వ డివిజన్ కేటీరోడ్డు అన్నపూర్ణదేవి నగరపాలక సంస్థ స్కూల్ ఎదురుగా విద్యార్థులతో కలిసి కార్పొరేటర్ సుకాశి సరిత మొక్కలు నాటారు. 35వ డివిజన్ ఫైర్‌పేట ఎర్రకట్ట ప్రాంతంలో శానిటరీ అధికారులతో కలిసి కార్పొరేటర్ పూర్ణమ్మ మొక్కలు నాటారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ శానిటరీ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు స్థానికులు పాల్గొన్నారు.

29వ డివిజన్‌లో...



రెడ్డికాలనీ వాటర్‌ట్యాంక్ రోడ్డులో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ సంధ్యారాణి

కబేళా : ఊర్మిళనగర్, రెడ్డికాలనీ వాటర్ ట్యాంక్ రోడ్డులో 29వ డివిజన్ కార్పొరేటర్ బట్టిపాటి సంధ్యారాణి శనివారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కలు పెంచాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, మేస్త్రీ రామిరెడ్డి, బి.శివ పాల్గొన్నారు.

బాబోయ్ కేఆర్ మార్కెట్...

- వ్యాపారస్తులు, వినియోగదారుల ఇక్కట్లు



మార్కెట్‌లో పేరుకున్న చెత్తకుప్పలు

వన్‌టౌన్ : పాతబస్తీలోని కాళేశ్వరరావు మార్కెట్‌లో చెత్త, వ్యర్థాలు సకాలంలో తొలగించకపోవడంతో పేరుకు పోతున్నాయి. దీంతో వ్యాపారస్తులు, వినియోగదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మార్కెట్ గ్రౌండ్‌ఫ్లోర్‌లో సుమారు 140ప్లాట్ ఫారాల దుకాణాలు న్నాయి. వాటి సమీపంలో కార్పొరేషన్ డ్రెయినేజీ, సులభ్‌కాంప్లెక్స్ ఉన్నాయి. ప్లాట్‌ఫారాల వద్దే కుళ్లిన కూరగాయలు, ఆకుకూరలను పడేస్తున్నారు. వీటిని పారిశుధ్య సిబ్బంది తొలగించక పోవడంతో కొద్దిపాటి వర్షానికే కాల్వ నిండి కొట్టుకొచ్చి మార్కెట్ ఆవరణలోకి వస్తున్నాయి.

శానిటేషన్ సిబ్బందికి చెబుతున్నా పట్టించుకోవడం లేదని మార్కెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.కృష్ణ ఆరోపిస్తున్నారు. సులభాకాంప్లెక్స్‌ను తొలగించమని సంబంధిత కార్పొరేషన్ అధికారులకు వినతిపత్రాలు అందజేసినా పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విజయవాడ, ఆంధ్రజ్యోతి : వివిధ ప్రాంతాల్లో ఆదివారం ఆదివారం ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ మురళీమోహన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాళేశ్వరరావురోడ్డు, దుర్గయ్యవీధి, మల్లాదివారివీధి, మ్యూజియం రోడ్డు, గోపాలరెడ్డి రోడ్డు, కోదండరామిరెడ్డి రోడ్, ప్రకాశం రోడ్‌ల్లో నిర్ధారిత సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన వివరించారు.

సీఎం సహాయ నిధి అనుమతి పత్రాలు అందజేత



సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన అనుమతి పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే జలీల్‌ఖాన్

వన్‌టౌన్ : ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన అనుమతి పత్రాలను శనివారం పాతబస్తీలో ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ తన కార్యాలయంలో రోగులకు అందజేశారు. పంజాసెంటర్ జడా పాపయ్య వీధిలో ఉంటున్న షేక్ ప్యారి బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడడంతో ఆమెకు మెరుగైన వైద్యం కోసం రూ.1,40,000లు, భీమనవారిపేట విశ్వబ్రాహ్మణవీధికి చెందిన జి.కార్తీక్ కండరాల బలహీనతతో బాధపడుతుండగా ఆయనకు రూ.1,00,000లను మంజూరు చేశారు. కంసాలిపేటకు చెందిన షేక్ ఆషా ఎడమకన్ను రెటీనా దెబ్బతినడంతో రూ.44,800లు మంజూరయ్యాయి. అనుమతి పత్రాలను ఎమ్మెల్యే బాధితులకు అందజేశారు.



ప్రైవేట్ మరుగుదొడ్ల వద్ద క్యూ

- అధ్వానంగా ఉచిత దొడ్లు

వన్‌టౌన్ : పాతబస్తీలో పలు ప్రాంతాల్లోని ప్రైవేట్ మరుగుదొడ్ల వద్ద జనం క్యూ కడుతున్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు అధ్వానంగా మారాయి. దీంతో డబ్బులు చెల్లించి ప్రైవేట్ మరుగుదొడ్లకు జనం వెళ్తున్నారు. పాతబస్తీకి వివిధ పనుల నిమిత్తం ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారి నిమిత్తం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో భావన్నారాయణవీధి, ఆర్.ఆర్.అప్పారావువీధి, వస్త్రలత వెనుక, దళవాయి సుబ్బారామయ్య నగరపాలక సంస్థ స్కూల్ వద్ద, చిట్టూరి కాంప్లెక్స్ సమీపంలోని గాంధీపార్కువద్ద, చల్లారాజువీధి తదితర ప్రాంతాల్లో ఉచిత మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. వాటితోపాటు చిట్టూరి కాంప్లెక్స్ సమీపంలోని పులిపాటివారివీధి, లోబ్రిడ్జి వలు ప్రాంతా ల్లోని మరుగుదొడ్ల నిర్వహణను కార్పొరేషన్ అధికారులు పలు ప్రైవేటు సంస్థలకు అనుమతి ఇచ్చారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మరుగుదొడ్లపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అధ్వానంగా మారాయి. దీంతో ప్రైవేట్ సంస్థ నిర్వాహకులు రూ.2, 5లు చొప్పున వసూలు చేస్తున్నారు.

అగ్రిగోల్డ్ ఆస్తుల జప్తులో తాత్సారం ఎందుకు : సీపీఐ నగర కార్యదర్శి శంకర్

చిట్టినగర్ : బోర్డు తిప్పేసిన అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను జప్తు చేసి ఖాతాదారులకు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించినా, ప్రభుత్వం తాత్సారం చేయడంలో అంతర్యం ఏమిటని అగ్రిగోల్డ్ బాధితుల సంఘం గౌరవ అధ్యక్షుడు, సీపీఐ నగర కార్యదర్శి దోనిపూడి శంకర్ ప్రశ్నించారు. గొల్లపాలెంగట్టు సాయిబాబు గుడి ప్రాంతంలో శనివారం జరిగిన బాధితుల సమావేశంలో మాట్లాడుతూ కోర్టు ఆదేశించినా సంస్థ ఆస్తులు వేలం వేయ కుండా కాలం గడిపి బినామీ పేర్లతో చౌకగా కొట్టేయడానికి ప్రభుత్వ పెద్దలు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఖాతాదారులకు, ఏజెంట్లకు రావాల్సిన సొమ్ము వచ్చేంతవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. సమావేశంలో అగ్రిగోల్డ్ ఖాతాదార్లు, ఏజం ట్ల వెల్ఫేర్ ఆసోసియేషన్ నేతలు కె.రాము, మురళి, సీపీఐ నేతలు తాడిపైడియ్య, టి.వెంకటేశ్వరరావు, బాధితులు పాల్గొన్నారు.



రోడ్డు మధ్యలో నిలబడి టిఫిన్ చేస్తున్న జనం



స్తంభించిన ట్రాఫిక్

రోడ్డుపైనే వ్యాపారం!

● భావన్నారాయణ వీధిలో స్తంభించిన ట్రాఫిక్
● పాదచారులు, స్థానికుల ఇక్కట్లు

వన్‌టౌన్ : ట్రాఫిక్ పోలీసుల ఆదేశాలను ఉల్లంఘిస్తూ పాతబస్తీలో రోడ్డుపైనే వ్యాపారం నిర్వహిస్తున్నాడు. దీంతో ఆ రోడ్డు ట్రాఫిక్‌తో స్తంభించి, పాదచారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.

భావన్నారాయణ వీధిలో చిట్టూరి కాంప్లెక్స్ సమీపంలో హోటల్ వ్యాపారి హోటల్‌కు సంబంధించిన సామాన్లు రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేస్తున్నాడు. కస్టమర్లు రోడ్డు మధ్యలో నిలబడి టిఫిన్ చేయడంతో వాహనదారులు, పాదచారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఈ సమస్యపై వన్‌టౌన్ ట్రాఫిక్ పోలీసులు అతడికి జరిమానా విధించినప్పటికీ, యథావిధిగా రోడ్డుపైనే వ్యాపారం చేస్తూ ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాడు. ఈ వ్యాపారి వ్యవహారంపై స్థానికులు ప్రశ్నించగా, వారిని అసభ్యకరంగా దూషిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం
కె.మహేంద్ర, వన్‌టౌన్ ట్రాఫిక్ సీఐ

రోడ్డుపై వ్యాపారం చేస్తున్న హోటల్ నిర్వాహకుడిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని, వన్‌టౌన్ ట్రాఫిక్ సీఐ కె.మహేంద్ర 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. పాతబస్తీలో ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ రోడ్లను అక్రమించుకుని వ్యాపారాలు చేస్తున్న వారికి కౌన్సెలింగ్ ఇచ్చి తరువాత వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.



మురుగు ప్రవాహానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తున్న నగర కమిషనర్ నివాస్

జక్కంపూడి కాలనీ వాసులకు
మౌలిక సదుపాయాలు కల్పించండి

● నగర కమిషనర్ నివాస్

చిట్టినగర్ : జక్కంపూడి హౌసింగ్ కాలనీ వాసులకు పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని నగర కమిషనర్ జె.నివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానికుల అభ్యర్థన మేరకు బ్లాక్ మధ్య ఖాళీ స్థలంలో ఫ్లోరింగ్ వేయడానికి అంచనాలు రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఆయన శనివారం ఇంజనీరింగ్, ప్రజా రోగ్య అధికారులతో కలిసి కాలనీలో చేపట్టిన అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని పలు సూచినలు చేశారు. కాలనీలో యూజీడీ మాన్‌హోల్స్ పొంగిపొర్ల కుండా ఎయిర్‌టెక్ ద్వారా శుభ్రం చేస్తున్నట్లు అధికారులు వివరించగా, మూతల్లేని వాటికి నాణ్యత కలిగిన సీసీ మూతలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వాటర్‌ట్యాంక్‌లపై కూడా మూతల ఏర్పాటు చేయాలని ఆదేశించిగా, వాటిలో సుమారు 25 పూర్తిగా పాడైపోయినట్లు అధికారులు తెలిపారు. వాటిని వెంటనే తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. బ్లాక్ మధ్య వర్షం నీరు నిలవడాన్ని గమనించి వివరణ కోరగా బ్లాక్‌లపై భాగం నుంచి నాలుగు అంగుళాల పైపు ద్వారా నీరు వస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఈఈ కోటేశ్వరరావు, డీఈలు రంగారావు, ఎ.ఎన్.ఎస్.ప్రసాద్, సీనియర్ మెడికల్ ఆఫీసర్ ఇక్బాల్ హుస్సేన్, అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా శివకల్యాణం

చిట్టినగర్ : మహాలక్ష్మి దేవస్థానంలో జరుగుతున్న మహాలక్ష్మి యాగ సహిత శివ కల్యాణం రెండో రోజు శనివారం వైభవంగా జరిగింది. అమ్మవారి ఉత్సవమూర్తిని అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. ఉదయం ఆరు గంటలకు నిత్యపూజ, మండప పూజ తొమ్మిది గంటలకు సహస్ర మోదక లక్ష్మీ గణపతి హోమం జరిగింది. సాయంత్రం మూడు గంటలకు చండీహోమం అనంతరం పంచహారతులు నిర్వహించారు. ఉభయదాతలతోపాటు భక్తులు పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోతిన బేసికంతేశ్వరుడు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు(పీసీ), జి.శ్రీను పాల్గొన్నారు.



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆదివారం నగరంలో ఉండరు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారం నిమిత్తం వెళ్లారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్
Click.. Post

సింగ్‌నగర్, పాయకాపురం, సత్యనారాయణపురం, గాంధీనగర్, మధురానగర్, గవర్నర్‌పేట, సూర్యారావుపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నెంబర్ 8885972333 -సత్యనారాయణపురం



వాంబేకాలనీ ప్రధాన రోడ్డులో మొక్కలు నాటిన ప్రజారోగ్యశాఖ సిబ్బంది

చెత్త తొలగించారు... మొక్కలు నాటారు

● వాంబేకాలనీ ప్రధాన రోడ్డుకు మోక్షం

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

అజిత్‌సింగ్‌నగర్ : చెత్త, వ్యర్థాలతో ఉండే వాంబేకాలనీ ప్రధానరోడ్డుకు మోక్షం లభించింది. ఈ రోడ్డు పరిస్థితిని ఆంధ్రజ్యోతి వెలుగులోకి తీసుకురావడంతో స్పందించిన డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ చెత్త, వ్యర్థాలు, బాబ్‌కట్ యంత్రం సాయంతో రోడ్డు వెంబడి ఉన్న పిచ్చిమొక్కలు, పచ్చగడ్డిని తొలగింపజేశారు. 'వనం-మనం'లో భాగంగా శనివారం రోడ్డు వెంట మొక్కలు నాటి, వాటి సంరక్షణ నిమిత్తం ట్రీగార్డులు ఏర్పాటు చేశారు. డంపర్‌బిన్‌లు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

మరికొన్ని మరుగుదొడ్లు నిర్మించరూ...

సత్యనారాయణపురం : కార్పొరేట్‌కు దీటుగా ఫలితాలు సాధిస్తూ, నగర పాలక సంస్థ పాఠశాలల్లో జిల్లాలోనే అత్యధిక విద్యార్థులున్న ఏకేటీపీఎం పాఠశాలలో సరిపడా మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. సత్యనారాయణపురం సర్కిల్ టూ కార్యాలయం పక్కనే ఉన్న ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఉన్నత పాఠశాలలో 1500 మందికి పైగా విద్యార్థులున్నారు. ప్రస్తుతం 40 తరగతి గదులు న్నాయి. అందుకు సరిపడా మరుగుదొడ్లు మాత్రం లేవు. దీంతో విద్యార్థినుల పరిస్థితి దారుణంగా ఉంది. పాఠశాలలో సుమారు 700 మందికి పైగా విద్యార్థినులున్నా వారికి కేవలం మూత్ర శాలలు, మరుగు దొడ్లు మొత్తం ఏడు మాత్రమే ఉన్నాయి. అవి సరిపోక పోవడంతో కొత్తవాటిని ఏర్పాటు చేయాలని విద్యార్థినులు కోరుతున్నారు.



చెత్తతో అధ్వానంగా ఉన్న ప్రశాంతి నగర్ రోడ్డు

ఇవి రోడ్లా! చెత్తకుప్పలా...?

నగర పాలక సంస్థ సిబ్బంది నిర్వాకం వల్ల శివారుల్లోని పలు వీధులు చెత్తకుప్పల్లా తయారయ్యాయి. పారిశుధ్య సిబ్బంది చెత్తాచెదారాన్ని డంపర్‌బిన్‌లకు చేర్చాల్సిందిపోయి రోడ్ల పక్కన వేస్తున్నారు. వాటిని తొలగించకపోవడంతో నిల్వవుండి పోతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శాంతినగర్, ప్రశాంతినగర్, దేవినేని గాంధీపురం ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. దీంతో వీధికుక్కల సంచారం ఎక్కువ అవుతోందని, తీవ్ర దుర్గంధం కూడా వ్యాపిస్తోందని, ఏ విధమైన అంటు రోగాలు వ్యాపిస్తాయోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రోడ్లను శుభ్రం చేయాలని కోరుతున్నారు.

- పాయకాపురం



సింగ్‌నగర్ యార్డు రోడ్డులో ఉపయోగించని జీప్లస్‌త్రీ గృహాల్లోకి వెళ్తున్న ఆకతాయిలు



వాంబేకాలనీ రోడ్డులో అసంపూర్తిగా ఉన్న జీప్లస్‌త్రీ గృహాలు

అల్లరిమూకలు, గంజాయి బ్యాచ్‌కు అడ్డా...

● అసాంఘిక శక్తులకు షెల్టర్ జోన్‌గా... అసంపూర్తి జీప్లస్‌త్రీ గృహాలు ● అజిత్‌సింగ్‌నగర్-పాయకాపురం పీఎస్‌లకు సరిహద్దు ప్రాంతం

అజిత్‌సింగ్‌నగర్ : పేదలకు గూడు కల్పించే లక్ష్యంగా అజిత్‌సింగ్‌నగర్ యార్డు రోడ్డు, వాంబేకాలనీ ప్రాంతాల్లో నిర్మించ తలపెట్టిన జీప్లస్‌త్రీ గృహ సముదాయాలు అసాంఘిక శక్తులకు షెల్టర్ జోన్‌గా మారాయి.

జేఎన్ఎన్‌యూఆర్ఎం పథకంలో పనులు ప్రారంభించిన ఇళ్లు అసంపూర్తిగా మిగిలిపోవడంతో సింగ్‌నగర్, వాంబేకాలనీ ప్రాంతాలకు చెందిన అల్లరిమూకలు, గంజాయి బ్యాచ్‌లకు కేంద్రంగా మారాయి. అజిత్‌సింగ్‌నగర్-పాయకాపురం పోలీస్‌స్టేషన్లకు సరిహద్దు ప్రాంతమైన ఈ అసంపూర్తి గృహాలపై పోలీస్ నిఘా కొరవడడమే వారి పాలిట వరంగా మారింది.

ఇక్కడ నిర్మాణాలు పూర్తయిన బ్లాకుల్లో కాపలాదారులు ఉన్నప్పటికీ అంపూర్తిగా ఉన్న బ్లాకులకు లేకపోవడంతో పగలు, రాత్రి సమయాల్లో గంజాయి బ్యాచ్ ఇక్కడ పూటుగా గంజాయి తాగి రోడ్లపైకొచ్చి వీరంగం చేస్తున్నారు. సింగ్‌నగర్, లెనిన్‌సెంటర్ రోడ్డు, వాంబేకాలనీ రైల్వేట్రాకు రోడ్డు పరిసరాల్లో రాత్రి సమయం లో ఒంటరిగా వెళ్లాలంటే స్థానికులు హడలెత్తిపోతునారు.

మూడునెలల క్రితం వాంబేకాలనీ జీప్లస్‌త్రీ గృహాల వద్ద భార్యను భర్త హతమార్చి, భవనం వెనుక పూడ్చివేశాడు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు భర్తను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణలో విషయం తెలిసి ఖంగుతిన్నారు. ఈ ఘటన అప్పట్లో అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సంచలనం రేకెత్తించింది. ఇలాంటి కీలక సంఘటన జరిగిన సందర్భంలో సరిహద్దులు చూసుకుని పోలీసులు పరుగులు పెట్టడం మినహా సాధారణ రోజుల్లో అసంపూర్తి నివాసాలపై నిఘా గాలికొదిలేయడంతో అల్లరిమూకలు, గంజాయి, పేకాటబ్యాచ్‌లకు స్థావరాలుగా మారాయి.

ఇప్పటికైనా అజిత్‌సింగ్‌నగర్, పాయకాపురం పోలీసులతోపాటు టాస్క్‌ఫోర్స్ ప్రత్యేక దృష్టిపెట్టి అసాంఘిక శక్తుల నుంచి ఉపశమనం కలిగించాలని శివారువాసులు కోరుతున్నారు.



ఇరుకుగా ఉన్న వంతెన

అధ్వానంగా ఏలూరు కాల్వ వంతెన

గాంధీనగర్ : ఆటోలు, ద్విచక్ర వాహనాల రాకపోకల కోసం ఇరవైఏళ్ల క్రితం నిర్మించిన వంతెన పరిస్థితి అధ్వానంగా మారింది. గాంధీనగర్ జింఖానా మైదానం రోడ్డు నుంచి బాప్టిస్ట్ నగర్‌ను కలుపుతూ ఏలూరు కాల్వపై నిర్మించిన వంతెనపై ఆటోలు కూడా సక్రమంగా రాకపోకలు సాగించలేని పరిస్థితి. వంతెనపై ఉన్న ఫుట్‌పాత్‌లు పనికిరాకుండా పోయాయి. ఒకవైపు మంచినీటిపైపు వేయగా, మరోవైపు ఉన్న ఫుట్‌పాత్ శిథిలావస్థకు చేరుకుంది. వంతెన ఇరువైపులా ఉన్న డివైడర్‌లపై పిచ్చి మొక్కలు మొలిచాయి. వంతెన ప్రారంభంలోని ఫుట్‌పాత్ కొంత భాగం పూర్తిగా దెబ్బతింది. ఇరవై ఏళ్ల క్రితం నాటి జనాభాకు అనుగుణంగా నిర్మించిన ఈ వంతెన ప్రస్తుత రద్దీని తట్టుకోలేకపోతోంది. వంతెనకు మరమ్మతులు చేసి, ఫుట్‌పాత్‌లను తొలగిస్తే, కనీసం ఆటోలైనా సజావుగా రాకపోకలు సాగించగలుగుతాయి. అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టాలని స్థానికులకు కోరుతున్నారు.



ధ్వంసమైన ఫుట్‌పాత్



డివైడర్‌పై పిచ్చిమొక్కలు

బాబోయ్... బీఆర్టీఎస్ రోడ్డులో ప్రయాణమా!

● అజాగ్రత్తగా ఉంటే అంతే సంగతులు ● కాల్వ మరోవైపు కూడా చప్టాలు నిర్మించాలి ● ఫుట్‌పాత్ రోడ్డుకన్నా ఎత్తు పెంచాలి

సత్యనారాయణపురం : బీఆర్టీఎస్ రోడ్డులో ప్రయాణమంటే ద్విచక్ర వాహనదారులు భయపడుతున్నారు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా డ్రెయిన్‌లో పడే అవకాశం ఉంది. రోడ్డుకు ఇరువైపు లా డ్రెయిన్లు నిర్మించారు. అవి సుమారు 12 అడుగులు లోతు ఉన్నాయి. రోడ్డుకు ఒకవైపు సీతన్నపేటగేటు నుంచి ఫుడ్‌జంక్షన్ వరకూ కాల్వపై చప్టాలు వేసి ఫుట్‌పాత్‌ను టైల్స్‌తో నీట్‌గా చేశారు. పర్వతనేని ఉపేంద్ర చౌక్ నుంచి భానునగర్ జంక్షన్ వరకూ చప్టాలు వేయకుండా వదిలేశారు. ఈ డ్రెయిన్ కొన్నిచోట్ల రోడ్డుకు సమాంతరంగా, మరోచోట అర అడుగు ఎత్తులో ఉంది. దీంతో వాహనదారులకు కాల్వ ఉన్న విషయమే తెలియడం లేదు. వెనుక వస్తున్న వాహనానికి దారి ఇచ్చేందుకు రోడ్డు చివరకు వస్తే అదుపు తప్పి అందులో పడుతున్నారు. రాత్రి సమయంలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. రెండు రోజుల క్రితం ఓ వ్యక్తి కాల్వలో పడి గాయాల పాలయ్యాడు. అటు వెళ్తున్న వారు గమనించి వెంటనే అతన్ని కాపాడారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాల్వపై చప్టాలు వేసి ఫుట్‌పాత్ రోడ్డుకన్నా ఎత్తులో నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు.



రోడ్డులో ఒకవైపే డ్రెయిన్‌పై ఫుట్‌పాత్ నిర్మించి వేసిన టైల్స్



కాల్వలో పడిన బైక్ (పాత చిత్రం), రోడ్డుకు కొద్ది ఎత్తులో ఉన్న డ్రెయిన్



గోతుల మయంగా రాజీవ్‌నగర్, కండ్రిక రోడ్డు

పాయకాపురం : రాజీవ్‌నగర్, కండ్రికకాలనీల మధ్య రహదారి గోతులమయంగా మారింది. దీంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు మరమ్మతులు చేపట్టడంలేదని స్థానికులు వాపోతున్నారు. వర్షాల కారణంగా గోతుల్లో నీరునిలిచి భారీవాహనాలు, బస్సుల రాకతో మరింత అధ్వానంగా తయారైం దని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో గోతులు కన్పించక ద్విచక్రవాహనదారులు పడిపోతున్నారని, సమస్యపై ఇకనైనా అధికారులు స్పందించి రహదారికి మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.




ప్రభుత్వ ముద్రణాలయం రోడ్డులో ఏలూరు కాల్వ వెంట ఆక్రమణలు తొలగింపు, మళ్లీ వెలిసిన గేదెల పాకలు

ఆక్రమణలు తొలగించారు... సుందరీకరణ మరిచారు

● అభివృద్ధి నోచుకోని ఏలూరు కాల్వగట్టు ● గేదెల పాకలతో పరిసరాలు అపరిశుభ్రం

అజిత్‌సింగ్‌నగర్ : కాల్వగట్ల సుందరీకరణ పేరుతో ఐదేళ్ల క్రితం ఏలూరు కాల్వగట్టు వెంట (ప్రభుత్వ ముద్రణాలయం రోడ్డులో) ఆక్రమిత నివాసాలను గత ప్రభుత్వం తొలగించింది. వారికి జక్కంపూడిలో నిర్మించిన జీప్లస్‌త్రీ గృహాల్లోని ప్లాట్లను కేటాయించారు. అక్కడితో పని అయిపోయిందని గత ప్రభుత్వం చేతులు దులుపుకుంటే, టీడీపీ అధికారం చేపట్టి మూడేళ్లు కావస్తున్నా కాల్వగట్ల సుందరీకరణపై దృష్టి పెట్టకపోవడంతో సంబంధిత స్థలాల్లో గేదెల పాకలు వెలిశాయి.

ముత్యాలంపాడు ప్రభుత్వ ముద్రణాలయం నుంచి మధురానగర్ వంతెన వరకూ ఉన్న ఏలూరు కాల్వగట్టున స్థానికులు గేదెల పాకలు వేసి ఆక్రమించారు. దీంతో పరిసరాలు అస్తవ్యస్తంగా మారాయి. ముత్యాలంపాడు, సత్యనారాయణపురం, దేవీనగర్, గాంధీనగర్ వాసులకు మధురానగర్ ప్రధాన రహదారి. ఈ రోడ్డుపై రాకపోకలు సాగించాలంటే ముక్కుమూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పాకలు తొలగించకుండా కార్పొరేషన్ నిర్లక్ష్యం వహిస్తే వాటికి కూడా పునరావాసం కల్పించమని ఆక్రమణదారులు అడిగినా ఆశ్చర్యపోనక్కర్లేదు. అప్పటివరకు అధికారులు కాలయాపన చేయకుండా కాల్వగట్టు సుందరీకరణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



వర్షం నీటితో బురదగా మారిన ఐతా రాములు మున్సిపల్ స్కూల్ మైదానం

వర్షం వస్తే చిత్తడే...!

● బురదమయంగా పాయకాపురంలోని పాఠశాలలు



బురదలోనే స్కూల్‌కు వస్తున్న విద్యార్థులు

పాయకాపురం : పాయకాపురంలోని పలు నగర పాలక సంస్థ పాఠశాలలు వర్షాలు వస్తే చిత్తడిగా మారుతున్నాయి. గట్టి గా వర్షంవస్తే కొన్ని పాఠశాలలు మూతపడే పరిస్థితి కన్పిస్తోంది. పాఠశాలల మైదానాలు బురదమయంగా మారడంతో విద్యార్థు లు అగచాట్లు పడుతున్నారు. శాంతినగర్, రాజీవ్‌నగర్, కండ్రికకాలనీ, ఎల్‌బీఎస్‌నగర్, ప్రకాష్‌నగర్ ప్రాంతాల్లోని అన్ని పాఠశాలల పరిస్థితి ఇలానే కనిపిస్తోంది. ఇదే పరిస్థితి సర్వసాధారణమైపోయింది. వర్షాలు కురిసిన సమయాల్లో మైదానాన్ని మెరకచేయిస్తామంటూ చెబుతున్న అధికారులు మరో ఏడాది వరకు కనిపించరు. భారీ వర్షం కురిస్తే పాఠశాలలు రెండు, మూడు రోజులు ఉండవని, దీంతో విద్యార్థుల చదువునకు ఆటంకం ఏర్పడు తోందని తల్లిదండ్రులు వాపోతున్నారు.



ఎమ్మెల్యే డైరీ

గద్దె రామ్మోహన్ ఆదివారం ఉదయం గుంటూరు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యాలయంలో ఉండరు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఆదివారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు

అడ్డదిడ్డంగా పార్కింగ్

- సాయిబాబా గుడి రోడ్డులో ట్రాఫిక్ ఇక్కట్లు
- ప్రత్యామ్నాయ స్థలం ఉన్నా రోడ్డు మీదే పార్కింగ్
- నిద్రపోతున్న టౌన్ ప్లానింగ్ విభాగం

మొగల్రాజపురం : స్టెల్లా కళాశాల సమీపంలోని సాయిబాబా గుడి రోడ్డులో అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్‌తో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పండగ రోజుల్లో, గురువారం రోజు మరీ ఇబ్బందిగా ఉంటోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుడికి వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్‌కు స్థలం కేటాయించినా అందులో వాహనాలు నిలపడం లేదు. ఆ స్థలంలో పిచ్చి చెట్లు పెరిగి నిరూపయోగంగా మారింది.

సాయిబాబా గుడికి గతంలో దక్షిణం వైపున 391 గజాల సొంత స్థలం ఉంది. అక్కడ వాహనాలు పార్కింగ్ చేసే వారు. దీనివల్ల ఆర్టీసీ కాలనీ వాసులు సర్వీస్ రోడ్డులోకి రావడానికి దారి ఉండేది కాదు. కాలనీవాసులు ఈ స్థలాన్ని రోడ్డుగా మార్చడానికి గుడి సంబంధికులతో చర్చలు జరిపారు. మొదట ఇవ్వడానికి నిరాకరించి గుడి సంబంధీకులు కోర్టుకు వెళ్లారు. తరువాత ఇరు పక్షాలు అంగీకారానికి వచ్చి గుడి పక్కన ఉన్న పార్కింగ్ స్థలంలో 340 గజాలను కార్పొరేషన్‌కు రోడ్డు నిర్మాణానికి ఇవ్వడానికి అంగీకరించారు. దానికి బదులు ఆదే రోడ్డులో కార్పొరేషన్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న ఖాళీగా ఉన్న స్థలం 282 గజాలను కోర్టు ద్వారా గుడి సంబంధికులకు పార్కింగ్ కోసం ఇచ్చారు. ఇదంతా నగర మేయర్‌గా టి. వెంకటేశ్వరరావు ఉన్నప్పుడు జరిగింది. ఈ స్థలంలో భక్తులు మొదట్లో వాహనాలు పార్కింగ్ చేసే వారు. తరువాత ఏమైందో ఏమో మరలా పార్కింగ్ గుడి పక్కనే చేస్తున్నారు. ఈస్థలంలో పిచ్చి చెట్లు పెరిగి నిరూపయోగంగా మారింది.



సాయిబాబా గుడి గోడ పక్కన పార్కింగ్

ట్రాఫిక్ స్తంభన



నిత్యం ఇదే పరిస్థితి

పార్కింగ్ నిమిత్తం కార్పొరేషన్ ఇచ్చిన స్థలంలో పెరిగిన మొక్కలు



● ఆక్రమణలు

గుడి గోడకు అనుకుని భక్తుల వాహనాలు ఒక వైపు ఉంటే కాస్త ముందుకు వెళితే గుడికి పక్కనే ఉన్న అపార్టుమెంట్ ముందు పూలకొట్లు, కొబ్బరి కాయలు అమ్మే దుకాణాలు రోడ్డు మీదకు చొచ్చుకు వచ్చాయి. ఇలా రెండు వైపులా ఆక్రమణలు పెరగడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని స్థానికులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం వారికి ఈ ఆక్రమణలు కనిపించక పోవడం గమనార్హం.

● ఆగిన డ్రెయిన్ నిర్మాణం

ఆర్టీసీ కాలనీలో ఇటీవలే స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టారు, కానీ సాయిబాబా గుడి ప్రాంతంలో మాత్రం అపేశారు. కారణం రోడ్డు గుడి ప్రహరీ ఎక్కడో తెలియక కాంట్రాక్టర్ పనులు చేయడం లేదు. డ్రెయిన్ నిర్మాణం పూర్తయితే ఈ రోడ్డుకు మరమ్మతులు చేయాల్సి ఉంది.

కార్పొరేషన్ తీర్మానాన్ని అమలు చేయాలి



సాయిబాబా గుడి పక్కన రోడ్డు విస్తరణ, డ్రెయిన్ నిర్మాణానికి సర్వే చేసి మార్కింగ్ చేయాలి. రోడ్డు మీదే వాహనాల పార్కింగ్ చేస్తుండటంతో పనులు ముందుకు సాగడం లేదు. 1997లో కార్పొరేషన్ చేసిన తీర్మానం ప్రకారం పార్కింగ్ స్థలం వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ నివాస్ దృష్టికి తీసుకెళతా. ఆక్రమణలు, ట్రాన్స్‌ఫార్మర్ తొలగిస్తే రోడ్డు వెడల్పు సమస్య వుండదు.

జాస్తి సాంబశివరావు, కార్పొరేటర్

హీమోఫిలియా ప్రమాదకరం



మాట్లాడుతున్న చిన్నపిల్లల వైద్యుడు రవికుమార్

బెంజిసర్కిల్ : హీమోఫిలియా వ్యాధి ప్రమాదకరమైందని దీనిపై అవగాహన పెంచుకోవాలని ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు పి.రవికుమార్ అన్నారు. వాసవ్య నర్సింగ్ హోమ్‌లో హీమోఫిలియా అంశంపై శనివారం అవగాహన సదస్సు జరిగింది. రవి కుమార్ మాట్లాడుతూ ఇది వంశపారంపర్యంగా సంక్రమిస్తుందన్నారు. ఏదైనా దెబ్బ తగిలితే అదుపు లేకుండా అధిక రక్తస్రావమై ప్రాణానికి ముప్పు కలుగుతుందని తెలిపారు. రక్తం గడ్డ కట్టేటట్లు చేసి రక్తస్రావం కాకుండా చేసే ప్రోటీను తయారు చేసే జీన్ లోపించడం వల్ల హీమోఫిలియా వస్తుందన్నారు. చంటి పిల్లలు చిన్నదెబ్బ తగిలినా తట్టుకోలేకపోవడం, దెబ్బ తగిలిన చోట గడ్డగా తయారవడం, నొప్పితో విలవిలలాడుతారని తెలిపారు. అదుపులేకుండా రక్తస్రావం, కండరాలు, కీళ్లు వాచి పోవడం హీమోఫిలియా లక్షణాలని, ఏదో ఒక సందర్భంలో రక్తం ఎక్కించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రవికుమార్ తెలియజేశారు. తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లయితే అందరిలాగానే పూర్తి కాలం జీవిస్తారన్నారు. డాక్టర్ జి.సమరం, మారు, ఓలాస్ గోరా తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శివ కల్యాణం

చిట్టినగర్ : మహాలక్ష్మి దేవస్థానంలో జరుగుతున్న మహాలక్ష్మి యాగ సహిత శివ కల్యాణం రెండో రోజు శనివారం వైభవంగా జరిగింది. అమ్మవారి ఉత్సవమూర్తిని అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. ఉదయం ఆరు గంటలకు నిత్యపూజ, మండపపూజ తొమ్మిది గంటలకు సహస్ర మోదక లక్ష్మీగణపతి హోమం జరిగింది. సాయంత్రం మూడు గంటలకు చండీహోమం అనంతరం పంచహారతులు నిర్వహించారు. ఉభయదాతలతోపాటు భక్తులు పాల్గొని పూజలు చేశారు.



మార్గ్ కృష్ణయ్య హోటల్ నుంచి ఫుట్ వే బ్రిడ్జి వరకు రహదారి పక్క నిలిచిన వర్షం నీరు

రహదారులు జలమయం

పటమట : రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు బెంజ్‌సర్కిల్ వద్ద రహదారులు జలమయమయ్యాయి. శనివారం ఉదయం కురిసిన వర్షానికి బెంజ్‌సర్కిల్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వైపునకు వచ్చే మార్గంలో ఫుట్ వే బ్రిడ్జి నుంచి మార్గ్ కృష్ణయ్య హోటల్ వరకు రహదారి జలమయమైంది. ఈ ప్రాంతంలో ఫుట్ వే బ్రిడ్జి కింద నిత్యం ప్రయాణికులు సుదూర ప్రాంతాలకు చేరడానికి బస్సులు, ఆటోల కోసం నిరీక్షిస్తుంటారు. ఈ ప్రాంతం జలమయం కావడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. అలాగే వాసవ్య నర్సింగ్ హోమ్‌కు వెళ్ళే సర్వీసు రోడ్డు ప్రారంభంలో కొంత మార్గం నీట మునిగింది. ఇక్కడ డ్రెయిన్ రోడ్డు కంటే పల్లంగా వుండటంతో నీరంతా రోడ్డుపైనే నిలిచిపోయింది.



వాసవ్య నర్సింగ్ హోం వైపు ఉన్న సర్వీసు రోడ్డులో నిలిచిన వర్షం నీరు



150 మంది విద్యార్థులకు బెల్టుల పంపిణీ

పదో డివిజన్‌లో దామోదరం సంజీవయ్య పాఠశాల విద్యార్థులు 150 మందికి ఉచితంగా బెల్టులు, టైలు అందజేశారు. దాత శాయని సత్యనారాయణ అందించిన వీటిని శనివారం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ విద్యార్థులకు పంపిణీ చేశారు. పొట్లూరి సాయిబాబు, నజీర్ హుస్సేన్, ముమ్మనేని ప్రసాద్, గోగినేని సత్యనారాయణ, బీఎన్‌డీ రెడ్డి మాదల చినతల్లి, మాగంటి నవీన్, మెదరమెట్ల నారాయణ పాల్గొన్నారు. - పటమట

ఉపాధ్యాయులకు ప్రతిభా పురస్కారాలు



పీఆర్‌టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సత్కారం జరిగింది. 2016-17 విద్యా సంవత్సరంలో జడ్పీ పాఠశాలల్లో నూరు శాతం ఫలితాలు సాధించిన వీరికి పటమటలంకలోని జిల్లాపరిషత్ పాఠశాలలో శనివారం ప్రతిభా పురస్కారాలను అందజేసి సత్కరించారు. ఉపాధ్యాయులు జి.పద్మావతి, టి. శిరీష కుమారి, కె.భారతి, పి.సుజాత, కె. పద్మ ఈ పురస్కారాలు అందుకున్నారు. పీఆర్‌టీయూజిల్లా అధ్యక్షుడు డి.శ్రీను, సభ్యులు పాల్గొన్నారు. - పటమట

ఇండియన్ స్ప్రింగ్స్‌లో ఫ్లవర్స్ డే



ఎన్‌ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులతో శనివారం ఫ్లవర్స్ డే నిర్వహించారు. చిన్నారులు రకరకాల రంగు పూలను తీసుకువచ్చి పాఠశాలో అలంకరించారు. చిన్నారులు పూలను ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పూల ఆవశ్యకతను తెలపడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మణ్ తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు. - పటమట

కానూరు ఆటోనగర్‌లో

మౌలిక వసతులు కల్పించాలి



అడ్వయిజరీ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న రాజనాల బాబ్జి

ఆటోనగర్ : కానూరు ఆటోనగర్‌లో మౌలిక వసతులు వెంటనే ఏపీఐఐసీ కల్పించవలసిందిగా అడ్వయిజరీ కమిటీ ఆదేశించింది. ఏపీఐఐసీ కార్యాలయంలో జోనల్ మేనేజర్ శరత్‌బాబు అధ్యక్షతన శనివారం సలహా కమిటీ సమావేశం జరిగింది. ఏటీఏ అధ్యక్షుడు రాజనాల వెంకట రమణ రావు (బాబ్జి) కొత్త ఆటోనగర్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. అంతర్గత రోడ్లు 36 అడుగుల వెడల్పు, అడుగున్నర ఎత్తులో నిర్మించాలని, ఎల్‌ఈడీ బల్బులు ఏర్పాటు చేయాలని, గ్రీన్ బెల్టును అభివృద్ధి చేసి వెయ్యి మొక్కలును ఖాళీ స్థలాలు, రోడ్ల కిరువైపులా నాటాలని తీర్మానించారు. ఈ అంశాలపై చర్చించిన కమిటీ సభ్యులు తమ ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో ఏటీ ఏ కార్యదర్శి శివకుమార్, డిప్యూటీ జోనల్ మేనేజర్ ప్రసాదరావు, కమిటీ సభ్యులు ఆటోక్లస్టర్ ఎండీ వేమూరి, రాజేంద్రప్రసాద్, ఊసా రమేష్, శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

అగ్రి ఆస్తుల జప్తునకు జాప్యం ఎందుకు

దోనేపూడి శంకర్

చిట్టినగర్ : బోర్డు తిప్పేసిన అగ్రి గోల్డ్ ఆస్తులను జప్తు చేసి ఖాతాదారులకు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించినా ప్రభుత్వం తాత్సారం చేయడంలో ఆంతర్యం ఏమిటని అగ్రిగోల్డ్ బాధితుల సంఘం గౌరవ అధ్యక్షుడు, సీపీఐ నగర కార్యదర్శి దోనిపూడి శంకర్ ప్రశ్నించారు. గొల్లపాలెంగట్టు సాయిబాబు గుడి ప్రాంతంలో శనివారం అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ అధిక వడ్డీ ఆశ చూపి ఖాతాదారుల నుంచి వేల కోట్లు వసూలు చేసిన అగ్రి గోల్డ్ యాజమాన్యం హఠాత్తుగా బోర్డు తిప్పేస్తే ఖాతాదారులకు ఏజెంటు సమాధానం చెప్పలేని పరిస్థితి వచ్చిందన్నారు. ఖాతాదారులకు, ఏజెంట్లకు రావాల్సిన సొమ్ము వచ్చేంతవరకు ఈ పోరాటం కొనసాగుతుందన్నారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్సు వెల్ఫేర్ ఆసోసియేషన్ నాయకుడు కోరాడ రాము, మురళీ, సీపీఐ నాయకులు తాడిపైడియ్య, టి.వెంకటేశ్వరరావు, పగడి కత్తుల రాము, ఆరవ రాము, రామకృష్ణ పలువురు బాధితులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించండి

● **నగర కమిషనర్ నివాస్**

చిట్టినగర్ : జక్కంపూడి హౌసింగ్ కాలనీ వాసులకు పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని నగర కమిషనర్ జె.నివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానికుల అభ్యర్థన మేరకు బ్లాక్ మధ్య ఖాళీ స్థలంలో ఫ్లోరింగ్ వేయడానికి అంచనాలు రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆయన ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులతో కలిసి శనివారం కాలనీలో అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించారు. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు చేశారు. కాలనీలో యూజీడీ మాన్ హోల్స్ పొంగిపొర్లకుండా ఎయిర్‌టెక్ ద్వారా శుభ్రం చేస్తున్నట్లు అధికారులు వివరించగా, మూతల్లేని వాటికి నాణ్యత కలిగిన సీసీ మూతలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్లాక్ మధ్య వర్షం నీరు నిలవడాన్ని గమనించి వివరణ కోరగా బ్లాక్‌లపై భాగం నుంచి నాలుగు అంగుళాల పైపు ద్వారా నీరు వస్తోందని తెలిపారు. ఈఈ కోటేశ్వరరావు, డీఈలు రంగారావు, ఎ.ఎన్.ఎస్.ప్రసాద్, ఇక్బాల్ హుస్సేన్, అధికారులు పాల్గొన్నారు.

విజయవాడ టోల్‌వే ప్రైవేట్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: హెచ్.నెం.1-89/1, ప్లాట్ నెం.42 & 43, కావూరి హిల్స్, ఫేజ్-1, మాదాపూర్, హైదరాబాద్-500 081, ఫోన్: 040-23556196, ఫ్యాక్స్: 040-23114669

బహిరంగ ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని NH-16 (Old NH-5) సెక్షన్ కి.మీ. 355 నుండి 434.15 (చిలకలూరిపేట నుండి విజయవాడ సెక్షన్) వాడకమునకు గల వాడకరుసుము 01-09-2017, 00.00 గం॥ల నుండి NHAI యొక్క ఆమోదమునకు లోబడి కాజా టోల్‌ప్లాజా (కి.మీ. 420.500 కాజా గ్రామం దగ్గర, గుంటూరు జిల్లా) వద్ద ఈ క్రింద తెలుపబడిన విధంగా సవరించబడునని ఇందుమూలముగా ప్రజానీకానికి తెలియజేయడమైనది.

వాహన కేటగిరి	సింగిల్ ప్రయాణం ఫీజు	ఒక్కరోజులో తిరుగు ప్రయాణం ఫీజు	క్యాలండర్ నెలలోని ఒక నెల పాసు ఫీజు
కారు, ప్యాసింజర్ వ్యాను లేదా జీపు	85	130	2,585
లైట్ కమర్షియల్ వాహనము (LCV)	150	225	4,525
బస్సు, ట్రక్కు	300	450	9,050
2 పైన ఇరుసులు గల వాహనములు	485	725	14,540
టోల్ ప్లాజా నుండి 10 కి.మీ మరియు 20 కి.మీ పరిధిలో వున్న స్థానిక కారు వాహనదారులకు వర్తించేనెలసరి పాస్ రేట్లు రూ.150/- ల నుండి రూ.300/- ల వరకు వర్తించును.			

2. పై రేట్లు కి.మీ 82.5 రహదారి దూరం కొరకు వర్తిస్తాయి.
3. దిగువ రాయితీలు పై టోల్‌ప్లాజా వద్ద లభించును.
i. అన్ని కేటగిరీ వాహనాల కొరకు పేమెంటు చెల్లించిన సమయం నుండి 24 గం॥లలోపు తిరుగు ప్రయాణం, అనేక ట్రిప్పుల కొరకు సింగిల్ జర్నీలో 1.5 రెట్లు చెల్లించాలి.
ii. అన్ని కేటగిరీ వాహనాల కొరకు కేలండర్ నెలకు మంత్లీ పాస్ చెల్లుబాటవుతుంది. అనేక ట్రిప్పుల కొరకు సింగిల్ జర్నీలో 30 రెట్లు చెల్లించాలి.
iii. టోల్‌ప్లాజా నుండి కి.మీ 10 మరియు 20 కి.మీ లోపల ఉండే కారు / ప్యాసింజర్ వ్యాను / జీపు వాహనాల కొరకు కేలండరు నెల ప్రకారం రూ. 150/- మరియు రూ. 300/-.
iv. 20 కి.మీ లోపల తిరుగుటకొరకు ఋజువు దాఖలుపై స్థానిక రవాణా ఆపరేటర్ల కొరకు, వాహన రాయితీరుసుము తిరుగు ప్రయాణాల వివరాలు స్పష్టంగా నిర్దేశిస్తూ ప్రారంభం మరియు గమ్యం కొరకు గూడ్స్ చలానా ప్రతి ప్రవేశానికి ట్రక్కుకి రూ. 25/- మరియు LCV కి రూ. 15/- గా ఉంటుంది.
v. స్కూల్ బస్సుల కొరకు కేలండరు నెలకు చెల్లుబాటు మంత్లీ పాస్ రూ. 1000/-.
4. రాయితీలు ఇస్తున్న స్కీము పైన తెలిపిన మా టోల్‌ప్లాజా నందు ఉంటుంది.
5. ది. 18-03-2009న ఫీజు నోటిఫికేషన్ నెం.యస్.ఒ.760 (ఇ) లో మినహాయించబడిన వాహనాల జాబితా ఇవ్వబడింది.
6. ఏదైనా వాహనం అనుమతించబడిన లోడ్‌కన్నా అధికలోడ్ కలిగివుంటే వర్తించే ఫీజు ధరకి 10 రెట్లు అధికంగా చెల్లించాలి మరియు అధిక లోడు తొలగించి మాత్రమే హైవేని ఉపయోగించుకోవాలి.
7. కన్‌సెషన్ అగ్రిమెంట్ ది. 04-06-2008 ప్రకారం కన్‌సెషన్ పీరియడ్ ముగింపు తేది 30-04-2024.
8. కన్‌సెషన్ అగ్రిమెంట్‌లోని ఏర్పాట్లు సవరించిన ధరలకు యన్.హెచ్.ఎ.ఐ అనుమతించిన లెటర్ మరియు గెజిట్‌లో ప్రచురించబడిన ఫీజు నోటిఫికేషన్ తేది. 18-03-2009 చూచుటకొరకు వెబ్‌సైట్ http://nhaitis.org ని చూడగలరు.
9. ఏదైనా విచారణ మరియు లేదా / ఫిర్యాదులు ఇచ్చుట / సలహాకొరకు క్రింది పేరు మరియు చిరునామాలో సంప్రదించవచ్చును.

	కన్సెషనైర్	IE	PIU of NHAI
ప్రతినిధి పేరు	శ్రీ పి. రవికిరణ్	శ్రీ యం. పిచ్చిరెడ్డి	శ్రీ టి. సురేష్ కుమార్
చిరునామా	విజయవాడ టోల్‌వే ప్రైవేట్ లిమిటెడ్	ఆర్వే అసోసియేట్స్	ఎన్.హెచ్.ఎ.ఐ.
	కి.మీ.420.500, యన్.హెచ్-16 (పాత యన్.హెచ్-5)	హెచ్.నెం. 57-6-14/1,	ప్లాట్ నెం.21,
	కాజా గ్రామం,	పాత పోస్టు ఆఫీస్ రోడ్,	గురునానక్ నగర్ రోడ్,
	మంగళగిరి మండలం,	పటమట,	విజయవాడ - 520 008
	గుంటూరు జిల్లా-522 503	విజయవాడ-520 010	కృష్ణా జిల్లా
మొబైల్ నెం.	7702200238	8688845200	98480 20925